22-4Pg1exHMNWJQE.qxd:22-4Pg1exHMNWJQE.qxd 1/1/02 8:12 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
22-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 80 పేజీలు: 16 వెల: 6.50

అమెరికాను దెబ్బతీస్తే సహించను: ట్రంప్

రాజీపడిన ఎన్నికల సంఘం: రాహుల్

5లో



## శక్తివంతమైన జాతిగా మన తెలుగుజాతిని నిలుపుదాం

ఇసుక, క్లీన్ ఎనర్జీ, నూతన ఇండస్ట్రియల్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎమ్ఎస్ఎంఇ పాలసీలను ప్రకటించాం

- సిఎం చంద్రబాబు

# ప్రపంచ ఆవిష్కరణలకు వేదికగా ఎపి

**విజయవాడ, ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలన్నదే తన తపన అని, థింక్ గ్లోబల్లీయాక్ట్ - గ్లోబల్లీ విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉందన్నారు. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదామని తనతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు తన కుటుంబసభ్యులతో కలిసి యూరప్‌దేశాల పర్యటనకు వెళ్లారు.ఆయన నిన్న యూరప్ పర్యనట్లో అంతర్భాగంగా అక్కడే కుటుంబసభ్యులతో కలిసి తన పుట్టిన రోజు జరుపుకున్నారు.ఆయనకు రాష్ట్రీయంగా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అభినందనలు లభించాయి.వారందరికి సిఎం చంద్రబాబు సామాజిక మాధ్యమాల ద్వారా ధన్యవాదాలు తెలిపారు.నేటి అర్ధరాత్రి తరువాత యూరప్ పర్యటన ముగించుకుని ఆయన ఢిల్లీ చేరుకుంటున్న నేపథ్యంలో ఎక్స్ వేదికగా ఆయన టిడిపి కార్యకర్తలకు,ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మనమంతా తిరుగులేని విజయాలు సాధించాలన్నారు. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే తన సంకల్పమని అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పేదరిక నిర్మూ టలన కోసం పీ4 తెచ్చామని చెప్పారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నామని పేర్కొన్నారు. 2047నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే తన అభిలాష అన్నారు. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసానిచ్చేలా పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. అందరీ ఆదరాభిమానాలు, నమ్మకం తనలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయన్నారు. ప్రజల భవిష్యత్ కలలు, ఆకాంక్షల సాకారానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి, తెలుగు ప్రజల అభ్యున్నతికి పునరంకితం అవుతానన్నారు. స్వర్ణాంధ్ర2047 విజన్‌ను

>>2



# పోప్ ఫ్రాన్సిస్ ఇక లేరు

## దీర్ఘకాలిక అస్వస్థతతో సుదీర్ఘ పోరాటం

**వాటికన్‌సిటీ, ఏప్రిల్ 21:** ప్రపంచ క్రైస్తవుల ఆరాధ్యదైవం పోప్ ఫ్రాన్సిస్ తుదిశ్వాస విడిచారని వాటికన్ వర్గాలు ప్రకటించాయి. పోప్ తన జీవితమంతా చర్చి సేవకు అంకితమయ్యారని వెల్లడించాయి. 1936 డిసెంబర్ 17న అర్జెంటీనాలో జన్మించిన ఆయన, 2013లో 266వ పోప్‌గా నియమితులయ్యారు. లాటిన్ అమెరికా దేశాల నుంచి పోప్‌గా నియమితులైన తొలి వ్యక్తిగా ఆయన నిలిచారు. పోప్ ఫ్రాన్సిస్ పేదల పట్ల ఎంతో దయతో ఉండేవారు. ఆయన పెట్టుబడిదారీ విధానాన్ని విమర్శించేవారు, వాతావరణ మార్పుల పట్ల ఆందోళన వ్యక్తం చేసేవారు. చిన్నప్పుడే ఊపిరితిత్తుల్లోని ఓ భాగాన్ని తొలగించిన ఆయన తరచూ అస్వస్థతకు లోనవుతున్నారు. వాస్తవానికి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఫ్రాన్సిస్ యువకుడిగా ఉన్నప్పుడే ఆయన ఊపిరితిత్తుల్లోని ఓ భాగాన్ని తొలగించారు. 2025 ఫిబ్రవరిలో ఆయన శ్వాసకోశ సమస్యలతో జెమెల్లి ఆసుపత్రిలో చేరారు. అది డబుల్ న్యుమోనియాగా మారింది. ఆయన 38 రోజులపాటు ఆసుపత్రిలోనే ఉండి, తరువాత కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. అయితే తన అధికారిక నివాసానికి వెళ్లడానికి ముందు ఆనవాయితీ ప్రకారం, పోప్ ఫ్రాన్సిస్ సెయింట్ మేరీ మేజర్ బాసిలికాకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఈ ఏప్రిల్ 20న ఆయన ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులకు సందేశం కూడా ఇచ్చారు. కాగా ఇప్పుడు 88 ఏళ్ల వయస్సులో ఆయన మరణించారు.పోప్ చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం ఈస్టర్ సందర్భంగా చాలా రోజు తర్వాత ఆయన ప్రజల్లోకి వచ్చారు. దాదాపు నెల రోజుల పాటు ఆసుపత్రి చికిత్స తర్వాత పోప్ మార్చి 24న తన నివాసం కాసా శాంటా మార్టాకు తిరిగి వచ్చారు. ఆసుపత్రి నుంచి తిరిగి వచ్చిన తరువాత తనను చూడాటానికి వచ్చిన ప్రజలకు కూడా ఆయన ఆశీర్వాదం

>>2

## జస్టిస్ మన్మథరావు కర్ణాటక హైకోర్టుకు బదలీ

### సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్21:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టులలో పనిచేస్తున్న ముగ్గురు న్యాయమూర్తుల బదలీ జరిగింది. సుప్రీం కోర్టు కొలీజియం చేసిన సిఫార్సుల ఆధారంగా ఈ బదలీలను ఖరారు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల ప్రకారం, తెలంగాణ నుంచి ఇద్దరు, ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఒక న్యాయమూర్తి ఇతర రాష్ట్రాల హైకోర్టులకు బదలీ అయ్యారు. తెలంగాణ హైకోర్టులో సేవలందిస్తున్న న్యాయమూర్తులలో జస్టిస్ కె. సురేందర్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేశారు. మరో న్యాయమూర్తి జస్టిస్ పి. శ్రీసుధను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగాఉన్న జస్టిస్ కె. మన్మథరావును కూడా కర్ణాటక హైకోర్టుకు బదలీ చేశారు. ఈ బదిలీలకు సంబంధించి సుప్రీం కోర్టు కొలీజియం గతంలో సిఫార్సులు

>>2

# ధరణి పరిరక్షణ సమష్టి బాధ్యత

## వైద్య, ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** ధరణి మాత ఆరోగ్య రక్షణ మనందరి సమష్టి బాధ్యత అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంత్రి కీలక వ్యాఖ్యలను సామాజిక మాధ్యమాల ద్వారా పోస్టు చేసారు.మానవాళి సుఖజీవనాభిలాష నానాటికీ పెరుగుతుండటంతో తత్పర్యవసానంగా నిరంతర దాడులకు గురవుతుందన్నారు. దాంతో సమతుల్యం కోల్పోతూ అనునిత్యం ఆరోగ్య క్షీణతకు గురవుతున్న పుడమి తల్లి మౌనంగా రోదిస్తోంది. మానవాళితో పాటు లక్షలాది రకాల జంతువులు, పక్షులు, మొక్కలకు ఆశ్రయమిచ్చే ధరణి మాత బలహీనమవుతూ బేలగా మారుతోంది. ఎల్లలు లేని గనుల తవ్వకాలు, కనుమరుగవుతున్న పచ్చదనం, మాయమవుతున్న జీవ వైవిధ్యం, అడుగంటుతున్న భూగర్భ జలాలు, కలుషితమవుతున్న నదీ జలాలు, పెరిగిపోతున్న ఎడారీకరణ, విజృంభిస్తున్న వాయు కాలుష్యం, అతివేగంగా సంభవిస్తున్న పర్యావరణ మార్పులు మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో కబళించడానికి సిద్ధమవుతున్న సముద్ర జలాలు వంటి సమస్యలు ధరణి మాత ఉనికికి, తద్వారా మానవాళి మనుగడకు పెను సవాళ్లుగా మారుతున్నాయి. ఈ సమస్యల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని కల్పించి, సమిష్టి కృషితో పర్యావరణ పరిరక్షణ ద్వారా భూ మాతను మరియు

>>2



## తొలిసారి లక్షదాటిన బంగారం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** బులియన్ మార్కెట్లు కళకళలాడుతున్నాయి. చరిత్రలో ఎన్నడూలేని విధంగా బంగారం ధరలు చుక్కలనంటుతున్నాయి. సోమవారం బులియన్ మార్కెట్‌లో పదిగ్రాముల మేలిమి బంగారం పన్నులతో కలిపి లక్షరూపాయలకు చేరింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్యయుద్ధం, డాలర్ బలహీనపడటం వంటి కారణాలతో ఇన్వెస్టర్లు బంగారంవైపే ఎక్కువ ఆసక్తిచూపుతున్నారు. ఈక్రమంలో అంతర్జాతీయ విపణిలో ఔన్స్ బంగారంధరలు సోమవారం 3405 డాలర్లుపలికింది. ఈ ధరల క్రమాన్ని అనుసరించి దేశీయంగా లక్ష రూపాయల మార్కును చేరింది.

>>2



సోమవారం న్యూఢిల్లీలో అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యం 500 బిలియన్ డాలర్లు

## అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్‌తో ప్రధానిమోడీ భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** నాలుగురోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సహకారంలో అన్ని కీలకరంగాల్లో నమోదయిన ప్రగతిని ఈసందర్భంగా ఇరువురునేతలు సమీక్షించారు. అమెరికా భారత్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి మేలుచేసేవిధంగా చర్చలుజరిగాయని అనంతరం ప్రకటించారు. రెండుదేశాల ప్రజల శ్రేయస్సును ఆకాంక్షించే చర్చలు కూడా చోటు చేసుకున్నట్లు తెలియవచ్చింది. ప్రధానిగా ఇంధన రంగం, రక్షణ, వ్యూహాత్మక అధునాతన టెక్నాలజీలు ఇతర కీలక రంగాల్లో రెండుదేశాల పరస్పర సహకారం, వాణిజ్యం అంశాలే వీరిమధ్య చర్చకు వచ్చాయని తర్వాత అధికారిక

>>2

## అనంతబాబు డ్రైవర్ కేసుపై ఎబివి ఆరా!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 21(ప్రభాతవార్త) :** వీధి సుబ్రహ్మణ్యం కేసులు సిట్‌కు అప్పగించి సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షి ంచాలని విశ్రాంత డిజిపి ఎబి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర డ్రైవర్‌గా పనిచేసిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోరు డెలివరీ చేసిన కేసు వివరాలు తెలుసు కునేందుకు ఆయన కాకినాడ జిల్లాకు విచ్చేశారు. సోమవారం ఉదయం పెదపూడి మండలం జి మామిడాడ గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను కలిసి ఆయన వివరాలు సేకరించారు. వారితో కలిసి కాకినాడ వచ్చి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి

>>2

## హైకోర్టులో వంశీకి మళ్లీ చుక్కెదురు

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** భూ కబ్జా కేసుకు సంబంధించి వైఎస్సార్సీ నాయకుడు,మాజీ ఎంఎల్ఎ వల్లభనేని వంశీకి హైకోర్టులో చుక్కెదురయింది. ఈ కేసులో ఆయన దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు సోమవారం విచారించింది. కేసుకు సంబంధించి ప్రభుత్వంనుంచి ఆదేశాలు తీసుకోవాల్సి ఉందని కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో, కేసును హైకోర్టు వారం పాటు వాయిదా వేసింది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి విజయవాడ జైల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వంశీపై ఈ కేసుతో పాటు గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కేసు, సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసు కూడా ఉన్నాయి.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష



ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రుల బృందం

**విజయవాడ, ఏప్రిల్21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడి మే 2నఅమరావతి రాజధాని పనులు పునః ప్రారంభించేందుకు రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం విజయవాడలోని జలవనరుల శాఖ రైతు శిక్షణా కేంద్రంలో మంత్రుల బృందం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించింది. ఈసందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి వచ్చే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగని రీతిలో ముఖ్యంగా ఆహారం, తాగునీరు వంటి వసతుల కల్పనలో ఎంత మాత్రం రాజీ పడరాదని అధికారులకు స్పష్టం చేశారు.

ప్రధాని సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపరచాలని మంత్రి కేశవ్ అధికారులకు స్పష్టం చేశారు.రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ ప్రధాని పర్యటన రోజు ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని పోలీస్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.ప్రధాని సభకు వచ్చే సామాన్య ప్రజలకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగని రీతిలో తాగునీరు, ఆహారం వంటి సౌకర్యాలు కల్పించడంలో ఏమాత్రం రాజీ పడవద్దని స్పష్టం చేశారు. వరకూ చాలా గ్రామీణ రహదారులై ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

>>2

# రేపు పదవ తరగతి పరీక్ష ఫలితాలు

**విజయవాడ,ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఏప్రిల్ 23వ తేదీన ఈ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అధికారిక వెబ్ సైట్, వాట్సాప్ (మన మిత్ర), లీప్ యాప్‌లలో ఫలితాలు చూసుకోవచ్చని వివరించారు. మార్చి 2025, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల ఫలితాలు, ఓపెన్ స్కూల్ పదో తరగతితోపాటు ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పారు. ఆ రోజు ఉదయం 10.00 గంటలకు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఫలితాలను అధికారిక వెబ్ సైట్లు,'మన మిత్ర' (వాట్సాప్), ఎల్ఇఎపి మొబైల్ యాప్‌లలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

ఇక అభ్యర్థులు ఫలితాలను వాట్సాప్‌లో 9552300009 నంబర్‌కు 'హాయ్' అని మెసేజ్ పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని..వారి రోల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా వారి ఫలితాల పిడిఎఫ్ కాపీని పొందవచ్చు. అలానే సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాల లాగిన్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. ఎల్ఇఎపి మొబైల్ యాప్ ఉపాధ్యాయులు, విద్యార్థుల లాగిన్‌ల ద్వారా కూడా ఫలితాలు పొందే సౌలభ్యం కలిగించినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి ఏప్రిల్

>>2

# 'సిట్' అదుపులో కసిరెడ్డి



**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డిని (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి) సిట్ పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న సిట్ పోలీసులు, విజయవాడ తీసుకువస్తున్నారు. ఇప్పటికే సిట్ విచారణకు హాజరవుతున్నట్లు రాజ్ కసిరెడ్డి ఆడియో విడుదల చేసారు. విచారణకు హాజరవుతున్నట్లు సిట్ అధికారులకు రాజ్ కసిరెడ్డి సమాచారం ఇచ్చారు. రాజ్ కసిరెడ్డి దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చినట్లు తెలుస్తోంది.

**మంగళవారం ఉదయం సిట్ విచారణకు:**


ఎపి మద్యం కుంభకోణం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. గత కొంత కాలంగా పోలీసులకు ఆచూకీ తెలియకుండా ఆయన తిరుగుతున్నారు. తాజాగా ఇవ్వాళ మధ్యాహ్నం కసిరెడ్డి మరో ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. మంగళవారం ఉదయం 11 నుంచి 12 గంటల సమయంలో సిట్ విచారణకు హాజరుకావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

>>2

# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## 8 మంది మావోయిస్టుల హతం

## మృతుల్లో మావోయిస్టు అగ్రనేత వివేక్



మరణించిన వివేక్ (ఫైల్)

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మావోయిస్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఓవైపు ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర బలగాలు వరుసగా బేస్ క్యాంపులు ఏర్పాటు చేసుకుని ముప్పేట కట్టడి చేస్తున్న తరుణంలో జార్ఖండ్‌లోని బొకారోలో సోమవారం ఉదయం నక్సల్స్ స్థావరంపై సిఆర్‌పిఎఫ్ బలగాలు జరిపిన దాడిలో ఎనిమిది మంది మావోయిస్టులు మరణించారు. మరణించిన వారిలో మావోయిస్టు అగ్రనేతల్లో ఒకరైన ప్రయాగ్ మాంజి అలియాస్ వివేక్ సహా ముగ్గురు వున్నట్లు జార్ఖండ్ డిజిపి అనురాగ్ గుప్తా మీడియాకు తెలిపారు. జార్ఖండ్‌లోని బొకారో జిల్లా లాల్‌పానియా ప్రాంతంలోని లుగు పర్వతాల వద్దగల అటవీ ప్రాంతంలో నక్సలైట్ల

>>2

22-4pg2exHMNWJQE.qxd:22-4pg2exHMNWJQE.qxd 1/1/02 8:15 AM Page 1





రాజస్థాన్‌లోని బికనీర్‌లో సోమవారం బెంగాల్ అల్లర్లకు నిరసనగా విహెచ్‌పి కార్యకర్తలు ప్రదర్శన చేస్తున్న దృశ్యం

### మా పాలసీలు వెయ్యేళ్ల

# భవిష్యత్తుకు ప్రణాళికలు

### సివిల్ సర్వీసెస్ డేసందర్భంగా ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 21:** తమ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, తాము తీసుకుంటున్న నిర్ణయాలు.. దేశ భవిష్యత్తును మరో వెయ్యేళ్ల పాటు తీర్చిదిద్దనున్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 17వ సివిల్ సర్వీసెస్ డేసందర్భంగా ఆయన ప్రసంగించారు. భారత్‌లో ఆశావాహ సమాజం ఆశయాలు.. అసాధారణ రీతికి చేరుకుంటున్నాయని, ఆ కలల్ని నిజం చేసేందుకు అమితమైన వేగంతో పని చేయాల్సి ఉంటుందన్నారు. సమగ్ర దేశాభివృద్ధి ముఖ్యమని, ప్రతి గ్రామం.. ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడిని వదలకుండా అభివృద్ధి సాగాలన్నారు. ప్రభుత్వ స్కీములు ప్రజలకు చేరిన తీరును బట్టి.. పరిపాలనా నాణ్యత తెలుస్తుందన్నారు. ప్రజలకు అన్ని స్కీములు చేరితే అప్పుడు ఆ ప్రభావం గ్రౌండ్ స్థాయి నుంచి మారుతుందన్నారు. గత పదేళ్లలో భారత్ అసాధారణ రీతిలో మార్పులను చవిచూసిందన్నారు. పరిపాలన, పారదర్శకత, ఆవిష్కరణ అంశాల్లో భారత్ కొత్త ప్రమాణాలను నెలకొల్పిందన్నారు. ఇది టెక్నాలజీ యుగమని, అయితే వ్యవస్థలను సమర్థవంతంగా మేనేజ్ చేయడమే పరిపాలన అని ప్రధాని తెలిపారు. భారతదేశ సమగ్ర అభివృద్ధి అంటే ఏ గ్రామం, ఏ కుటుంబం, చివరికి ఏ పౌరుడు కూడా వెనుకబడి ఉండకూడదు అని మోదీ పేర్కొన్నారు.మన బ్యూరోక్రసీ, విధాన రూపకల్పన అవుట్‌డేటెట్ వ్యవస్థల ఆధారంగా పనిచేయదు. అందుకే ఈ రోజు మా ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, తీసుకుంటున్న నిర్ణయాలు రానున్న 1000 సంవత్సరాల భవిష్యత్‌ను ప్రభావితం చేస్తాయని మోడీ అన్నారు. భారతదేశంలో యువత, రైతులు, మహిళలు, వారి కలలు, ఆకాంక్షలను నెరవేర్చడానికి, అసాధారణమైన వేగం చాలా అవసరం అని ప్రధాని అన్నారు. ప్రభుత్వ పథకాలు ఎంతగా ప్రజలకు అందుతున్నాయో, క్షేత్రస్థాయిలో వాటి నిజమైన ప్రభావం ఎంత ఉందో అన్నదానిని బట్టి, పాలనలో నాణ్యత తెలుస్తుంది. గత పదేళ్లలో భారతదేశం క్రమానుగతంగా పెరుగుతున్న మార్పును దాటి, ప్రభావవంతమైన పరివర్తనను చూసింది.

# డ్రైవర్ కేసుపై ఎబివి ఆరా!

>> బాధిత కుటుంబానికి ఇంకా అందవలసిన ఆర్థిక సహాయం గూర్చి చర్చించారు. జిల్లా ఎస్పీని కలిసి కేసు పురోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అప్పటి ఎస్.పి,ఇన్చార్జి, డి.ఎస్.పి రెగ్యులర్ డి.ఎస్.పి,మరియు టూ టౌన్, సర్పవరం స్టేషన్ హౌస్ ఆఫీసర్లు సక్రమంగా కేసు విచారణ చేయిపట్టలేదని అప్పటి ఛార్జ్ సీటు చూస్తే తేటతెల్లమైందన్నారు. ఈ కేసును సిట్ కప్పగించి మొదటి నుంచి దర్యాప్తు చేసి దోషులను గుర్తించి అరెస్టు చెయ్యాలన్నారు. నిరక్ష ్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్, సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు వీధి సత్యనారాయణ, వీధి నూకరత్నం,తమ్ముడు వీధి నవీన్ కుమార్, ఆర్పిఐ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్ల శ్రీనివాసరావు, చైతన్య ఆర్గనైజేషన్ అధ్యక్షులు కడలి సత్యమూర్తి, కడలి కిషోర్, కోడి కత్తి శీను తదితరులు పాల్గొన్నారు.

# 500 బిలియన్ డాలర్లు

>> ప్రకటన వెలువరించారు. జాతీయ అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ అంశాలు కూడా వీరిమధ్య చర్చకు వచ్చాయి. చర్చల్లోభాగంగానే ప్రధాని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ భారతపర్యటనకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. గతంలో 2013లో జోబైడెన్ ఉపాధ్యక్షుడుగా ఉన్న కాలంలో మాత్రమే అమెరికా ఉపాధ్యక్షుల పర్యటన జరిగింది. ట్రంప్ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత ఉపాధ్యక్ష హోదాలో జెడివాన్స్ భారత్ తొలిపర్యటనగా చెప్పువచ్చు. 2030 నాటికి రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు పెంచాలని నిర్ణయించారు. నాలుగురోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన జెడివాన్స్ దంపతులకు ఎయిర్‌పోర్టులో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్టులోనే గౌరవవందనం స్వీకరించిన తర్వాత అక్కడినుంచి బయలుదేరి న్యూఢిల్లీలోనే ఉన్న స్వామినారాయణ్ మందిరాన్ని సందర్శించారు. భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా వారసత్వ సంపదకు చిహ్నంగా అక్షరధామ్ ఆలయాన్ని నిర్మించారని వాన్స్ వ్యాఖ్యానించారు. ఆలయ ప్రాంగణంలో పొందుపరిచిన సామరస్యం కుటుంబ విలువలు కాలాతీత జ్ఞానం వంటి సందేశాలను చూసిన వాన్స్ ఉషావాన్స్ నిర్మాణ నైపుణ్యాన్ని అభినందించారు. ఈ పర్యటన అమెరికా, భారత్‌లమధ్య ఉన్న సంబంధాలను బలోపేతంచేయడానికి కొనసాగుతున్న విశ్వాసం శాంతి ఐక్యత ఉమ్మడి విలువలను పెంపొందిస్తాయని వారన్నారు. ఈ అందమైన ప్రదేశానికి నన్ను నా కుటుంబాన్ని స్వాగతించడంలోనే మీ ఆతిథ్యం, దయకు మీ అందరికీ ధన్యవాదాలని మీరు ఖచ్చితత్వం, శ్రద్ధతో అందమైన ఆలయాన్ని నిర్మించడం భారత దేశానికి గొప్ప ఘనతను సాధించిందన్నారు. మోడీతో జరిగిన భేటీలో విదేశాంగమంత్రి జైశంకర్, కార్యదర్శి విక్రమం మిస్రీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్, అమెరికాలో భారత రాయబారి వినయ్‌మోమణ్ క్వాత్రాలు ఉన్నారు. భేటీ అనంతరం ప్రధాని ఇచ్చిన విందుకు జెడివాన్స్ దంపతులు హాజరయ్యారు. ప్రధాని నివాసానికి వచ్చిన వాన్స్ కుటుంబాన్ని ప్రధానిమోడీ సాదరంగా ఆహ్వానించి తోడ్కొనివెళ్లారు. అనంతరం అక్కడినుంచి జయపురకు వెళ్తారని విదేశాంగశాఖ ప్రకటించింది. విలాసవంతమైన రాంభాగ్‌ప్యాలెస్ హోటల్‌లో బసచేస్తారు. అబర్‌కోట సందర్శన అనంతరం ఇంటర్నేషనల్ సెంటర్‌లో ప్రసంగిస్తారు. ట్రంప్ హయాంలో భారత్, అమెరికా విస్తృత సంబంధాలపై మంగళవారం జరిగే సదస్సులో ఉపన్యసిస్తారు. 23న వాన్స్‌కుటుంబంతోకలిసి ఆగ్రాకు వచ్చి తాజ్‌మహల్, భారతీయ కళలకు సంబంధించినశిల్పాగ్రామ్‌ను సందర్శిస్తారు. తిరిగి 24న జయపురకువెళ్లే వాన్స్ అక్కడినుంచే అమెరికా బయలుదేరి వెళతారు.

# వేదికగా ఎపి

>> ప్రజల మద్దతు, సహకారం, సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తానన్నారు. సమాజంలో అసమానతలు పోవాలని పేదధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలని సిఎం వివరించారు. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగువారు ఉన్నారని వారంతా మార్గదర్శి బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్రానికి ఎంత రెవెన్యూ వస్తే అంత మొత్తాన్ని సంక్షేమానికి ఖర్చు చేయొచ్చునని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు."ఎక్స్" వేదికగానే సిఎం చంద్రబాబు రాష్ట్ర ఆర్ధిక పరిస్ధితులపై కీలక సమాచారాన్ని వెల్లడించారు.ఎన్ని ఆర్ధిక ఇబ్బందులు ఎదురైనప్పటికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేసారు. సూపర్ సిక్స్ పథకాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాబోయే రోజుల్లో ఎక్కువ మూలధన వ్యయం చేస్తామన్నారు. ఆదాయం మార్గాలను అన్వేషిస్తామన్నారు. మళ్లీ అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకం చేస్తామని అన్నారు. మూడుసార్లు సిఎంగా ఉన్నప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు వస్తున్నాయి. ఇప్పటికీ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కంట్రోల్‌లోకి రాలేదు. ఆర్దిక వ్యవస్ధ మరింత దారి తప్పకుండా గాడిన పెడతామని సిఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. కేంద్రం ఆదుకోబట్టే కొంతమేరకు ముందుకెళ్తున్నాం. అమరావతి, పోలవరం పనులు సాగుతున్నాయి. స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇచ్చారు అని ముఖ్యమంత్రి తెలిపారు. సుదీర్ఘమైన కసరత్తు చేసి రాష్ట్ర భవిష్యత్తు కోసం స్వర్ణాంధ్ర 2047 విజన్ ను సిద్ధం చేశాం. అప్పటికి వృద్ధి రేటు 15 శాతం నమోదైతే తలసరి ఆదాయం 45,787 డాలర్లకు చేరుతుందన్నారు. ఎపికి 15 శాతం పైగా గ్రోత్ రేట్ సాధిస్తేనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయి. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. తొలి 100 రోజుల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్న విషయం గమనించాలన్నారు. 204పైగా అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదలకు భోజనం పెడుతున్నాం. మెగా డిఎస్సీని ప్రకటించాం. రాష్ట్రాభివృద్ధికోసం ఉచిత ఇసుక, క్లీన్ ఎనర్జీ, నూతన ఇండస్ట్రియల్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎమ్ఎస్ఎంఈ పాలసీలను ప్రకటించాం. ఉద్యోగులకు సమయానికి పెన్షన్లు, జీతాలు అందిస్తున్నాం. రాష్ట్ర సొంత ఆదాయం 2018-19కి 17.10 శాతం ఉంటే 2022-23కి 9.80 శాతానికి పడిపోయింది. ప్రభుత్వ అప్పులు 16.5 శాతం పెరిగాయి. రెవెన్యూ లోటు 2018-19 మధ్య 13.4 శాతం ఉంటే 2022- 23కి 16.2కు పెరిగింది. కార్పొరేషన్ల ద్వారా కూడా అప్పులు చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు మళ్లించారు. గత ప్రభుత్వం పెట్టిన పాత బకాయిలు రూ.22,252 కోట్లు విడుదల చేశాం. ఇంకా చెల్లించాల్సినవి చాలా ఉన్నాయి. 10 నెలల కాలంలో ప్రత్యేక దృష్టి పెట్టి రూ.6,35,568 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దీని ద్వారా 4,10,125 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఎన్నికల ముందు మేము చెప్పిన 20 లక్షల ఉద్యోగాల కోసం కసరత్తు చేస్తున్నామన్నారు.గూగుల్ వంటి ప్రముఖ సంస్థల రాకతో 10 లక్షల కోట్ల వరకూ పెట్టుబడులు వస్తాయి. అన్ని వ్యవస్థలను పునరుద్ధరించి పరుగులు పెట్టించేలా కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకం అమలు చేసేలా ప్రణాళికలు చేపట్టారు. ఎటువంటి జాప్యం లేకుండా కార్పొరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలుపై బడ్జెట్ లో ప్రస్తావించారు. ఈ ఏడాదిలోనే 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేశారు. టిడ్కో ద్వారా 2 లక్షల ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్‌లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఎస్సీలకు అదనంగా 50 వేలు, ఎస్టీలకు అదనంగా 75 వేలు ఇవ్వనున్నట్లు బడ్జెట్‌లో వెల్లడించారు. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని 10వేల నుంచి 20 వేలకు ప్రభుత్వం పెంచింది. దీపం 2.0 కింద నిధుల కేటాయించారు. ఆదరణ పథకం పునఃప్రారంభించిన కూటమి ప్రభుత్వం, నిధులు కేటాయింపునకు కట్టుబడి ఉందని తెలిపింది.మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు రూ.1,228 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యాశాఖకు రూ.2,506 కోట్లు, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ.18,847 కోట్లు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు, గృహనిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు, జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్యశాఖకు రూ.3,156కోట్లు, ఇంధనశాఖకు రూ.13,600కోట్లు, ఆర్‌అండ్‌బికి రూ.8,785 కోట్లు, యువజన పర్యాటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు గృహ మంత్రిత్వశాఖకు రూ.8,570 కోట్లు, తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు, మద్యం, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు, అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, పోలవరం కోసం రూ.6,705 కోట్లు, జల్‌జీవన్ మిషన్ కోసం రూ.2800 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలు

>> 1వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించింది. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 6,19,275 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఇంగ్లిష్ మీడియంలో 5,64,064 మంది, తెలుగు మీడియంలో 51,069 మంది పరీక్షలు రాశారు. ఈ పరీక్షలకు హాజరయ్యేందుకు 6,49,884 మంది విద్యార్థులు ఫీజుకట్టారు. కానీ వారిలో 6,19,275 మంది పరీక్షలు రాశారు. ఈ పదో తరగతి పబ్లిక్ పరీక్ష పత్రాల మూల్యాంకనం మొత్తం 26 జిల్లాల్లో ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభమై.. ఏప్రిల్ 9వ తేదీతో ముగిసింది. ఇక మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసే ప్రక్రియ కూడా ముగిసింది. దీంతో ఫలితాల విడుదలకు ప్రభుత్వ రంగం సిద్ధం చేసింది.

## హైకోర్టుకు బదలీ

>> చేసింది. తాజాగా అధికారిక ఉత్తర్వులు వెలువడటంతో ఈ ప్రక్రియపూర్తయింది. బదిలీ అయిన న్యాయమూర్తులు త్వరలో తమ కొత్త బాధ్యతలను స్వీకరించే అవకాశం ఉంది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు హేమంత్ చందన్ గౌడ్‌ను మద్రాస్ హైకోర్టుకు, కృష్ణన్ నటరాజన్‌ను కేరళకు, సంజయ్‌గౌడ్‌ను గుజరాత్‌కు, దీక్షిత్ శ్రీకృష్ణ శ్రీపాద్‌ను ఒడిశా హైకోర్టుకు బదిలీ చేశారు.

## 'సిట్' అదుపులో కసిరెడ్డి

>>మద్యం కుంభకోణం కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కసిరెడ్డి కొద్ది రోజుల క్రితం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. న్యాయస్థానం దీనిపై విచారణ చేపట్టింది. మధ్యంతర రక్షణ కల్పించాలంటూ రాజ్ కసిరెడ్డి తరఫు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. కోర్టు అందుకు అంగీక రించలేదు. ఈ కేసులో తదుపరి విచార ణను వారానికి వాయిదా వేసింది. మంగళవారం తాను విచారణకు హాజర వుతానంటూ కసిరెడ్డి ఆడియో విడుదల చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 22-04-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.నవమి సా.6.07
శ్రవణ మ.12.39
వర్జ్యం సా.4.33-6.07
దు.ఉ.8.19-9.09, రా.11.27-12.17
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** శ్రమతో కొన్ని పనులు పూర్తి చేస్తారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. దైవదర్శనాలు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వస్తులాభం.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో పాల్గొంటారు.

**కన్య :** ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సోదరుల కలయిక.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగులకు బదలీలు వుంటాయి.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మకరం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి ధనలాభం.

**కుంభం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పుణ్యక్షేత్రాల సందర్శనం.

**మీనం :** కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మంత్రుల సమీక్ష

>> గతంలో చిలకలూరిపేట,విశాఖపట్నంలలో ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన చిన్న చిన్న పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రధాని సభను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు.ఈసమావేశంలో ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ టెంటటివ్ కార్యక్రమం ప్రకారం మే 2వ తేది మధ్యాహ్నం 3గం.లకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని అక్కడ నుండి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయం సమీపంలోని హెలీప్యాడ్ కు చేరుకుని అక్కడ నుండి రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక వైపున గల ప్రధాన వేదిక వద్దకు చేరుకుంటారని తెలిపారు. ఈకార్యమానికి సంబంధించి విధులు కేటాయించిన అధికారులు వారి టీంలతో కలిసి ఆయా పనులు సక్రమంగా జరిగేలా చూసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు ఇతర ఏవిధమైన సమస్యలున్నా నోడలు అధికారి వీరపాండ్యన్‌తో సమన్వయం చేసుకుని వాటిని పరిష్కరించుకోవాలని చెప్పారు.ప్రధానమంత్రి కార్యక్రమాల పర్యవేక్షణ నోడలు అధికారి వీరపాండ్యన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రధాని పర్యటన ఏర్పాట్లను వివరిస్తూ టెంటటివ్ కార్యక్రమం ప్రకారం మే 2వ తేది మధ్యాహ్నం 3గం.లకు ప్రధాన మంత్రి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని వివరించారు. తదుపరి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయం వద్ద గల హెలీప్యాడ్‌కు 3.20గం.లకు చేరుకుంటారని తెలిపారు. అనంతరం అక్కడ నుండి ప్రధాన వేదిక వరకు సుమారు 1.2 కి.మీల పొడవునా రోడ్డు షో నిర్వహిస్తారని వివరించారు. రోడ్డుషోలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.అంతేగాక సాంస్కృతిక బృందాల ప్రదర్శన ద్వారా స్వాగతం పలుకుతారని పేర్కొన్నారు.3.35గం.లకు సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన అమరావతి పెవిలియన్ కు చేరుకుంటారని తదుపరి 3.45గం.లకు కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని వివరించారు. సాయంత్రం 5గం.ల ప్రాంతంలో ప్రధాని హెలీప్యాడ్‌కు చేరుకుని హెలికాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని విమానంలో బయలుదేరి వెళతారని అన్నారు. మొత్తం మీద సుమారు రెండు గంటలపాటు సాగే ప్రధాని పర్యటనను విజయ వంతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.ప్రధాని పర్యటనకు సంబంధించి 10 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి అక్కడ తాగునీరు తదితర ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.వివిఐపిలకు కరకట్ట, సీడ్ యాక్సిస్ రోడ్లను ప్రత్యేకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక సామాన్య ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా విజయవాడ నుండి మరో రెండు రూట్లు, గుంటూరు నుండి నాలుగు రూట్లను, మరికొన్ని తాత్కాలిక రూట్లను కూడా ట్రాఫిక్ కు అంతరాయాలు లేని విధంగా తీర్చిదిద్దనున్నట్టు పేర్కొన్నారు.ఆయా రోడ్లన్నీ పాట్ హోల్ ఫ్రీ రోడ్లుగా తీర్చి దిద్దాలని ఆర్ అండ్బి అధికారులకు సూచించారు. ఆయా రోడ్లపై గల వివిధ బాటిల్ నెక్స్‌ను సరి చేయాలని చెప్పారు.

వివిధ జిల్లాల నుండి సభకు తీసుకువచ్చే వారందరికీ అల్పాహారం,తాగునీరు, మజ్జిగ,పండ్లు,భోజనం వంటివి పంపిణీ చేయాలని సంబంధిత ఇన్‌ఛార్జ్‌లకు సూచించారు. ఈ విషయంలో రాజీ పడవద్దని ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చుసుకోవాల న్నారు. ఈనెల 29 సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని ఆయా అధికారులకు చెప్పారు.30వ తేదీన రిహార్సల్ ఉంటుందని, తదుపరి ఎస్పిజి రిహార్సల్స్ ఉంటాయని తెలిపారు. ఏర్పాట్లకు సంబంధించి ఆయా అధికారులకు కేటాయించిన పనులను వారి బృందాలతో సక్రమంగా జరిగేలా చూసుకోవాలని ప్రతి రోజు పర్యటించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని చెప్పారు. అంతేగాక ఏర్పాట్లకు సంబంధించి ప్రతి రోజు సా.4గం.లకు డైలీ నివేదికను సమర్పించాలని వీరపాండ్యన్ చెప్పారు. ఈసమావేశంలో జిఎడి ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, సిఆర్డిఏ కమీషనర్ కె.కన్నబాబు,అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ మదుసూధన్ రెడ్డి, ఎన్టిఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లు లక్ష్మిష, బాలాజీ, నాగలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




సోమవారం వేసవి కార్యాచారణ ప్రణాళికను ఆవిష్కరిస్తున్న ఢిల్లీ సిఎం రేఖా గుప్త

# ధరణి పరిరక్షణ సమష్టి బాధ్యత

>> మానవాళిని కాపాడుకునే దిశగా ప్రతి ఏడాదీ ఏప్రిల్ 22ను 'ప్రపంచ ధరిత్రీ దినోత్సవం'గా జరుపుకుంటున్నారు. పారిశ్రామిక ప్రగతితో ఏర్పడుతున్న వాయు కాలుష్యాన్ని 'ప్రగతి వాసన' గా భావిస్తున్న తరుణంలో 1970 నుంచి వరల్డ్ ఎర్త్ డే పేరిట పర్యావరణ పరిరక్షణకు ప్రపంచ వ్యాప్తంగా సమిష్టి చైతన్య కార్యక్రమాలు మొదలయ్యాయి.

ఈ ఏడాది ప్రపంచ ధరిత్రీ దినోత్సవానికి మన శక్తిమన గ్రహం అన్న ఇతివృత్తాన్ని ఎంపిక చేశారు. పునరుత్పాదక వనరుల ద్వారా 2030 నాటికి విద్యుదుత్పాదనను మూడు రెట్లు పెంచే లక్ష్యం వైపు ప్రపంచ వ్యాప్తంగా ప్రయత్నాల్ని ముమ్మరం చేయడం పట్ల దృష్టి సారించేందుకు ఈ విషయాన్ని ఎంపిక చేశారు. కేవలం నేటి సుఖం కోసమే ఆరాటపడకుండా, రేపటి మనుగడ కోసం సుస్థిరాభివృద్ధి విధానాలపై దృష్టి పెట్టి ధరణి మాత మనుగడతో పాటు మానవాళి ఉనికిని కాపాడుకునేందుకు తగు చైతన్యంతో ప్రజలు, ప్రభుత్వాలు దూర దృష్టితో పనిచేయాలి. ఈ దిశగా ఈ ఏడాది ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా సమిష్టిగా సంకల్పించాలని కోరుతున్నాను. ..ధరణి మాత ఆరోగ్యాన్ని రక్షించుకుందాంమానవాళి ఉనికిని కాపాడుకుందామన్నారు.

### గొల్లపూడి పంచాయతీకి

# జాతీయ అవార్డు

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా కేంద్రం ప్రకటించిన జాతీయ స్థాయి అవార్డుల్లో రాష్ట్రంలోని విజయవాడ నగర శివార్లులోని గొల్లపూడి గ్రామ పంచాయతీకి అవార్డు లభించినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ వెల్లడించింది. ఆత్మ నిర్భర్ పంచాయతీ కేటగిరిలో ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి గ్రామ పంచాయతీ మూడవ స్థానం సాధించినట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆశాఖ పేర్కొంది.

సొంత ఆదాయ వనరులు పెంపొందించుకున్న పంచాయతీలకు ఇచ్చే ఈ అవార్డును గొల్లపూడి గ్రామ పంచాయతీ దక్కించుకున్నట్లు చెప్పారు. ఈ నెల 24వ తేదీన పంచాయతీ రాజ్ దివస్ సందర్భంగా బీహార్ రాష్ట్రంలోని మధుబనిలో జరిగే జాతీయ స్థాయి వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోడీ అవార్డులు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు.

# పోప్ ఫ్రాన్సిస్ ఇక లేరు

>> అందించారు. శరణార్థుల పాదాలు కడిగిన పోప్ తరచూ సామాజిక అంశాలపై కూడా ఆయన వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థులకు పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావించేవారు. తదుపరి పోప్‌ను రహస్య ఓటింగ్ ద్వారా కార్డినల్స్ కాలేజ్ ఎన్నుకోనుంది. వాస్తవానికి పోప్ ఈ ఏడాది భారత్‌లో పర్యటించాల్సి ఉంది. కాథలిక్ చర్చి జూబ్లీ ఇయర్ వేడుకల కోసం ఆయన భారత్‌కు రావాల్సి ఉంది. గతేడాది డిసెంబర్‌లో కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ ఆయన్ను ఆహ్వానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతినిధి బృందం స్వయంగా ఆయన్ను కలిసింది. అయితే పోప్ అనారోగ్యం కారణంగా ఆ షెడ్యూల్ వాయిదా పడుతూ వస్తోంది. ఈ క్రమంలో ఆయన కన్నుమూశారు. తన మరణానికి కొద్దిగంటలముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో 35వేలమందిని ఉద్దేశించి ఆయన ప్రపంచ శాంతికోసంసందేశం ఇచ్చారు. బ్రదర్స్ అండ్ సిస్టర్స్ హ్యాపీ ఈస్టర్ అని పోప్ స్వయంగా చెప్పారు. తర్వాత ఆయన సందేశాన్ని ఆర్చిబిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో మయన్మార్‌లలో శాంతినెలకొనాలని ఆయన ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిసారు. పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. అస్వస్థతకు గురయిన తర్వాత ప్రజల్లోకి రావడం ఈస్టర్ సందేశంతోనే. ప్రత్యేక వాహనంలోప్రజలమధ్యనుంచి ఆయన ప్రయాణిస్తూ వెళ్లారు. మధ్యలో ఆగి పసికందులను చిన్నారులను ఆశీర్వదించారు.

# లక్షదాటిన బంగారం

>> సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల పసిడి రూ.1,00,016కి చేరింది. తదనంతరం కొంతమేర దిగివచ్చి రూ.99,900వద్ద ట్రేడ్ అయింది. ముందురోజు ముగింపుధరతోపోలిస్తే సుమారు రెండువేలు పెరిగింది. ఈ ఏడాది ఇప్పటివరకూ పసిడిధర సుమారు రూ.20వేలకుపైనే పెరిగింది. డిసెంబరు 31న సుమారు రూ.79వేలు ఉన్న పసిడిధరలు గడచిన మూడున్నర నెలల్లో 26 శాతం మేర పెరిగాయి. వెండికూడా కిలో మళ్లీ లక్షరూపాయలకు చేరువగా ఉంది. ఒకసారి ఇప్పటికే లక్ష మార్కును దాటిన వెండి ప్రస్తుతం రూ.99,299వద్ద ట్రేడ్ అవుతోంది. మల్టీకమోడిటీ ఎక్స్చేంజ్ ఎంసిఎక్స్‌లో కూడా పదిగ్రాముల పసిడి తొలిసారి రూ.96వేల మార్కుదాటింది. జూన్‌నెల డెలివరీ కాంట్రాక్టుల్లో పదిగ్రాముల పసిడి ఒక్కరోజులోనే రూ.1621మేర పెరిగి ఇంట్రాడేలో రూ.96,875వద్ద గరిష్టాన్ని తాకింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా చైనాలమధ్య వాణిజ్యపరంగా సయోధ్య కుదిరేంతవరకూ పసిడిధరల్లో ఇదేపరిస్థితి కొనసాగుతుందని నిపుణులు అంచనాలువేస్తున్నారు.

# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

>> సంచారం వుండడంతో పాటు వారి స్థావరం వుందనే సమాచారంతో తెల్లవారుజాము నుంచి సిఆర్‌పిఎఫ్ బలగాలకు తోడుగా స్థానిక పోలీసులు కూంబింగ్ చేబట్టారు. ఈ సందర్భంగా ఇరువైపుల కాల్పులు జరిగా యని డిజిపి అనురాగ్ గుప్తా తెలిపారు. కాల్పుల తరువాత ఎనిమిది మంది నక్సలైట్లు మరణించారని, వీరి మృతదేహాలను స్వాధీనం చేసుకుని స్థానిక ఆసుపత్రికి తర లించామని డిజిపి తెలిపారు. ఘటనా స్థలంలో ఒక ఎకె 47 తుపాకి, మరో ఎస్ఎల్ఆర్ తుపాకి, మూడు ఇన్సాస్ తుపాకులు, కొంత పేలుడు సామాగ్రి,, మావోయిస్టుల సాహిత్యం లభ్యమయ్యిందని ఆయన వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పోలీసుల తరపున ఎలాంటి నష్టం జరగలేదని ఆయన తెలిపారు. ఎదురు కాల్పులు జరిగిన ప్రాంతంలో మరికొందరు నక్సలైట్లుగా గాయపడినట్లు భావిస్తున్నామని, ఆ ప్రాంతంలో గాలింపు జరుగుతోందని ఆయన తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన వారిలో మావోయిస్టు అగ్రనేత పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ప్రయాగ్ మాంజి అలియాస్ వివేక్ కూడా వున్నారని, ఆయనపై కోటి రూపాయల రివార్డు వుందని డిజిపి అనురాగ్ గుప్తా తెలిపారు. వివేక్‌తో పాటు జోనల్ కమిటీ సభ్యుడు అరవింద్ యాదవ్ అలియాస్ అవినాష్, సాహెబ్రాం మాంజి అలియాస్ రాహుల్, మహేష్ మాంజి అలియాస్ మోటా తాలు రాంజి, గంగారాం మాంజిలు మృతుల్లో వున్నారని డిజిపి తెలిపారు. వివేక్‌పై కోటి రూపాయల రివార్డు వుండగా అరవింద్ యాదవ్‌పై 25 లక్షల రూపాయలు సాహెబ్రాంపై పది లక్షల రూపాయల రివార్డు వుందని డిజిపి తెలిపారు. జార్ఖండ్‌లో నక్సల్ ప్రభావం పెద్దగా లేదని, అయితే కొన్ని ప్రాంతాల్లో వారి ఉనికి వుందని, వీరిని వచ్చే వర్షాకాలం లోపు ఏరివేస్తామని ఆయన మీడియాకు వెల్లడించారు. నక్సల్స్ ఏరివేతకు కేంద్ర బలగాలతో పాటు రాష్ట్ర సాయుధ బలగాలు నిరంతరం కూంబింగ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఝార్కండ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ నక్స లైట్లు ఆయుధాలను వీడి వెంటనే లొంగి పోవాలని పిలుపునిచ్చారు. నక్సలైట్ల ఏరివేత నిరంతరాయంగా కొనసాగుతుందని, వచ్చే ఏడాది మార్చినాటికి నక్సల్స్ విముక్త భారత్‌ను సాధించి తీరుతామని ఆయన తెలిపారు.

22-04Pg3exHMNWJQERPCT.qxdO/P:22-04Pg3exHMNWJQERPCT.qxd 1/1/02 8:53 AM Page 1



## పోప్ ఫ్రాన్సిస్ మరణం బాధించింది

### - సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** పోప్ ఫ్రాన్సిస్ మరణం తనను ఎంతో బాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. అధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారని, శాంతి సందేశం ఇచ్చారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరుపున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కూడా వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి దూతగా పోప్ ఫ్రాన్సిస్ మరణం కేథలిక్ సమాజానికి తీరని నష్టమని వారు తమ ప్రకటనల్లో పేర్కొన్నారు.ఆయన ఉన్నంతకాలం శాంతి సామరస్యం కోసం పరితపించారని పేర్కొన్నారు.

## బిసి అభ్యర్థులకు 24నుంచి ఆన్ లైన్ ద్వారా డిఎస్సీకి ఉచిత కోచింగ్ - బిసి సంక్షేమ మంత్రి సవిత



**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:**డీఎస్సీకి హాజరయ్యే బీసీ అభ్యర్ధులకు ఈ నెల 24నుంచి ఆన్ లైన్ ద్వారా ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు.ఆ మేరకు ఆమె కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా శిక్షణ పొందిన వారే అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు బీసీ అభ్యర్ధులే సాధించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత వెల్లడించారు. అందుకనుగుణంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా 26 జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కేంద్రాల ద్వారా 5,200 మందికి ఉచిత డీఎస్సీ శిక్షణతో పాటు కోచింగ్ సమయంలో నెలకు రూ.1500ల స్టయిఫండ్, మెటీరియల్ కోసం మరో అదనంగా రూ.1000 అందజేసినట్లు తెలిపారు. గృహిణులు, ఇతర అభ్యర్థుల కోసం ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఇప్పటికే అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఈ నెల 24 నుంచి ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ కోచింగ్ నిర్వహణా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు డీఎస్సీ అభ్యర్థులు మాట్లాడుతూ, ఇచ్చిన మాటకు కట్టుడుతూ సీఎం చంద్రబాబునాయుడు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంపై హర్షం వ్యక్తంచేశారు. థాంక్యూ సీఎం సార్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముక్తకంఠంతో ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేశ్ కు, మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు రూపొదిద్దుకుంటుందని భావిస్తూ, టీడీపీ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర చరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వాలకే చెందుతాయన్నారు. ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం తెచ్చింది కూడా సీఎం చంద్రబాబునాయుడుదేనని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, మెగా డీఎస్సీ నిర్వహణకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సీఎం చంద్రబాబుకు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌కు డీఎస్సీ అభ్యర్థులతో కలిసి సవిత ధన్యవాదాలు తెలిపారు.

## కృత్రిమ మేధ వినియోగంలో ప్రజాసంబంధాల పాత్ర కీలకం

### - జాతీయ ప్రజాసంబంధాల దినోత్సవంలో వక్తలు



**తిరుపతి,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కృత్రిమ మేధస్సు(ఎఐ)ను బాధ్యతాయుతంగా వినియోగించడంలో ప్రజా సంబంధాలు ఒక శక్తివంతమైన సాధనంగా పనిచేస్తాయని ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ కామర్స్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ఆచార్య పివి నరసయ్య తెలిపారు. కృత్రిమ మేధ కేవలం కంప్యూటర్ సబ్జెక్టు కాదని, ఇది అన్ని సబ్జెక్టులను ప్రభావితం చేయగలదని అన్నారు.ఏఐని నైతికంగా, పారదర్శకంగా వినియోగిస్తే మంచి ఫలితాలను రాబట్టుకోవచ్చని తెలిపారు.ఏఐని భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ప్రజా సంబందాల నిపుణులు, సాంకేతిక నిపుణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. పబ్లిక్ రిలేషన్స్ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ కామర్స్,మేనేజ్‌మెంట్ కంప్యూటర్స్ కళాశాలలో జాతీయ ప్రజాసంబంధాల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం ఆచార్య పి.వెంకటకృష్ణ, తిరుపతి ఐఐటి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యేటూరు కాలిదాస్ కీలక ఉపన్యాసంలో ప్రజలకు ఏఐ సాంకేతిక వినియోగం గురించి అవగాహన కల్పించడం ప్రజాసంబంధాల ప్రధాన లక్ష్యమన్నారు.సామాజిక మాధ్యమాలు, వార్తావ్యాసాలు, సమావేశాలు ,అవగాహన కార్యక్రమాల ద్వారా ఏఐ సానుకూల ఉపయోగాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ ఛైర్మన్ డాక్టర్ జిఎస్ ప్రసాద్, కార్యదర్శి డి.చంద్రమోహన్, కంప్యూటర్‌సైన్స్ కళాశాల విభాగాధిపతి ఆచార్య జి.అంజన్‌బాబు, మేనేజ్‌మెంట్ స్టడీస్ విబాగాధిపతి ఆచార్య పి.రఘునాథరెడ్డి,కామర్స్ హెచ్ఓడి ఆచార్య కె.జయచంద్రారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జివి రమేశ్‌బాబు, పిఆర్ఎస్ఓ కోశాధికారి కె.మధుసూదన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు కె.శ్రీనివాసరావు, మాజీ ఛైర్‌పర్సన్లు డాక్టర్ పి.స్వరాజ్యలక్ష్మి, ఆచార్య డాక్టర్ త్రిపురసుందరి ,రమ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎస్‌పిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కె సంతోష్‌రావు పదవీకాలం పొడిగింపు



**విజయవాడ,ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎవి ఎన్ వి డిసిఎల్) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్(సిఎండి) కె సంతోష్‌రావు పదవి కాలాన్ని రాష్ట్రప్రభుత్వం పొడిగించింది. ఇందుకు సంబంధించిన జీవో 29ను ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ విడుదల చేశారు. సంతోష్‌రావును 2023 ఏప్రిల్ 14వ తేదిన ఎస్‌పిడిసిఎల్ సిఎండిగా నియమించిన ప్రభుత్వం రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారని వెల్లడించింది.

ఇప్పుడు కొత్తవారిని నియమించే వరకు ఆయననే కొనసాగిస్తూ తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది.

# తిరుమల సమాచారం

## వేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు సంతోషం

### - సుప్రీంకోర్టు విశ్రాంత సిజె జస్టిస్ ఎన్‌వి రమణ



**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి అదనపు ఇఒ చింవ వా వి ళ్ళ వెంకయ్యచౌదరి,అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోపల ధ్వజస్తంభానికి మొక్కిన జస్టిస్ రమణ కుటుంబసభ్యులుఅనంతరం ఆనందనిలయంలో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో సినీప్రముఖులు



**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని పలువురు సినీ ప్రముఖులు దర్శించు కున్నారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో సినీసంగీత దర్శకుడు తమన్, దర్శకుడు గోపీచంద్‌మలినేని, నటుడు అశ్విన్‌బాబు ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనంతోఆనందంగా ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎస్వీగోశాలలో గోవులకు చల్లచల్లదనం

### - జనసేననేత కూలర్లు విరాళం



**తిరుపతి,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని టిటిడి ఎస్వీగోశాలలో గోవుల మరణాలపై ఆరోపణలు ,రగడ చోటుచేసుకున్న తరుణంలో గోమాతలకు చల్లదనం కోసం ఎయిర్‌కూలర్లను తిరుపతి జిల్లా జనసేననేత కిరణ్‌రాయల్ విరాళంగా అందించారు. జనసేనాని పవన్‌కల్యాణ్‌కు గోమాతలంటే ఎంతో ఇష్టమని, గోమాతలపై ఉన్న విశ్వాసంతో గోమాతలకు కూలర్లు ఇవ్వడం జరిగిందని కిరణ్ తెలిపారు. గోశాలకు నాలుగు ఎయిర్ కూలర్లు అందించినట్లు చెప్పారు.గోవుల సంరక్షణకు మంచి మనసుతో దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నేతలు ఆకేపాటి సుభాషిణి, హేమకుమార్, మనోజ్,వంశీ, లోకేశ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. జనసేననేత కిరణ్‌రాయల్ మంచి మనసును గోసంరక్షకులు అభినందించారు.

## డిఎస్సీ అభ్యర్థుల గరిష్ట వయో పరిమితిని పెంచండి

### సిఎంకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి లేఖ

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** డిఎస్సీ అభ్యర్థుల గరిష్ట వయో పరిమితిని పెంచాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ డిమాండ్ చేసారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ హర్షణీయమని పేర్కొన్నారు. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి అభ్యర్థుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వయోపరిమితిపై అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని, వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కోరారు. ఈ మేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సోమవారం రామకృష్ణ లేఖ రాశారు. 2018 తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదని రామకృష్ణ తన లేఖలో గుర్తుచేశారు. అప్పటి నుంచి డీఎస్సీ నోటిఫికేషన్ కోసం చాలామంది అభ్యర్థులు వేచి చూస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో అభ్యర్థుల్లో వయోపరిమితిపై ఆందోళన నెలకొందని చెప్పారు. వయోపరిమితి 47 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని, మెగా డీఎస్సీ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని రామకృష్ణ తన లేఖలో సీఎం చంద్రబాబును కోరారు.

## గ్రావెల్ మాఫియాపై ఎమ్మెల్యే ఉక్కు పాదం



**వింజమూరు (నెల్లూరు), ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో జరుగుతున్న గ్రావెల్ మాఫియా పై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉక్కుపాదం మోపారు. సోమవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంది మార్బలంతో కాకుండా తన వాహనంలో నల్లగొండ్ల గ్రామంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకం ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. అక్కడ ఒక హిటాచి వాహనంలో పెద్ద మొత్తంలో గ్రావెల్‌లోడ్‌తో టిప్పర్లు ట్రాక్టర్లకు గ్రావెల్ ఎత్తుతున్న దృశ్యం చూసి ఆశ్చర్యపోయాడు. గ్రావెల్ మాఫియా ఇంతలా బరితెగించి గ్రావెల్ తరలిస్తుంటే అధికారులు చూస్తూ ఉండిపోవడం ఎమ్మెల్యేకు ఆశ్చర్యం కలిగించింది. వెంటనే సంబంధిత మండల స్థాయి అధికారులను నల్లగొండ్ల గ్రామానికి రావాలని ఆదేశించడంతో అధికారులు హుటాహుటీన నల్లగొండ గ్రామానికి చేరుకున్నారు. ఇంత పెద్ద మొత్తంలో గ్రావెల్ తరలిస్తుంటే ఏం చేస్తున్నారని అధికారులుపై ఆగ్రహించాడు ఎమ్మెల్యే గ్రావెల్ తరలింపు వద్దకు వచ్చాడన్న సమాచారం తెలియడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘటన స్థలం వద్దకు వచ్చారు. గ్రామస్తులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధికారులు తీరుపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతంలో అక్రమ గ్రావెల్ మాఫియా గురించి తెలియజేసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గ్రామ ఉప సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు భోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, అన్నపరెడ్డి శ్రీనివాసులురెడ్డి భరోసా అండదండలతో ఇంత పెద్ద ఎత్తున నల్లగొండ్లలో గ్రావెల్ తరలించుకుని పోతున్నారని పంచాయతీ పాలకవర్గం తమది కాబట్టి పంచాయతీ తీర్మాన్ని ఇస్తాం గ్రావెల్ తగిలించుకో వెళ్లండి భరోసా ఇవ్వడంతో గ్రావెల్ మాఫీ ఇష్టానుసారం రెచ్చిపోతున్నారని ప్రతి నెల ఒప్పందం మేరకు అధికారులకు స్థానిక నేతలకు ముడుపులు పోవడంతో నోరు మెదపడం లేదన్నారు. గ్రామస్తులు ఆవేదనను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నల్లగొండ గ్రామస్తులు తమ గ్రామ సమీపంలో నల్లకొండ వద్ద పెద్ద పెద్ద వాహనాలతో గ్రావెల్ లోడుతూ డంపింగ్ చేస్తూ టిప్పర్లతో బయటకు తరలిస్తున్నారని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని చెప్పడంతో తానే స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చిందన్నారు. నియోజకవర్గం ప్రజలు ఎంతో పెద్ద మనసుతో మొన్నటి ఎన్నికల్లో నన్ను దీవించి గెలిపించడం జరిగిందన్నారు. తాను కూడా ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ప్రభుత్వం దృష్టికి అనేక ప్రతిపాదన సిద్ధం చేసుకుని తాను ప్రయత్నిస్తుంటే, ఈ ప్రాంతంలో కొంత మంది పనికట్టుకుని తన పేరు చెప్పుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని, తాను ఎప్పుడు కూడా అక్రమార్కులకు తావు ఇవ్వనని ఎవరైనా తన పేరు చెప్పుకొని అక్రమాలకు పాల్పడితే అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు అలసత్వం ప్రదర్శిస్తూ అక్రమార్కులకు తావిస్తే చర్యలు తప్పని అధికారులు హెచ్చరించారు. నియోజకవర్గ సంపదను అక్రమంగా దోచుకోవాలని దుర్మార్గులను విడిచి పెట్టేది లేదని మన విలువైన సంపదను మనమే కాపాడుకోవానలి అధికారులు సూచించారు. అక్రమ గ్రావెల్ రవాణా మాఫియా పై రెవెన్యూ ఇరిగేషన్ పోలీసు అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి



**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు సంతోషంగా ఉందని, స్వామివారి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు కెఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు మరింత నాణ్యమైన ఆహారం

### - ఆహారపదార్థాల పరీక్షకు మరో పరిశోధనశాల



**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు తిరుమలలోని హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లలో ఆహారపదార్థాలు ఏ మేరకు నాణ్యత, పరిశుభ్రత పాటిస్తున్నారనే పరీక్షలకు మరో ఆహార పదార్థాల తనిఖీ పరిశోధన శాలను కేంద్రం మంజూరు చేసింది. ఫుడ్‌సేఫ్టీల్యాబ్‌లు ఏర్పాటులో భాగంగా తిరుమలకు మరొకటి మంజూరు చేసింది. ఈ పరిశోధనశాలలో టిటిడికి సరఫరా అవుతున్న పలు రకాల ఆహారపదార్థాలు, పప్పులు, నూనెలు వంటివాటి నాణ్యతను పరీక్షించే వెసలుబాటు కలుగుతుంది. ఇప్పటికే తిరుమలలోని ఫ్లోర్‌మిల్ ఆవరణలో ఆహారపదార్థాల పరీక్షించే ల్యాబ్ ఉంది. దీన్ని ఇప్పటికే ఆధునీకరించి అత్యాధునిక పరికరాలు అమర్చారు. దేవునికి మూడుపూటలా తయారుచేసే నైవేద్యప్రసాదాలను ఈ ల్యాబ్‌లో పరిశోధకులు తనిఖీ చేసి ఆ తరువాత స్వామివారికి నివేదిస్తున్నారు. ఇప్పుడు తిరుమల ప్రాధాన్యత దృష్ట్యా మరో సేఫ్టీఫుడ్‌ల్యాబ్ మంజూరైంది. తిరుమలేశుని అన్నప్రసాదాల తయారీలో వినియోగించే పదార్థాల నాణ్యత పరీక్షించేందుకు అధునాతన యంత్రాలు తిరుమలకు రానున్నాయి. అంతేగాక అన్నప్రసాదాలు తయారుచేసే వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో కూడా పదార్థాలు తనిఖీ చేసే అవకాశం కలుగుతుంది. తిరుమలలో అవసరమైన మరో అధునాతన పరిశోధనశాల ఏర్పాటు కానుంది. ఇప్పటికే ఉన్న ల్యాబ్‌లో గ్యాస్‌క్రొమోటోగ్రఫీ, హైఫర్ఫామెన్స్ లిక్విడ్ క్రోమోటోగ్రఫీ రెండు యంత్రాల ద్వారా నెయ్యిలోని నాణ్యత, నిత్యావసరసరుకుల నాణ్యత ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనల ప్రకారం ఉన్నాయోలేదో తెలిసిపోతుంది.

## ప్రధాన మంత్రి పర్యటనపై మంత్రుల సమావేశం

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని మోడి పర్యటనతో అమరావతిలో పనులు మరింత ఊపందుకుంటాయని ఎపి మంత్రులు తెలిపారు. ఎపి పర్యటనలో భాగంగా. మే 2 న సాయంత్రం 3 గంటలకు ప్రధాని మోడి గన్నవరానికి చేరుకుంటారని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ .. ప్రధాని వచ్చి వెళ్లేవరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించామన్నారు. సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయని, అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారులందరికీ బాధ్యతలు అప్పగించినట్లు పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. వేదికపై మోడి గంటపాటు ఉంటారని చెప్పారు. నాదెండ్ల మనోహర్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాజకీయ కక్షతో పోలవరాన్ని, అమరావతిని నిలిపివేసిందని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పున్ణప్రారంభమయ్యాయని, అమరావతి పనులను కూడా తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. మే 2న రూ.లక్ష కోట్ల అభివఅద్ధి పనులను మోడి ప్రారంభిస్తారని తెలిపారు.

## పురుగు మందుతాగి మహిళ మృతి

**బిట్రగుంట (నెల్లూరు), ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ లోని కడనూతల గ్రామానికి చెందిన చల్లా. ఆదినారాయణమ్మ (55)ఈనెల 19 వ తేదీన పురుగుమందు తాగి చికిత్స పొందుతూ చెన్నై లోని ప్రైవేట్ వైద్యశాల లో ఆదివారం మృతి చెందిందని తెలిపారు.

## ఉత్తమ పనితీరులో ఐఎఎస్‌కు జాతీయ అవార్డు




**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి అవార్డు (2023)ను తిశిళీజూళినిఖీ సెక్రటరీ వి. ప్రసన్న వెంకటేష్ నేడు డిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో అందుకున్నారు. సోమవారం నాడు 17వ సివిల్ సర్వీస్ డే సందర్భంగా డిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో వికసిత్ భారత్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని హాజరయ్యారు. ఈ సంధర్భంగా పరిపాలనలో ఉత్తమ పనితీరు కనబరిచిన పలువురు ఐఎయస్ అధికారులకు ఈ అవార్డును కేంద్ర ప్రభుత్వం అందించింది. ప్రసన్న వెంకటేష్ జనవరి 2022 నుంచి జూలై 2024 వరకు ఏలూరు జిల్లాకు తొలి కలెక్టర్ గా పనిచేసిన సమయంలో ఆయన ప్రజలకు అందించిన సేవలకు గాను ప్రభుత్వం ఈ అవార్డు అందజేసింది. ఆయన ఏలూరు జిల్లా కలెక్టర్ గా పనిచేసిన సమయంలో ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల అమలులో భాగంగా మహిళలు, బాలికల్లో రక్తహీనత నివారణకు కృషి చేశారు. సామాజిక బాధ్యత చొరవ కింద జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో అక్షజ్ఞ అనే కార్యక్రమంతో గర్భిణీలు, ప్రసూతి మహిళల ఆరోగ్య సంరక్షణకు పాటుపడ్డారు. ఈ విధంగా, జిల్లాలో సుపరిపాలన అందించడం ద్వారా ఈ అవార్డుకు ఎంపికైన దేశంలోని 10 జిల్లాల కలెక్టర్లలో ప్రసన్న వెంకటేష్ ఒకరు. ఈ సంధర్భంగా అవార్డు అందజేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రసన్న వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిచేందుకు ప్రజా సేవకునిగా శక్తివంచన లేకుండా తాను కృషి చేస్తానన్నారు.

## కోనలో బ్రహ్మోత్సవాలపై సమీక్షా సమావేశం



**రాపూరు (నెల్లూరు), ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** మే నెల 8వ తేది నుండి జరగనున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబందించి చేయవలసిన ఏర్పాట్లపై మంగళవారం పెంచలకోనలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి సోమవారం తెలిపారు. కోనలోని కాకతీయ కమ్మ సత్రంలో నెల్లూరు ఆర్‌డిఓ ఆధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమీక్షలో బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం వివిధ శాఖల ద్వారా చేపట్టవలసిన వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తారని వివిధ శాఖలకు చెందిన అధికారులు తప్పని సరిగా ఈ సమీక్షకు హాజరు కావాలని ఆయన కోరారు.

## అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ పర్యటనను వ్యతిరేకిస్తూ రైతు సంఘాల ఆందోళన

**విజయవాడ,ఏప్రిల్ 21,ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా ఉపాధ్యక్షులు జెడి వాన్స్ పర్యటనను వ్యతిరేకిస్తూ ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘాల రాష్ట్ర కమిటీలు ఆధ్వరనఓయంలో సోమవారం నిరసనలు నిర్వహించారు.విజయవాడ,విశాఖ.గుంటూరు, శ్రీకాకుళం,తిరుపతి తదితర నగరాల్లోను రైతులు నిరసన ప్రదర్శనలు చేసారు. పలు మండల కేంద్రాల్లో తహాస్సిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు.ఆయా కార్యాలయాల్లో ఈ అంశంపై తహాస్సిల్దార్లుకు వినతి పత్రాలు అందజేసారు.అమెరికా ప్రభుత్వం తరపున దేశంలో ఒప్పందాలు చేసుకునేందుకు వస్తున్న అమెరికా ఉపాధ్యక్షులు జెడి వాన్స్ పర్యటనకు భారత రైతు సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, బి ప్రభాకర్ రెడ్డి, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో పేర్కొన్నారు. భారత వ్యవసాయ ఉత్పత్తులపై విపరీతంగా సుంకాలు విధిస్తూ, దేశ వ్యవసాయ రంగాన్ని అమెరికా దెబ్బతీస్తుందన్నారు. రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నిరసనల్లో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జనసేన జనవాణి కార్యక్రమం పనివేళల్లో మార్పు

### సోమవారం నుంచి గురువారం వరకు కార్యక్రమం

**విజయవాడ,ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన జనవాణి కార్యక్రమం పని వేళల్లో మార్పు చేసినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసింది. సోమవారం నుంచి గురువారం వరకు కార్యక్రమంనిర్వహిస్తారు.ఆయా రోజుల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. కొనసాగింపుగా సాయంత్రం 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు జనవాణి జరుగుతుంది.సోమవారం నుంచే కొత్త పని వేళలు అమల్లోకి వస్తాయని పార్టీ ప్రకటనలో వివరించారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ గతంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఖిజనవాణిఖి కార్యక్రమాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. వివిధ సమస్యలతో ఈ జనవాణికి వచ్చిన ప్రజలను స్వయంగా జనసేనాని కలిసి వారి నుంచి వినతి పత్రాలను తీసుకుని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యము శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం.1/టెండర్స్/2025-26/డి3, తేది: 16.04.2025
శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతములలో IM-II మార్కు చేతి పంపులు విడి భాగములు మరియు 32mm GI పైపులు శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతములకు సరఫరా చేయుటకుగాను BIS/ISI Mark లైసెన్సు తయారీదారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ లభించు తేది: 22.04.2025 ఉ.11.00గం. నుండి 06.05.2025 మ.3.00గం. వరకు. ఇతర వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9100120601.
సం/-. పర్యవేక్షక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య విభాగము, శ్రీకాకుళం.
DIPR.NO. 16164/CL/ADVT/1/1/2022-23 తేది: 21.04.2025

22-4Pg6exHMNWJQE.qxd:22-4Pg6exHMNWJQE.qxd 1/1/02 8:49 AM Page 1



# అరుదైన మూలకాలు మానవ అభివృద్ధికి దోహదం చేయాలి

## - రేర్ ఎర్త్స్ టెక్నాలజీపై అంతర్జాతీయ సదస్సులో వక్తల మనోగతం

**తిరుపతి విద్య ఏప్రిల్ 21 ప్రభాత వార్త :** భూమి లోపల లభ్యమయ్యే అరుదైన మూలకాలు మానవ అభివృద్ధికి దోహదం చేయాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఫిజిక్స్ విభాగం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ బయోటెక్నాలజీ విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ సదస్సు ను చేపట్టాయి. సైన్స్ టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ రేర్ ఎర్త్స్ అంశంపై మూడు రోజులపాటు ఈ అంతర్జాతీయ సదస్సు కొనసాగనుంది.ఇందుకు సంబంధించిన ప్రారంభ సభ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు.సుమారు 200 మంది దేశ,విదేశీ శాస్త్రవేత్తలు,యూనివర్సిటీల ప్రొఫెసర్లు, పరిశోధకులు హాజరయ్యారు.పద్మావతి మహిళా యూనిర్సిటీ వీసి ప్రొఫెసర్ వెన్నం ఉమ మాట్లాడుతూ.. భూమి లోపలి అరుదైన మూలకాలను వెలికి తీసే క్రమంలో వాతావరణ కాలుష్యం ఏర్పడకుండా చూడాలని కోరారు. సేకరించిన అరుదైన మూలకాలను దేశ ప్రగతికి ఉపయోగపడేలా మార్చవలసిన బాధ్యత ఈ తరం శాస్త్రవేత్తలపై ఉందని గుర్తు చేశారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ అంతర్జాతీయ సదస్సుకు పద్మావతి యూనివర్సిటీ వేదిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు.ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు మాట్లాడుతూకంప్యూటర్స్,కమ్యూనికేషన్ వ్యవస్థ,లేజర్ సిస్టం లో అరుదైన మూలకాల పాత్ర ఎక్కువగా ఉంటుందని చెప్పారు. మానవ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో రేర్ ఎర్త్స్ బాగా తోడ్పడుతాయని అభిప్రాయపడ్డారు.శాస్త్ర చికిత్సలు చేయడంలోనూ రేర్ ఎర్త్ కిరణాలు ఉపకరిస్తాయని అన్నారు.థాయిలాండ్ కు చెందిన నిఖోన్ పాథమ్ రాజ్ భట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జాక్రపాంగ్ కియోఖో మాట్లాడుతూ యురోపియం,నవేరియం,డెస్ప్రొజియం, నియోడియం,ఎటర్బియం వంటి అరుదైన మూలకాలు సమాజాభివృద్ధికి బాగా ఉపయోగపడే అవకాశం ఉందని అన్నారు. ఇండోనేషియా కు చెందిన బంధుంగ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్ మిత్ర డి జమల్ మాట్లాడుతూ.. గడలోనియం తులియం హోల్మియం వంటి మూలకాలు అనేక రకాలుగా ఉపయోగపడతాయని చెప్పారు.

ప్రత్యేకించి రేర్ ఎర్త్స్ సౌర శక్తిని విద్యుత్ శక్తిగా మార్చడంలో దోహదం చేస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో రేర్ ఎర్త్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా కార్యదర్శి డాక్టర్ ఎం ఎల్ పి రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ సీకే జయశంకర్,అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ బి దేవప్రసాదరాజు, సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్ . జాన్ [illegible] అధ్యాపకులు,పరిశోధకులు,వివిధ ప్రాంతాల ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపుల్లో రూ.3కోట్లు ఆదాయం



నిత్యాన్నదానానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు సోమవారం లెక్కించగా రు.3,02,92,986ల నగదు, 440 గ్రాముల బంగారం, 5కెజిల 225 గ్రాముల వెండి లభించినట్లు ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. పద్దెనిమిది రోజులకు గాను హుండీల్లో భక్తులు ఈ కానుకలు సమర్పించారన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, స్వచ్ఛంధ సేవకులు, దేవదాయశాఖ అధికారులు, సిబ్బంది, వన్‌టౌన్‌పోలీసులు, ఎస్‌పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు. - నిత్యాన్నదానానికి విరాళం:దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష 4వేల 893ల ను కృష్ణాజిల్లా కేసరపల్లికు చెందిన బి నీలిమ సోమవారం ఆలయాధికారులకు అందించారు. దాతకు, వారి కుటుంబీలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- స్వర్ణశిఖరం పనులకు విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో జరిగే స్వర్ణశిఖరం పనలుకు రు.1లక్ష విరాళాన్ని సోమవారం విజయవాడకు చెందిన అట్లూరి రామమోహన్ ఆలయాధికారులకు అందించారు. దాతకు, వారి కుటుంబీలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# రాయలసీమ ఉద్యమానికి సోషల్ మీడియా వేదికగా స్పందించాలి

## - రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షుడు నాగార్జున రెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న నాగార్జున రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో** పాలకులను ఎప్పటికప్పుడు ప్రశ్నించకపోవడం వల్లే రాయలసీమ వెనుకబడిందని, కరువు పరిస్థితులు వస్తున్నాయని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు నాగార్జున రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమ సమస్యలపై స్పందించాలని, రాయలసీమ ఉద్యమానికి సోషల్ మీడియా వేదికగా యువత, విద్యార్థులు స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలోని "ఫార్మసీ సెమినార్" హాల్‌లో సోమవారం "రాయలసీమ కరవునీటి సవాళ్లు, పరిష్కార మార్గాల సాధ్యాసాధ్యాల" పై సదస్సు జరిగింది. విద్యార్థులతో నిర్వహించిన సదస్సుకు విశిష్ట అతిథిగా పాల్గొన్న రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంత కరవుపై అనునిత్యం మొసలికన్నీరు కార్చే రాయలసీమ ప్రాంత నాయకులు రాని వర్షాలు కురిపిస్తామని "మేఘమధనం" చేయడం, నీళ్లే లేని సీమలో రెయిన్ కన్నులతోను, ట్యాంకర్లతోను రాయలసీమ ప్రాంత రైతుల పంటలకు నీళ్లు అందించి పంటలు పండిస్తామని పనికిమాలిన పథకాలను మన పాలకులు సీమలో ప్రయోగం చేయడాన్ని కూడా మన రాయలసీమ ప్రాంత ప్రజలుగా మనము ఏ రోజు ప్రశ్నించడం లేదు అన్నారు. అలా రాయలసీమ ప్రాంత ప్రజలు ప్రశ్నించడం లేదు కాబట్టి మన రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహాలు నేటికి చేస్తూనే ఉన్నారు అని ఆందోళన చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మన ముఖ్యమంత్రులు సిద్దేశ్వరం దగ్గర క్రిష్ణనదిపై కేంద్రం నిర్మిస్తున్న నేషనల్ హైవే లో భాగంగా తీగెల వంతెన నిర్మాణం బదులుగా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మించాలని ఈ రోజుకు కోరక పోగా కర్ణాటక రాష్ట్రంలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర నిర్మాణాన్ని మన పాలకులు ఆపలేక పోవడంతో రాయలసీమ పశ్చిమ ప్రాంతానికి జీవనాధారమైన హెచ్ ఎల్ సి,ఎల్ ఎల్ సి ఆయకట్టు పూర్తిగా ఎడారి కాబోతోంది అన్నారు .ఇప్పుడు కూటమి ప్రభుత్వం 53వేల ఎకరాల అమరావతి రాజధాని ప్రాంతంలో మరో 44వేల ఎకరాలకు విస్తరింప చేసి మరోసారి నిర్భంధ అభివృద్ధి కేంద్రీకరణ కోసం రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు తీవ్రమైన అన్యాయము చేస్తున్నారు అన్నారు. గోదావరిబనకచర్ల అనుసంధానం చేస్తామ్ రాయలసీమ శశ్యసామలం చేస్తామని చెప్పే ఈ ప్రభుత్వం కేంద్రంలో కీలకమైన భాగస్వామ్యం ఉన్నప్పుడు రాయలసీమ ప్రాంతంలో ఉన్న తుంగభద్ర కృష్ణా నదులపైనే ప్రాజెక్టులను చంద్రబాబు నాయుడు నిర్మించవచ్చు కదా ఆయన నిలదీశారు. ఈ రోజు విద్యార్థుల శక్తి మేల్కొనకపోతే మన రాయలసీమ ప్రాంతంలో ఉన్న రైతాంగం సర్వనాశము అవుతుంది,, సోషియల్ మీడియా పవర్ ను రాయలసీమ ఉద్యమానికి ఉపయోగించాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ఈ మధ్య కాశినాయన జ్యోతి క్షేత్రాన్ని ఈ ప్రభుత్వ అధికారులు కూల్చి వేసినప్పుడు నేను వెంటనే సోషియల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఎంత భూములలో కాశినాయన జ్యోతి ఆశ్రమం ఉందో అంత అటవీశాఖ భూమికి బదులుగా నా స్వంత భూమిని ఇవ్వడానికి సిద్ధం అని నేను పెట్టిన పోష్టు ఏకంగా 698మంది షేర్ చేయడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చాలామంది నాకు ఫోన్లు చేసి ఏ రాజకీయ నాయకుడు కూడా మీ మాదిరిగా స్పందించలేదు కాబట్టి మీ వెనుక మేము కూడా ఉన్నాం అంటూ విపరీతంగా వైరల్ చేయడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి కాశినాయన జ్యోతి ఆశ్రమాన్ని పునర్నిర్మాణం చేయడం జరుగుతోందని ఆయన విద్యార్థులకు వివరించారు.

# గ్రామీణ యువతకు సీడాప్ ఆధ్వర్యంలో శిక్షణ

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున సీడాప్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ అందించటంతోపాటు,వారికి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆ సంస్థ చైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి తెలిపారు.మీడియాకు విడుదల చేసిన సమాచార ప్రతంలో సోమవారం తెలియజేశారు.. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా శిక్షణను అందిస్తున్నామన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణా కాలంలో వారికి ఉచితంగా భోజనంతోపాటు వసతి, యూనిఫామ్ మరియు కోర్స్ మెటీరియల్ అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా



సిడాప్ చైర్మన్ గుణపాటి దీపక్‌రెడ్డి

చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగా సీడాప్ కూడా తనవంతు పాత్రిని నిర్వహిస్తుందన్నారు. ఒక వైపు డీఎస్సీ ద్వారా వేల ఉద్యోగాలు ఇంకోపక్క సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ పొందిన తరువాత లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు.

ఇందుకోసం చాలా కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. శిక్షణ అనంతరం ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు పొందే వీలు ఏర్పడుతుందన్నారు.

ఈ అవకాశాలను రాష్ట్రంలోని యువత అందిపుచ్చుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరుచున్నామని తెలియజేశారు. కోర్స్ మరియు శిక్షణా కేంద్రాల వివరాలకు ఈ క్రింది లింక్ ను క్లిక్ చేయగలరు.. మరిన్ని వివరాలకు 0866 2571125, 80088 79191 సంప్రదించాలని కోరారు.

# టిడిపి నేత కెఎం.జకీవుల్లా అంత్యక్రియలకు తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు

**అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం టిడిపి నేత మాజీ రాజ్య సభ సభ్యుడు కెఎం.సైఫుల్లా కుమారుడు కెఎం.జకీవుల్లా అంత్యక్రియలకు పెద్ద ఎత్తున టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి నివాళులు అర్పించారు. రామ్‌నగర్‌లోని మాజీ ఎంపి సైఫుల్లా నివాసానికి టిడిపితోపాటు వైసిపి నాయకులు కూడా తరలివచ్చి కెఎం.జకీవుల్లా మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. రాష్ట్ర మంత్రి సవిత హిందూపురం ఎంపి బికె.పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, జెసి ప్రభాకర్‌రెడ్డి, పల్లె సింధూర రెడ్డి, దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర ముతవల్లి అసోషియేషన్ అధ్యక్షులు కెఎం.షకీల్ షఫి, ఆయన తండ్రి కెఎం.షఫీవుల్లా తదితర బంధువులు కూడా కెఎం.జకీవుల్లా మృతదేహానికి నివాళులు అర్పించారు. టౌన్ బ్యాంక్ అధ్యక్షులు జెఎల్.మురళీధర్, టిడిపి నేతలు గడ్డం సుబ్రమ్మాణ్యం, జయరామ్ నాయుడు, ఆలం నరసనాయుడు, రాయల్ మురళీ, సరిపూటి రమణ, బుగ్గయ్యచౌదరి, ఆదినారాయణ, తదితర టిడిపి నాయకులు కెఎం.జకీవుల్లా మృతదేహం వద్ద నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ రాజ్య సభ [illegible] కె.ఎం.సైఫుల్లాను కూడా ఓదార్చి ధైర్యం చెప్పాడు. అదే విధంగా వైఎస్ఆర్‌సిపికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి తదితర నాయకులు కూడా మాజీ ఎ ంపి సైఫుల్లా ఇంటికి వెళ్లి కె.ఎం.జకీవుల్లా మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. ఇదే సమయంలో మాజీ ఎంపి కె.ఎం.సైఫుల్లా ఇంటి వద్దకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి అభిమానులు తరలివచ్చారు. కెఎం.జకీవుల్లా మృతదేహానికి టిడిపి నేతలు ప్రత్యేకంగా టిడిపి జెండాను కప్పి నివాళులు అర్పించారు. కెఎం.జకీవుల్లా ఇంటి వద్ద నుంచి కలెక్టర్ ఆఫీస్ సమీపంలోని ముస్లింల స్మశాన యాత్ర వరకు అంతిమ యాత్రను నిర్వహించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తదితరులు పాడె మోయడం విశేషం. ముస్లిం సాంప్రదాయ పద్ధతుల్లో ముస్లిం స్మశాన వాటికలో జరిగిన టిడిపి నాయకుడు కె.ఎం.జకీవుల్లా అంత్యక్రియలకు భారీగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నేతలు మాట్లాడుతూ.. కెఎం.జకీవుల్లా అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరం, పార్టీ కోసం జకీవుల్లా కుటుంబం ఎంతో చేసింది. గత ఎన్నికల్లో జకీవుల్లా అనంతపురం అర్బన్‌లో తిరిగి సీఎంగా చంద్రబాబును చూడాలని సైనికునిగా పని చేసినట్లు వారు తెలిపారు. కర్నూలు జిల్లా డోన్‌కు ఇన్‌చార్జ్‌గా ఉంటూ టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారన్నారు. కెఎం.జకీవుల్లా పార్టీకి చేసిన సేవలను గుర్తు పెట్టుకుంటామని చెబుతూ కెఎం.జకీవుల్లా కుటుంబ సభ్యులను నేతలు ఓదార్చారు.



కెఎం.జకీవుల్లా మృతదేహం వద్ద నివాలులు అర్పిస్తున్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు

# శ్రీకూర్మం క్షేత్రంలో నక్షత్ర తాబేళ్ల మృత్యువాత

**శ్రీకాకుళం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి** ప్రపంచంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం విష్ణు అవతారాల్లో రెండవది అయిన కూర్మావతారంతో వెలసిన ఏకైక దేవాలయం. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రెండు ధ్వజస్తంభాలతో శ్రీచక్ర యంత్రం స్థాపనతో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకూర్మంలో తాబేళ్ల మృత్యువాత సంచలనం రేకెత్తించింది. కూర్మావతారానికి ప్రతీకగా నిలిచిన నక్షత్ర తాబేళ్లను ఆలయం ఆవరణలో సంరక్షిస్తున్నారు. గ్రీన్ మెర్సీ అనే సంస్థ ఈ తాబేళ్లను సంరక్షిస్తుంది. ఆదివారం ఈఓ కార్యాలయం వెనుక సుమారు 15 వరకు మృతి చెందిన తాబేళ్లను దహనం చేసి పుష్కరిణిలో నిమజ్జనానికి పాల్పడుతున్న సంఘటనను గమనించిన స్థానికులు ఆందోళన చెందడంతో ఒక్కసారిగా వెలుగు చూసింది. విశ్వహిందు పరిషత్ సభ్యులు, భక్తులు సోమవారం ఆలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సంఘటనా స్థలానికి చేరుకుని ఈఓ కార్యాలయం వెనుక గల సంఘటన స్థలాన్ని పరిశీలించారు. 212 తాబేళ్లు లెక్కల ప్రకారం ఉండాలని ప్రస్తుతం అన్నే ఉన్నాయని ఎమ్మెల్యే తెల్పడం విశేషం. దహనం చేసిన తాబేళ్ల అవశేషాలను పశుసంవర్ధకశాఖ అధికారులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఫారెస్ట్ అధికారులు అక్కడకు చేరుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న తాబేళ్లకు వ్యాధులు ఉన్నది లేనిది పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బారువలో శనివారం బీచ్ ఫెస్టివల్ పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఆలివ్‌రిడ్లే తాబేళ్ల సంరక్షణకు తాబేళ్లను సముద్రంలోకి విడిచిపెట్టారు. తాబేళ్ల గురించి చెప్పి 24 గంటలు గడవక ముందే మహావిష్ణువు అవతారమైన తాబేళ్లమృత్యువాత పడడం భక్తుల మనసు కలచి వేసింది.

# ్డక్యాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహాన్ రెడ్డి విచారం

**విజయవాడ,ఏప్రిల్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** క్యాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మరణవార్త తనను ఎంతో కలచివేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన సంతాపాన్ని తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. పోప్ ఫ్రాన్సిస్ క్యాథలిక్ చర్చికి అధినేతగా విశేషమైన సేవలు అందించారని జగన్ కొనియాడారు. ఆయన హయాంలో చర్చి వ్యవస్థలో పరివర్తనాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయని, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది క్రీస్తు విశ్వాసులపై ఆయన చెరగని ముద్ర వేశారని తెలిపారు. లాటిన్ అమెరికా ప్రాంతం నుంచి ఈ అత్యున్నత పదవికి ఎన్నికైన తొలి వ్యక్తిగా పోప్ ఫ్రాన్సిస్ చరిత్ర సృష్టించారని జగన్ కీర్తించారు. పోప్ ఫ్రాన్సిస్ కేవలం మత పెద్దగానే కాకుండా, ఒక నిజమైన మానవతావాదిగా నిలిచారని వైఎస్ జగన్ అభివర్ణించారు. ప్రపంచ శాంతి కోసం... పేదలు, అణగారిన వర్గాల పట్ల కరుణ చూపడంలో ఆయన ఎల్లప్పుడూ ముందున్నారని కొనియాడారు. ఆయన వినయం, మానవత్వం ప్రపంచాన్ని ఎంతగానో స్పృశించాయని పేర్కొన్నారు. శాంతి, కరుణ కోసం ఆయన గొంతుక ప్రపంచవ్యాప్తంగా వినిపించిందని తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని తాను ప్రార్థిస్తున్నట్లు వైఎస్ జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచానికి, ముఖ్యంగా క్యాథలిక్ సమాజానికి ఆయన లేని లోటు తీరనిదని పేర్కొన్నారు.

# ముగిసిన చంద్రబాబు యూరప్ పర్యటన, నేడు ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో బేటీ

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** యూరప్ వ్యక్తిగత పర్యటనపై వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు సోమవారం స్వదేశానికి తిరిగి రానున్నారు. అర్థరాత్రి 12 గంటల సమయంలోను,లేదా బుధవారం తొలిగంట తరువాత సీఎం చంద్రబాబు ఢిల్లీ చేరుకోనున్నట్లు తెలుస్తోంది.తన 75వ పుట్టిన రోజు సందర్భంగా సీఎం నారా చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులతో కలిసి యూరప్ దేశాల పర్యటనకు వెళ్ళారు. మంగళవారం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసే అవకాశం ఉందని ఆ తర్వాత సీఎం షెడ్యూల్ ఖరారు కావల్సి ఉంది. కేంద్రమంత్రులను కలవనున్న సీఎం: ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు, జలవనరుల శాఖ మంత్రి, న్యాయ శాఖ మంత్రితో సీఎం భేటీ అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు, ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. మే 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు రానున్నందున, సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కీలకం కానుంది. రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు సత్వర పూర్తి, పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపైనా ఢిల్లీలో మంతనాలు జరపనున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత పర్యటన నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 17వ తేదీన విదేశాలకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇవాళ అర్థరాత్రి ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు.

అక్కడి నుంచి ఢిల్లీలో ముఖ్యమంత్రి అధికారిక నివాసం అయిన 1 జన్ పథ్ కు వెళ్లి అక్కడే బస చేయనున్నారు.

# యూపీ సీఎంకు ధర్మవరం పట్టు వస్త్రం, నిమ్మలకుంట తోలుబొమ్మను బహూకరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**అనంతపురం,ఏప్రిల్ 22 , (ప్రభాతవార్త బ్యూరో)** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రసిద్ధిగాంచిన ధర్మవరం పట్టు వస్త్రం, నిమ్మలకుంట తోలుబొమ్మను బహుకరించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా మంత్రివర్యులు సోమవారం యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన ధర్మవరం పట్టు వస్త్రాన్ని, నిమ్మలకుంట కళాకారులు రూపొందించిన శ్రీ కృష్ణుని తొలుబొమ్మను ఆయనకు బహూకరించి, ధర్మవరం పట్టు గురించి, నిమ్మలకుంట తోలుబొమ్మల విశిష్ఠత గురించి ఆయనకు వివరించారు. యోగి ఆదిత్యనాథ్ గారు సత్యకుమార్ ని సాదరంగా ఆహ్వానించి మధుర శ్రీకృష్ణుడి ప్రతిమను బహూకరించారు. అనంతరం ఇరువురు దేశ, రాష్ట్ర రాజకీయాలు, ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ సంస్థాగత అంశాల గురించి చర్చించారు. తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోవాలని, అలాగే ధర్మవరం నియోజకవర్గాన్ని సందర్శించాలని మంత్రి సత్యకుమార్ ప్రత్యేకంగా సీఎం యోగి ఆదిత్యనాథ్ ని కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారు.

# సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

## సిఐ పి వెంకటేశ్వర్లు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** సైబర్ నేరాలపట్ల ప్రతిఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, మోసగాళ్ళు రకరకాల ప్రలోభాలు, మార్గాల్లో ఖాతాల్లోని నగదును అపహరించే విధానాలపట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని పోలీసులు సూచించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో సోమవారం పోలీస్‌సర్కిల్ కార్యాలయంలో పోలీసు అధికారులు, బ్యాంకర్లు పలుసూచనలిచ్చారు. విజయవాడ సిటి కమిషనర్ ఉత్తర్వులతో నందిగామ ఏసిపి ఆదేశాలతో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని 15 బ్యాంకుల అధికారులతో కలిసి సిఐ పి వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్ఐ బి రాజు, చిల్లకల్లు ఎస్ఐ సూర్యశ్రీనివాస్ మీడియా సమావేశంలో అవగాహన కలిగించారు. సైబర్ నేరాలు ఎక్కువగా బ్యాంకుల ఖాతాల ద్వారా జరుగుతున్నాయన్నారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ కనకాల కుటుంబం ఆత్మ హత్యాయత్నం..

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 21 ప్రభాతవార్త** పెద్దాపురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మండపేట స్వీట్ స్టాల్ అధినేత కనకాల సుబ్రహ్మణ్యేశ్వర రావు కుటుంబం సోమవారం నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు ఈ సంఘటన పట్నంలో తీవ్ర కలకలం రేపింది. కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావ్ భార్య కనకాల మహాలక్ష్మి మ్మ ప్రస్తుతం పెద్దాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా వ్యవహరిస్తుండడం, పట్నంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బలమైన నేపథ్యం కలిగిన కనకాల కుటుంబం ఆత్మహత్యకు ప్రయత్నించడం తీవ్ర సంచలనంగా మారింది. గత కొంతకాలంగా తమ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తుల వద్ద తీసుకున్న రూ 50 లక్షల రుణ భారం అధికం కావడం, వడ్డీలు కట్టమని సదరు వ్యక్తులు వేధిస్తుండడం తట్టుకోలేక తీవ్ర మనస్థాపనతో కనకాల కుటుంబం సోమవారం ఉదయం నిద్ర మాత్రల మింగి సామూహిక ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. తండ్రి సుబ్రమణ్యం, భార్య మహాలక్ష్మి మ్మ, కుమారుడు గోవింద ముగ్గురు సూసైడ్ నోట్ రాసి పురుల మందు సేవించిన ఘటన బయటకి తొక్కడంతో చుట్టుపక్కల వారు హుటాహుటిన వారిని స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు పలువురు టిడిపి వైసిపి శ్రేణులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ముగ్గురిని ప్రత్యేక వాహనంలో కాకినాడ తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య స్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. కనకాల సుబ్రహ్మణ్యేశ్వర రావు గతంలో మున్సిపల్ కౌన్సిలర్ గా వ్యవహరించారు. ప్రస్తుతం అతన్ని సతీమణి కనక మహాలక్ష్మి మ్మ మున్సిపల్ వైస్ చైర్మన్గా వ్యవహరిస్తున్నారు. వైసిపి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇటీవల వైసిపికి పార్టీకి సభ్యత్వాలకు రాజీనామాలు చేశారు. నాటినుండి రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. వీరి కుటుంబం ఆత్మహత్యయత్నానికి పాల్పడం చర్చనీయాంశంగా మారింది.

## సీఎం చంద్రబాబునాయుడ్ని దూషించిన వైసిపి నేత అరెస్టు

**చేజర్ల (నెల్లూరు), ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు కూటమి నేతలను అసభ్యంగా దూషించిన చేజర్ల మండలం పాతపాడు గ్రామానికి చెందిన కాకుమూరి రాజీవ్‌రెడ్డిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు.సిఎం చంద్రబాబుతోపాటు మరి కొందరు టిడిపి నేతలను తిడుతు వీడియో పోస్టు చేయడంతోపాటు వాట్సప్ స్టేటస్‌లో పెట్టుకున్నాడు.నన్నువెవ్వరు ఏమి చెయ్యలేరు. ఏమి పీకలేరు అంటు దురుసుగా మాట్లాడాడు.ఈ వీడియో బాగా వైరల్ అయింది.దీంతో కొందరు చేజర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం.

22-4Pg5.qxd:22-4Pg5.qxd 1/1/02 8:01 AM Page 1



# యెమెన్ యుద్ధ రహస్యాలు లీక్

## రక్షణమంత్రి పీట్ హెగ్సెత్‌పై దుమారం



**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** అమెరికాకు చెందిన కీలక రహస్యాలు లీక్‌అయినట్లు తెలుస్తోంది. యెమెన్‌పై చేపట్టిన భీకరదాడులకు ముందే దీనికి సంబంధించిన ప్రణాళిక బహిర్గతం అయినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే దీనికి సంబంధించి తాజాగా మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దాడులకు సంబంధించిన రహస్యాలను స్వయంగా అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తన కుటుంబసభ్యులతో కూడా పంచుకున్నారని బయటకు పొక్కింది. తన ఫ్యామిలీ గ్రూప్‌చాట్‌లో దీని గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మార్చి 15న యెమెన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దాడులను ప్రకటించారు. అయితే, అంతకంటే ముందే సిగ్నల్‌లోని ఓ గ్రూప్‌చాట్ ద్వారా ఈ యుద్ధ ప్రణాళిక బయటికి వచ్చినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అదే సమయంలో రక్షణ మంత్రి హెగ్సెత్ కూడా రెండో సిగ్నల్ చాట్‌ను ఉపయోగించి ఈ విషయాన్ని తమ కుటుంబసభ్యులు చెప్పినట్లు ఆంగ్లమీడియాలో కథనాలు వచ్చాయి. తన భార్య జెన్నిఫర్, సోదరుడు ఫిల్ హెగ్సెత్‌తో ఈ యుద్ధ ప్రణాళికలను పంచుకున్నట్లు వెల్లడించింది. హెగ్సెత్ భార్య ఫాక్స్ న్యూస్‌లో మాజీ ప్రొడ్యూసర్ కాగా, ఇక సోదరుడు హోంల్యాండ్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అడ్వైజర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు హెగ్సెత్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇతర ముఖ్య అధికారులు ఉన్న సిగ్నల్ గ్రూప్ చాట్ నుంచి ఈ యుద్ధ ప్రణాళికలు బహిర్గతమయ్యాయి. ఈ చాట్‌లో ద అట్లాంటిక్ మ్యాగజైన్ ఎడిటర్ ఇన్ చీఫ్ జెఫ్రీ గోల్డ్‌బర్గ్ కూడా ఉన్నారు. యెమెన్‌పై దాడుల గురించి చర్చించడానికి రెండురోజుల ముందే తనను ఆ గ్రూప్‌లో చేర్చాలని జెఫ్రీ కోరారు. ఈ విషయాన్ని వైట్‌హౌస్ కూడా ధ్రువీకరించింది. ఈ లీక్‌లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని హెగ్సెత్, ట్రంప్ ప్రభుత్వంపై విమర్శలు వస్తున్న వేళ మరో కథనం వెలువడటం మరింత ఆందోళనకరంగా మారింది. దీంతో రక్షణ మంత్రిని తొలగించాలని ప్రతిపక్ష డెమోక్రాట్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, తాజా కథనాలపై పెంటగాన్, వైట్‌హౌస్ నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. హెగ్సెత్‌పై గతంలోనూ ఇలాంటి విమర్శలు వచ్చాయి. రక్షణ శాఖకు సంబంధించిన అధికారిక, రహస్య సమావేశాలకు భార్య, సోదరుడిని వెంటబెట్టుకునే వెళ్లేవారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. మరోవైపు, యెమెన్ రాజధాని సనాలో సోమవారం తెల్లవారుజామున అమెరికా వైమానిక దాడులు చేపట్టింది. ఇందులో కనీసం 12 మంది మరణించగా, మరో 30 మంది గాయపడినట్లు హౌతీరెబల్స్ ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.



అంతరిక్షంలో స్పేడెక్స్ జంట ఉపగ్రహాలు



ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

# అంతరిక్షంలో రెండవ డాకింగ్ ప్రక్రియ ప్రారంభం

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అంతరిక్షంలో రెండు ఉపగ్రహాల అనుసంధానం ప్రక్రియ విజయవంతంగా జరుగుతోంది. శ్రీహరికోట నుంచి గతంలో ప్రయోగించిన రెండు జంట ఉపగ్రహాలను ఒక్కచోటికి చేర్చి మళ్లీ వాటిని విడిపోయేలా చేయడమనే డాకింగ్, అన్‌డాకింగ్ ప్రక్రియను మొదటి దశలో పూర్తి చేశారు. ప్రస్తుతం రెండవ డాకింగ్ కార్యక్రమాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు చేపట్టారు. భూకేంద్రాల నుంచి ఈ జంట ఉపగ్రహాలను ఒక్క చోటికి చేర్చే ప్రక్రియలో భాగంగా ఏప్రిల్‌లో పరిశోధన ఉంటుందని గతంలోనే చెప్పి ఉన్నారు. ఆ మేరకు డాకింగ్ తర్వాత విద్యుత్ బదిలీ కూడా విజయవంతంగా జరిపి మరోసారి శాస్త్రవేత్తలు విజయవంతం కావడానికి కృషి చేశారు. దీనిపై ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ స్పందిస్తూ స్పేడెక్స్ యొక్క రెండవ డాకింగ్ కార్యక్రమం సున్నితమైనదిగా అభివర్ణించారు. ఇస్రో బృందాలు దీన్ని సమర్థవంతంగా తేలికగా నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

అంతరిక్షంలో స్పేస్‌స్టేషన్ భారత్ స్వయంగా ఏర్పాటు చేసుకో వడానికి ముందుగా ఇటువంటి డాకింగ్, అన్‌డా కింగ్ పరిశోధనలు విస్తృతంగా జరపాల్సి ఉంది.

# అమెరికాను దెబ్బతీస్తే సహించను

## ప్రపంచ దేశాలకు ట్రంప్ హెచ్చరిక!



**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** అమెరికా వాణిజ్యం విషయంలో అత్యంత కఠిన వైఖరిని అవలంబిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలకు మరో హెచ్చరిక జారీచేశారు. అంతర్జాతీయ వాణిజ్యంలో సుంకాలు కాకుండా ఇతర రూపంలో అమెరికాను దెబ్బతీసే ఎనిమిది అంశాలను వెల్లడించి ఏదైనా దేశంవాటిని అనుసరిస్తున్నట్లు బయటపడితే తమ దేశంతో సంబంధాలు దెబ్బతింటాయన్నారు. ఈ మేరకు ఆయన ట్రూత్‌సోషల్‌లో పోస్టుచేశారు. ఇప్పటికే ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను విధించి ఒక్క చైనా మినహా మిగిలిన వాటికి 90రోజుల ఉపశమనం కల్పించిన విషయం విదితమే.

**ఏమిటా జాబితా ?, కరెన్సీ మేనిప్యులేషన్ :** చాలా దేశాలు తమ వస్తువులను అంతర్జాతీయ మార్కెట్‌లో చౌకగా విక్రయించేందుకు కరెన్సీ విలువలను ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తాయి. గతంలో అమెరికా ఇలాంటి దేశాల జాబితాలను కూడా తయారుచేసింది.

**వాల్యూయాడెడ్ ట్యాక్స్ (వ్యాట్):** కొన్ని దేశాల ఉత్పత్తులపై వ్యాట్ విధిస్తాయి. కానీ, దిగుమతులపై వాటిని కొనసాగించినా.. ఎగుమతులపై ఆ సొమ్మును రీఫండ్ చేస్తుంటాయి. అలాంటి చర్యలు సహించమన్నారు. తక్కువ రేటుకు డంపింగ్ చేయడాన్ని కూడా ట్రంప్ తీవ్రంగా పరగణించారు. చైనా వంటి భారీ ఉత్పాదక దేశాలు.. కారు చౌకగా వస్తువులు తయారుచేసి ఇతర దేశాల్లో డంపింగ్ చేస్తాయి. దీంతో ఆయా దేశాల్లో స్థానిక పరిశ్రమలు మూతపడతాయి. ఎగుమతులపై ప్రభుత్వాలురాయితీలు ఇవ్వడాన్ని కూడా ట్రంప్ తప్పు పట్టారు. వ్యవసాయ రంగంలో దేశీయ రైతుల కోసం రక్షణాత్మక రాయితీలు కూడా ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఇవి కాకుండా నకిలీల తయారీ, మేధో హక్కుల అపహరణ, అమెరికా టారిఫ్‌లను తప్పించుకోవడానికి మరో దేశం నుంచి ఎగుమతి చేయడం వంటివి కూడా ఉపేక్షించమన్నారు.

ఇక ప్రత్యేకంగా జపాన్ నిర్వహించే ఓ పరీక్షను కూడా ట్రంప్ తప్పు పట్టారు. దేశీయ సంస్థలను కాపాడేందుకు రక్షణాత్మక సాంకేతిక ప్రమాణాలను ఏర్పాటు చేయకూడదన్నారు. దీనికి గాను జపాన్ నిర్వహించే బౌలింగ్ బాల్ టెస్ట్‌ను ఉదహరించారు. ఈ పరీక్షను జపాన్ 2018లో ప్రవేశపెట్టింది. విదేశీ కార్లు తమ దేశంలో విక్రయించకుండా చూసేందుకు దీనిని మొదలుపెట్టినట్లు ఆరోపణలున్నాయి. ఈ పరీక్షలు దాదాపు 20 అడుగుల ఎత్తు నుంచి బౌలింగ్ బాల్‌ను కారు హుడ్‌పై వదులుతారు. అప్పుడు దానికి సొట్ట (డెంట్) పడకపోతే అది పరీక్షలో విజయం సాధించినట్లు భావిస్తారు. ఇదో భయంకరమైన పరీక్షగా ట్రంప్ అభివర్ణించారు. ఇప్పటికే ట్రంప్ తాను విధించిన ప్రతీకార సుంకాలపై 90 రోజులు నిలుపుదలను అమలు చేస్తున్నారు. కానీ, చైనాతో టారిఫ్‌ల యుద్ధం తారా స్థాయికి చేరింది. ఆ దేశంపై మొత్తం 243 శాతంవరకు పన్నులు వసూలు చేయాలని అమెరికా నిర్ణయించింది.

# పోలీసుల ముందు హాజరుకావాలి

## పూజా ఖేద్కర్‌కు సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించి ఉద్యోగం సంపాదించిన వ్యవహారంలో ఆ మధ్య మాజీ ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్ పేరు మీడియాలో చక్కర్లు కొట్టింది. ఆమెపై యూపీఎస్సీ క్రిమినల్ కేసు నమోదు చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం మే 2న ఢిల్లీ పోలీసుల ముందు విచారణకు హాజరుకావాలని ఖేద్కర్‌ను ఆదేశించింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు సోమవారం ఆర్డర్ వేసింది. కేసు తదుపరి విచారణను మే 21 కి వాయిదా వేసింది. అయితే అప్పటివరకు ఖేద్కర్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని కోర్టు పేర్కొంది. ఈ కేసులో కచ్చితమైన విచారణ జరగలేదన్న అత్యున్నత న్యాయస్థానం విచారణ త్వరగా ముగించాలని పోలీసులను ఆదేశించింది. పోలీసుల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఖేద్కర్‌ను కస్టడీలో విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అయితే కోర్టు ఆమెకు మధ్యంతర రక్షణ కల్పించింది. పుణెలో ట్రెయినీ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో పూజా ఖేద్కర్‌పై అధికార దుర్వినియోగంతోపాటు, యూపీఎస్సీలో తప్పుడు పత్రాలు సమర్పించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన యూపీఎస్సీ ఆమెను ముస్సోరిలోని లాల్‌బహదూర్ శాస్త్రి జాతీయ అకాడమీకి తిరిగి రావాలని ఆదేశించింది.

నకిలీ పత్రాలతో పరీక్షను క్లియర్ చేసినట్లు గుర్తించిన యూపీఎస్సీ దానిపై వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు లిచ్చింది. ఆమెపై ఫోర్జరీ కేసు నమోదు చేయడంతోపాటు అభ్యర్థిత్వాన్ని రద్దు చేసింది. దాంతో పూజా ఖేద్కర్ హైకోర్టును ఆశ్రయించారు. తాను ఏ పత్రాలను ఫోర్జరీ చేయలేదని తెలిపారు. యూపీఎస్సీకి తనపై అనర్హతవేటువేసే అధికారం లేదని వాదించారు. అయినా ఆమెకు నిరాశే ఎదురైంది. గత ఏడాది ఆగస్టులో ఆమె ముందస్తు బెయిల్‌కు హైకోర్టును ఆశ్రయించగా కోర్టు మధ్యంతర రక్షణ కల్పించింది. కోర్టు దాన్ని ఎప్పటికప్పుడు పొడిగిస్తూ వస్తోంది.

# రాజీపడిన ఎన్నికల సంఘం: రాహుల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** కేంద్రం ఎన్నికల వ్యవస్థపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఆ వ్యవస్థ రాజీ పడినట్లు కనిపిస్తోందనడంతో పాటు అందులో పలు లోపాలున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ, బోస్టన్‌లోని ప్రవాస భారతీయులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన అమెరికా భారత్ సంబంధాలను గురించి కూడా ప్రస్తావించారు. ఇరుదేశాలు కలిసి పనిచేయాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత ఎన్నికల సంఘం రాజీ పడింది. ఆ వ్యవస్థలో చాలా లోపాలు ఉన్నాయని మాకు స్పష్టంగా తెలుసు. ఇదే విషయాన్ని నేను చాలాసార్లు మాట్లాడాను. ఇటీవల మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి. అక్కడ సాయంత్రం 5:30 నుంచి రాత్రి 7:30 గంటల మధ్య దాదాపు 65 లక్షల మంది ఓటు వేశారు. ఈ విషయాన్ని స్వయంగా ఎన్నికల సంఘమే మాతో చెప్పింది. ఇది భౌతికంగా అసాధ్యమైంది. ఒక్కో ఓటర్ ఓటు వేయడానికి దాదాపు 3నిమిషాల సమయం పడుతుంది. అంత తక్కువ వ్యవధిలో అంతమంది ఎలా ఓటు వేస్తారు. మేము వీడియోలు చూపించాలని అడిగితే ఈసీ తిరస్కరించింది. ఇప్పుడు అలా అడగటానికి వీలు లేదంటూ చట్టంలో కూడా మార్పుల చేశారు. రాహుల్ మరోవైపు కేంద్ర ఎన్నికల సంఘంపై చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడింది. ఆయన భారతీయ ఓటర్ల నమ్మకాన్ని పొందలేకపోయారని విమర్శించింది. ఈ మేరకు బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యానికి, భారతదేశానికి వ్యతిరేకి అయిన రాహుల్ గాంధీ దేశీయ ఓటర్ల నమ్మకాన్ని గెలవలేకపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు విదేశీ గడ్డపై మన దేశ ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రశ్నించడం ప్రారంభించారని భండారీ విమర్శించారు. విదేశాల్లో భారత పరువును పదే పదే ఎందుకు తీస్తారని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. పార్టీ అధికార ప్రతినిధి షెహబాజ్ పూనావాలా స్పందిస్తూ, అమెరికాలో భారతీయ సంస్థలను, న్యాయస్థానాలను కించపరిచేలా ఆయన వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు.



# పశ్చిమబెంగాల్ గవర్నర్‌కు అస్వస్థత

**కోల్‌కత్తా, ఏప్రిల్ 21:** పశ్చిమబెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్ ఛాతీలో నొప్పితో ఆస్పత్రి పాలయ్యారు. సోమవారం ఉదయం ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో ఆయనను హుటాహుటిన కోల్‌కతాలోని కమాండ్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయాన్ని రాజ్‌భవన్ అధికారులు వెల్లడించారు. గవర్నర్‌కు ప్రాథమిక పరీక్షలు చేశామని, ఆయన గుండెలో బ్లాకేజ్ ఉన్నట్లు గుర్తించామని కమాండ్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జి ఆస్పత్రికి వెళ్లి గవర్నర్‌ను కలిశారు. గవర్నర్‌ను కలిసి ఆస్పత్రి బయటికి వచ్చిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను ఇప్పుడే గవర్నర్‌ను చూసి వచ్చానని, ఆయనకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ ఆదేశించానని చెప్పారు. మెరుగైన చికిత్స కోసం ఆయనను కమాండ్ ఆస్పత్రి నుంచి అపోలో ఆస్పత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. అయితే గవర్నర్‌కు అస్వస్థతపై రాజ్‌భవన్ ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కాగా గవర్నర్ ఆరోగ్యానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



# బైక్ అదుపుతప్పి మహిళ మృతి

**లక్నో, ఏప్రిల్ 21:** వాహనాల తనిఖీ సందర్భంగా ఒక పోలీస్ అధికారి లాఠీతో బైక్‌పై కొట్టాడు. బైక్ అదుపుతప్పడంతో భర్త వెనుక కూర్చొన్న మహిళ రోడ్డుపై పడింది. ఆమె మీద నుంచి డంపర్ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మరణించింది. దీంతో స్థానికులు రోడ్డును బ్లాక్ చేసి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ ఎస్ఐపై కేసు నమోదైంది. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రాత్రి వేళ కళ్యాణ్‌పూర్ ప్రాంతానికి చెందిన ప్రదీప్ తన భార్య అమరావతితో కలిసి బైక్‌పై పెళ్లి వేడుకకు బయలుదేరాడు. కాగా, నిగోహి ప్రాంతంలోని ధూలియా మలుపు దగ్గర వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రిషిపాల్ లాఠీతో ప్రదీప్ బైక్‌పై కొట్టాడు. దీంతో అతడు బ్యాలెన్స్ కోల్పోయాడు. ఈ నేపథ్యంలో బైక్ వెనుక కూర్చొన్న ప్రదీప్ భార్య అమరావతి రోడ్డుపై పడింది. అదే సమయంలో డంపర్ లారీ ఆమె పైనుంచి దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మరణించింది. మరోవైపు స్థానికులు ఇది చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళ మృతికి కారణమైన ఎస్ఐ రిషిపాల్‌పై మండిపడ్డారు. తెల్లవారుజామున 2 గంటల వరకు రహదారిని బ్లాక్ చేసి నిరసన తెలిపారు.

స్థానిక ఎమ్మెల్యే సలోనా కుష్వాహా కూడా అక్కడకు చేరుకుని ఎస్ఐ తీరును నిల దీశారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ రిషిపాల్‌తోపాటు డంపర్ లారీ డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# సిద్ధివినాయక ఆలయంలో మస్క్ తల్లి ప్రత్యేక పూజలు



**ముంబయి, ఏప్రిల్ 21:** ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తల్లి మయే మస్క్ ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖనటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తో కలిసి ముంబైలోని ప్రముఖ సిద్ధివినాయక ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మరోవైపు మయే మస్క్ తన 77వ పుట్టినరోజును భారత్‌లో సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ముంబైలో ఘనంగా పార్టీ అరేంజ్ చేశారు. ఈపార్టీకి 40నుంచి 50మంది హాజరైనట్లు ముంబై మీడియా తెలిపింది. ఇక తన బర్త్‌డే సందర్భంగా మయే మస్క్ ప్రముఖ డిజైనర్ సబ్యసాచి రూపొందించిన దుస్తుల్లో మెరిసిపోయారు. ప్రస్తుతం భారత్‌లో ఉన్న తల్లికి టెక్ టైకూన్ మస్క్ ప్రైజింగ్ గిఫ్ట్ పంపారు. అందమైన పూలను తన తల్లికి బర్త్‌డే కానుకగా అందించారు. ఈ విషయాన్ని మయే మస్క్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.



# తదుపరి పోప్ ఎవరు?

**వాటికన్‌సిటీ, ఏప్రిల్ 21:** పీపుల్స్ పోప్‌గా ప్రసిద్ధిగాంచిన ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం కన్నుమూశారు. ఈ విషయాన్ని కార్డినల్ కెవిన్ ఫారెల్ వాటికన్ టెలిగ్రామ్ ఛానెల్‌లో ప్రకటించారు. దీంతో తదుపరి పోప్ ఎవరన్న అంశంపై చర్చ మొదలైంది. 2025 జనవరిలో జరిగిన సమావేశంలో ఇందుకు సంబంధించిన నిబంధనలను నిర్ణయించారు. కేవలం 80 లోపు వయసు ఉన్న కార్డినల్స్ మాత్రమే పోప్ ఎంపిక రహస్య ఓటింగ్‌లో పాల్గొననున్నారు. దీంతో మొత్తం 252 కార్డినల్స్‌లో 138 మందికి మాత్రమే ఓటింగ్‌లో పాల్గొనే అర్హత ఉంది. దీనికి సంబంధించిన ఓటింగ్ సిస్టీన్ ఛాపెల్‌లో నిర్వహించనున్నారు. ఇది పూర్తిగా రహస్య విధానంలో జరుగుతోంది. ఓటింగ్‌లో పాల్గొనే ప్రతి కార్డినల్ ఓటింగ్ సమయంలో చర్చించిన అంశాలను రహస్యంగా ఉంచుతానని ప్రమాణం చేయాల్సి ఉంటుంది. దీనిని ఉల్లంఘిస్తే బహిష్కరణ వేటు పడుతుంది. రోజువారీ నాలుగు రౌండ్ల చొప్పున ఎవరైనా ఒక అభ్యర్థికి మూడింట రెండొంతుల మెజారిటీ లభించే వరకు ఓటింగ్ జరుగుతుంది. ఈ ఎన్నికల ప్రక్రియకు మొత్తం 15 నుంచి 20 రోజుల సమయం పట్టొచ్చు. కాకపోతే పోప్ జాన్‌పాల్-2 ఈ విధానంలో స్వల్పమార్పు చేసినట్లు చెబుతారు. తొలిరోజు ఎన్నికలో మాత్రమే మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. అదే 10-12 రోజుల వరకు మెజారిటీ నెం బరును ఎవరూసాధించలేకపోతే ఆ తర్వాత సాధారణ మెజారిటీ వచ్చిన వారు పోప్ వారసుడిగా ఎన్నికవుతారు. ఇక్కడొక ఆసక్తికర అంశం ఉంది. నిర్వహించిన ఎన్నికల్లో ఎవరూ విజయం సాధించకపోతే బ్యాలెట్ పత్రాలను నల్లటి పొగను విడుదల చేసే ప్రత్యేక రసాయనాలతో కాల్చేస్తారు. అదే కనుక తెల్లటి పొగవెలువడితే పోప్ ఎన్నికైనట్లు సంకేతం. ఇదంతా సిస్టీన్ ఛాపెల్‌లో జరుగుతుంది. ఫ్రాన్సిస్ వారసత్వం కోసం పోటీ పడుతున్న వారిలో వాటికన్ సిటీ విదేశాంగ మంత్రి కార్డినల్ పీట్రోపారోలిన్, ఐరోపా బిషప్స్ కాన్ఫరెన్స్ మాజీఅధ్యక్షుడు పీటర్ ఎర్డో, కార్డినల్ పీటర్ టురుక్సన్ (ఘనా), కార్డినల్ టూయాస్ టాగ్లే, కార్డినల్‌మాట్టో జూప్పీ, కార్డినల్ రేమాండ్ లియోబుర్కె పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

# కాల్పుల విరమణకు కట్టుబడిలేని రష్యా

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, ఏప్రిల్ 21:** ఈస్టర్ సందర్భంగా తాత్కాలిక కాల్పుల విరమణ పాటిస్తామని రష్యా ప్రకటించిందే కానీ ఆ మాటకు కట్టుబడి లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. ఈస్టర్ కాల్పుల విరమణను గౌరవిస్తున్నట్లు తప్పుడు వైఖరిని రష్యా ప్రదర్శిస్తోందని విమర్శించారు. రష్యా ఎప్పటిలాగే తమపై దాడులు కొనసాగిస్తోందని, పదుల కొద్ది డ్రోన్, బాంబు దాడులు చేసిందని తెలిపారు. మరోవైపు కీవ్ బలగాలు కూడా దాడులు చేశాయని రష్యా ఆక్రమిత ఉక్రెయిన్‌లోని అధికారులు ఆరోపించారు. తాత్కాలిక కాల్పుల విరమణను గౌరవిస్తున్నట్లు రష్యా సైన్యం చెబుతోంది. కానీ యుద్ధక్షేత్రంలో పైచేయి సాధించేందుకు, మా దేశానికి నష్టం కలిగించే ఏ అవకాశాన్నీ రష్యా వదులుకోవడం లేదు. 50కిపైగా బాంబు దాడులు, పదుల కొద్ది డ్రోన్ దాడులు చేసింది. ఈ ఉదయం 10 గంటల నుంచి దాడుల తీవ్రత మరింత పెరిగింది. అయితే రష్యా వైమానిక దాడులకు సంబంధించి సైరన్‌లు మోగకపోవడం కాస్త ఉపశమనం కలిగించే అంశం. పుతిన్‌కు తన సైన్యంపై పూర్తి నియంత్రణ లేదని, క్షేత్రస్థాయి పరిస్థితులు పరిశీలిస్తుంటే యుద్ధాన్ని ముగించే ఉద్దేశం ఆ దేశానికి లేదనేది స్పష్టమవుతోందని జెలెన్‌స్కీ ట్వీట్ చేశారు. కాల్పుల విరమణ షరతులకు పూర్తిగా కట్టుబడి ఉండాలని ఆయన రష్యాను డిమాండ్ చేశారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి 30రోజుల పాటు కాల్పుల విరమణను పొడిగించాలనే ప్రతిపాదనను పునరుద్ఘాటించారు. క్రిమియాపై రష్యా నియంత్రణను గుర్తించేందుకు తాము సిద్ధమేనని అమెరికా ప్రకటించిం. ఇదిలా ఉండగా రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంలో భాగంగా క్రిమియాపై రష్యా నియంత్రణను గుర్తించేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. ఈ శాంతి ప్రతిపాదన వల్ల రష్యాఉక్రెయిన్‌ల మధ్య తక్షణ కాల్పుల విరమణ అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రూపొందించిన ఫ్రేమ్‌వర్క్‌ను ఉక్రెయిన్ సహా ఐరోపా యంత్రాంగాలు పరిశీలించాయి. క్రిమియాపై రష్యా నియంత్రణ కొనసాగడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకూలంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు కష్టమైనా చర్చలకు సిద్ధంగా ఉన్నామని రష్యా ప్రకటించడం గమనార్హం.

# యుఎస్‌తో వాణిజ్య ఒప్పందంలో జాగ్రత్త: చైనా హెచ్చరిక



**బీజింగ్, ఏప్రిల్ 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల నుంచి బయటపడేందుకు అనేక దేశాలు అగ్రరాజ్యంతో బిజీబిజీగా చర్చలు జరుపుతున్నాయి. అయితే, టారిఫ్‌ల నుంచి ఉపశమనం కావాలంటే చైనాతో ఆర్థిక బంధాన్ని తెంచుకోవాలని తన మిత్ర దేశాలకు ట్రంప్ సర్కారు షరతు పెట్టినట్లు కథనాలు వస్తున్నాయి. ఈ వార్తలపై తాజాగా బీజింగ్ తీవ్రంగా స్పందించింది. తమ దేశ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మేరకు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

'చైనా ప్రజల ప్రయోజనాలకు నష్టం కలిగించేలా ఏ దేశమైనా అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంటే దాన్ని మేం తీవ్రంగా వ్యతిరేకిస్తాం. ఒకవేళ అలాంటి పరిస్థితి ఎదురైతే దాన్ని ఎన్నిటికీ అంగీకరించబోం. మా నుంచి ప్రతిస్పందన కూడా అదేస్థాయిలో ఉంటుంది. ఇతరుల ప్రయోజనాలను పణంగా పెట్టి తాత్కాలికంగా, స్వార్థపూరితంగా లాభం పొందాలనుకోవడం.. పులి చర్మంకోసం దాంతోనే డీల్ చేసుకోవడం లాంటిది. దీని వల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం చేకూరదు. స్వల్పకాలిక లాభాల కోసం వెళితే.. అది ఎప్పటికైనా మనకే హాని చేస్తుందన్న విషయాన్ని దేశాలు గుర్తుంచుకోవాలి. బుజ్జగింపులతో శాంతి స్థాపన జరగదు. రాజీ పడితే గౌరవం లభించదు' అని చైనా తమ ప్రకటనలో హెచ్చరించింది.

## నిర్ణీత సమయంలో వినతులు పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టరు ఎమ్ జాహ్నవి

**అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :**

ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన వినతులను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టరు ఎమ్ జహ్నావి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, పత్యేక డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న వినతులు గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని వినతులపై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన వినతులు నిర్ణిత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజన్, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి గడువులోపల చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, డి ఆర్ డి ఎ, ఐ సి డి ఎస్ మరియు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు శచి దేవి, కె అనంత లక్ష్మి, సరోజినీ, జిల్లా అటవీ శాఖ అధికారి లక్ష్మణ రావు ,జిల్లా సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్ వెంకటరమణ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేట్రేగిపోతున్న భూ కబ్జా దారులు

### కలెక్టరేట్ కు దండెత్తిన గ్రామస్తులు - కబ్జాదారులకు కొమ్ము కాస్తున్న అధికారులు

**అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొంతమంది భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. కబ్జాలు చేయడమే కాకుండా మహిళలను సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మాడుగుల నియోజకవర్గం, కె. కోటపాడు మండలంలో కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా పచ్చ నాయకులు రెచ్చిపోతున్నారు. మొన్న లంకవానిపాలెం లో భూ ఆక్రమణలు, నేడు కింతాడ పంచాయతీ లో జోగన్నపాలెం, గంగాభవాని పాలెం లో పచ్చ నాయకులు రెచ్చిపోవడంతో మహిళలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. గ్రామానికి చెందిన బండారు లక్ష్మి దంపతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి అధికారులకు ఫిర్యాదు చేసి మీడియా ముందు బోరున విలపించారు. వీరికి మద్దతుగా గ్రామం యావత్తు తరలిరావడం విశేషం. గ్రామంలో మాజీ సర్పంచ్ భర్త తమ భూములను కబ్జా చేయడమే కాకుండా అర్ధరాత్రుళ్లు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడని, తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని కన్నీటి పర్యంతం అయింది. తమ భూములను ఆక్రమిస్తానని బహిరంగంగా సవాల్ విసురుతున్న సదరు పచ్చ నాయకుని ఆగడాలపై విచారణ జరపాలని ఆమె అధికారులను కోరారు. గ్రామంలో ఎవరి భూములకు రక్షణ లేకుండా పోయిందని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా కబ్జాదారులకు కొమ్ము కాస్తున్న అధికారులను శిక్షించాలని, రెవెన్యూ రికార్డులు టాంపరింగ్ కు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేసారు. సుమారు 300 మంది గ్రామస్తులు సుమారు రెండు గంటల పాటు కలెక్టర్ కార్యాలయం వద్ద హల్ చల్ చేసారు. జిల్లా అధికారులు చర్యలు చేపట్టకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## హెలికాప్టర్ మ్యూజియంను సందర్శించిన వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :**

వి ఎం ఆర్ డి ఎ కి చెందిన డి డెక్ (మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ ప్రాంగణం), హెలికాప్టర్ మ్యూజియం లను వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ సోమవారం ఉదయం సందర్శించారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్న నేపథ్యంలో సోమవారం ఈ రెండు ప్రాజెక్టులు సందర్శించి పలు సూచనలు చేశారు. మిగిలిన పనులు ఏమైనా ఉంటే ఈ నెల 26 నాటికి అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రం లోనే అతిపెద్ద ప్రాజెక్టులు ముఖ్య మంత్రి చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభించటం ఎంతో ఆనందదాయకంగా ఉందని పేర్కొన్నారు. ఆయనతో పాటు వి ఎం ఆర్ డి ఎ జాయింట్ కమిషనర్ కె రమేశ్, కార్యదర్శి మురళీ కృష్ణ, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు, కార్యనిర్వహక ఇంజినీర్లు మధుసూదన్, రామరాజు, దుర్గాప్రసాద్, సుదీర్ గుత్తేదారు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైకోర్టు కీలక తీర్పును వెంటనే అమలు చేయాలి



**అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :**

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం వంగలి పెట్రోయూనివర్సటి భూసేకరణ లో గౌవర హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని వంగలి గ్రామానికి చేందిన నిర్వాసిత రైతులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం అద్వర్యం లో సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు అనంతరం వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న, రైతు జిల్లా కోశాధికారి గండనాయన్ బాబు తదితరులు మాట్లాడారు. వంగలి పెట్రో యూనివర్సటి భూసేకరణ లో వ్యవసాయ కూలీలకు కూడా పునరావాస చట్టం ప్రయో జనాలను పూర్తిస్థాయిలో అందించాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పిందని తెలిపారు. అనకాపల్లి జిల్లో పెట్రోలియం యూనివర్సిటీ భూసేకరణ కేసును విచారించిన జస్టిస్ రావు రఘునందన రావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావు డివిజన్ బెంచ్ ఈమేరకు కీలక తీర్పు నిచ్చిందిని తెలిపారు. నాలుగు వారాల్లో పూర్తి స్థాయిలో కూలీలకు పునరావాస ప్రయోజ నాలను ఇచ్చి తీరాలని స్పష్టం చేసిం దన్నారు. కేవలం పరిహారం ఇచ్చామని చెబితే సరిపోదని పునరావాస చట్టం కింద అందే ప్రతి ప్రయోజనం వ్యవసాయ కార్మికులకు కూడా ఇచ్చి తీరాలని' అని స్పష్టం చేసిందని అన్నారు. భూసేకరణ చట్టం-2013 లో నిర్దేశించిన నిబంధనల మేరకు పునావాసం, నిర్మాణం (ఆర్ఆర్ ప్యాకేజీ) అమలు చేయాలని దిశా నిర్దేశం, చేసిందని అన్నారు. ఇందుకు అవసరమైన ఉత్తర్వుల్ని నాలుగు వారాల్లోగా ప్రభుత్వం జారీ చేయాలని ఆదేశించిందని తెలిపారు. డిఫాం పట్టాలు లేకుండా భూమిని సాగు చేసుకునే వాళ్లకు పరిహారం ఇవ్వక పోయినా, 2013 భూసేకరణ చట్ట నిబంధనల ప్రకారం ఇతర పునరావాస ప్రయోజనాలను కల్పించాలని పేర్కొందని తెలిపారు. పెట్రోలియం యూనివర్సిటీ నిమిత్తం భూ సేకరణ చేస్తున్న ప్రాంతాల్లో డి ఫాం పట్టాలున్న అసైన్డులకు ఎకరాకు రూ.13 లక్షలను పరిహారంగా చెల్లించాలందని తెలిపారు. వీళ్లకు 2013 భూసేకరణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరిహారాలను వడ్డీతో సహా చెల్లించాలందని అన్నారు. సబ్బవరం మండలం వంగలిలో పెట్రోలియం యూనివర్సిటీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ) నిమిత్తం రాష్ట్రం 201.8 ఎకరాల భూమి కేటాయింపునకు 2016, 2017 సంవత్సరాల్లో ఆదేశాలిచ్చిందని. అందులో 20.88 ఎకరాల భూమి పై వివాదం ఏర్పడిందని తెలిపారు. యాజమాన్య హక్కుల కోసం గవరరామూనాయుడుతో సహా 73 మంది 2016 నుంచి 2022 ఏడాది వరకు పిటిషన్లు వేశారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని వాళ్ల తరఫు సీనియర్ అడ్వొకేట్ కేఎస్ మూర్తి, లాయర్లు జై భీమారావు, ఎస్వీఎస్ ఎస్ శివరాం వాదించారని అన్నారు. మార్కెట్ విలువ రూ.13 లక్షలు ఉండగా, కేవలం రూ.7 లక్షలు మాత్రమే ఇస్తున్నారన్నారని. భూమిని సాగు చేసే వాళ్లల్లో ఎక్కువ మంది వ్యవసాయ కూలీలేన్నారు. రాష్ట్రం తరఫున స్పెషల్ ప్లీడర్ సింగమనేని ప్రణతి ప్రతివాదన చేస్తూ,అసైనీలకు ఎకరాకు రూ.7 లక్షలు చొప్పున పరిహార చెల్లింపులు చేశామన్నారు. ఎకరాకు రూ.13 లక్షలను మార్కెట్ విలువ కింద చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. డీ ఫాం పట్టాలు లేని వారికి కూడా పరిహారం ఇచ్చినందున పునరావాసం చెల్లించక్లర్లేదన్నా.వాదనల తర్వాత హైకోర్టు వంగలి గ్రామంలో మార్కెట్ విలువను 2013లో ఎకరాకు రూ.7 లక్షలుగా ఉందని చెప్పింది. 2017లో రూ.8 లక్షలు, 2019లో ఎకరాకు రూ.8.5 లక్షలు, 2025 ఫిబ్రవరిలో ఎకరాకు రూ.18 లక్షలని గుర్తు చేసింది. కలెక్టర్, రాష్ట్ర స్థాయి అధికారుల మధ్య జరిగిన అధికారిక లావాదేవీల్లో ఎకరాకు రూ.13 లక్షలను పరిహారంగా నిర్ణయించారని తెలియజేసింది. కాబట్టి, అసైన్ లకు ఎకరాకు రూ.13 లక్షలను పరిహారం చెల్లించాలని ఆదేశించిందని అన్నారు. 2013 భూ సేకరణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరిహారాలను వడ్డీతో సహా చెల్లించాల్సిందేనని తీర్పు చెప్పిందని అన్నారు. భూమినే నమ్ముకున్న వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయిన వారికి పునరావాస ప్యాకేజీ ప్రయోజనాలు కల్పించాలందని తెలిపారు. ఈ మేరకు నాలుగు వారాల్లో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హైకోర్టు కీలక తీర్పు వెలువరించిందని తెలిపారు. అమలు చేయక పోతే కోర్టు దిక్కారణ నేరం క్రింద హైకోర్టును అశ్రమిస్తామని వారు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో గోర్రేల మేకల పెంపకం దార్లసంఘం రాష్ట్ర కార్యదర్శి గంటా శ్రీరాం, యర్రా సోంబాబు, గవర రాంబాబు, సుంకర పెదక్రిష్ణ, ఎ స్వామి నాయుడు, కంద అప్పారావు, యస్ తాతబాబు, సుంకరశివ లక్ష్మీ, యస్ రాములమ్మ, జట్టి వెంకటేశ్వరావు కంద ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేకదృష్టి కేంద్రీకరించాలి

### అర్జీలు పునరావృతం అయితే అధికారులే పూర్తి బాధ్యత వహించాలి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 402 విజ్ఞప్తులు - జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

(7వ పేజీ నుంచి తరువాయి)

కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి చీఫ్ సిటీ ప్లానింగ్ అధికారి ప్రభాకర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీదారుని దరఖాస్తు ముగింపు చేసే ముందు జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అధికారులతో సమీక్ష సమావేశం...**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా అర్జీలు ఎక్కువగా వస్తున్నట్లయితే ప్రత్యేక అధికారిని నియమించి అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పింఛన్ల పంపిణీ, అర్జీదారుల భూమి సమస్యలు పరిష్కరించడంలో క్రింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యం వహించినట్లయితే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్రోల్మెంట్ ఆఫ్ ఎంప్లాయిస్ ఇన్ హౌస్ హెూల్డ్ సర్వే పెండింగ్ వివరాలను సంబంధిత అధికారుల నుండి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్రోల్మెంట్ కానీ వారి వివరాలను వారం రోజులలోపు నమోదు అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా విజన్ డాక్యుమెంట్ ప్రగతిని సమీక్షించారు. జిల్లాలో వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరిష్కరించిన అర్జీదారుల వద్దకు వెళ్లి వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను సేకరించి మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ కలెక్షన్ రిపోర్ట్ నందు నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ అదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 402 వినతులు





అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 173 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 36, జీవీఎంసీ సంబంధించి 110 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 83 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.





## గిరిజనాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట..



(7వ పేజీ నుంచి తరువాయి)

శాఖపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖను ప్రక్షాళన చేస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. 6 ఐటిడి ఏ పరిధిలో రూ.6 కోట్ల తో స్మార్ట్ బజారు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీ ఎస్సీని ప్రకటించిందని ఎట్టి పరిస్థితిలో డి ఎస్సీ ని పూర్తి చేస్తామన్నారు. ఉపాధ్యాయ నియామకాల్లో గిరిజన నిరుద్యోగ యువతకు అన్యాయం జరగదని స్పష్టం చేసారు. 11 విద్యా సంస్థలను రూ.34 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. మిగిలి విద్యా సంస్థలోంల మౌలిక సదుపాయాలకు రూ.132 కోట్ల నిధులు అవసరం ఉంటుందన్నారు. గిరిజన విద్యార్థుల మరణాలు, ఆరోగ్యం, పౌష్టికాహారంపై ఐటిడి ఏ పి. ఓ తనిఖీ చేయాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.450 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నామన్నారు. రూ. 25 కోట్లతో 35 మల్టీ పర్పస్ సెంటర్లను నిర్మిస్తున్నామని చెప్పారు. ఆడ పిల్లల మాదిరిగా మగ పిల్లలు బయటకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.450 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నామన్నారు. రూ. 25 కోట్లతో 35 మల్టీ పర్పస్ సెంటర్లను నిర్మిస్తున్నామని చెప్పారు. ఆడ పిల్లల మాదిరిగా మగ పిల్లలు బయటకు వెళ్లినపుడు జాగ్రత్తగా ఉండాలని తలిదండ్రులు తగిన జాగ్రత్తలు చెప్పాలన్నారు. పలువురు సభ్యులు సూచనల మేరకు గిరిజనేతరులకు గిరిజన కులధృవీ కరణ పత్రాలు జారీ చేయకుండా జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాలు పి. ఎం. సూర్యఘర్ ఉచిత సోలార్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ రహదారి నిర్మాణంలో గ్రామీణ రహదారులు దెబ్బతినకుండా జాతీయ రహదారి అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అరకువ్యాలీలో రక్త నిధిని ఏర్పాటు చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పాడేరులో డ్రగ్ స్టోరు ఏర్పాటు చేస్తామన్నారు. అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజారాణి మాట్లాడుతూ ఎంపి లాడ్స్ నుండి 11 అంబులెన్సులు మంజూరు చేస్తామని ప్రకటించారు. అరకు ఏరియా ఆసుపత్రిలో ప్రిడియాట్రిషియన్లను నియమించాలన్నారు. మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, చోడవరం ఎం. ఎల్. ఎ. కె. ఎస్. ఎన్. ఎస్. రాజు మాట్లాడుతూ సబ్ ప్లాన్ మండలాల గిరిజనులకు ఐటిడి ఏ ఫలాలను అందించాలని కోరారు. పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ జి. ఓ నెం. 3కి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు. 1/70 చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని చెప్పారు. అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అక్రమ కట్టడాలు నిర్మూలించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సికిల్ సెల్ ఎనిమియా వంశపారపర్యంగా సంక్రమిస్తుందని సికిల్ సెల్ ఎనిమీయాపై గిరిజనులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ముందుగా ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో గర్భవతరులకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన మంత్రి చేతుల మీదగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం ఎల్సి కుంభా రవిబాబు, జిల్లా పరిషత్ అధ్యక్షరాలు జల్లిపల్లి సుభద్ర, అనకాపల్లి కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి ఎఫ్ ఓ పివి సందీప్ రెడ్డి, ఆర్టీసి చైర్మన్ దొన్నుదొర, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, వి. ఎస్. ప్రభాకరరావు, వివిద శాఖల జిల్లా అధికారులు, 11 మండలాల జెడ్పిటిసిలు, ఎంపిపిలు తాహశీల్దారులు, ఎంపిడి ఓలు పాల్గొన్నారు.

## 'ఉక్కు'లో ఆగని తొలగింపులు

(7వ పేజీ నుంచి తరువాయి)

వర్గాన్ని ఉక్కు యాజమాన్యం మోసం చేస్తుందని దీనిపై తాము పోరాటాలకు దిగుతామని కార్మిక నాయకులు తెలిపారు.

**కార్మికుల తొలగింపు సరికాదు**

కాంట్రాక్టు కార్మికులను మే 20 వరకు తొలగించబోమని ఉక్కు యాజమాన్యం ఆర్ఎల్సీ సమక్షంలో స్పష్టం చేసింది. కానీ ఇప్పుడు మరో 170 మందిని తొలగించడం సమంజసం కాదని ఇంటక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు అన్నారు. ఉక్కు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులపై యాజమాన్యం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. కార్మికుల తొలగింపు ప్రక్రియను నిలిపివేయకపోయినా, తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోకపోయినా తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా జాతీయ ప్రజాసంబంధాల దినోత్సవం

### నైతిక దృష్టితో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై దృష్టి

(7వ పేజీ నుంచి తరువాయి)

విశ్వసనీయమైన ఏఐ వ్యవస్థల నిర్మాణానికి మార్గమని ఆయన హితవు పలికారు. పీఆర్ఎస్ఐ విశాఖపట్నం శాఖ చైర్మన్ ఎం.కె.వి.ఎల్. నరసింహం మాట్లాడుతూ, భారతదేశం ప్రస్తుతం ప్రపంచ ఏఐ ప్రతిభలో 16 శాతం వాటా కలిగి ఉందని పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో భారతదేశం ఏఐ ఆవిష్కరణ మరియు వినియోగంలో ప్రపంచ నాయకత్వ స్థానాన్ని దక్కించుకోవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పీఆర్ఎస్ఐ సలహాదారు మరియు జాతీయ అవార్డు గ్రహీత కె. రామారావు మాట్లాడుతూ, నైతికతను పాటిస్తూ, నిబంధనల పరిధిలో ఉండేలా ఏఐ నిర్ణయాలను తీసుకునే దిశగా ప్రజా సంబంధాల నిపుణులు ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. ఏఐను సమాజం పట్ల నిష్పక్షపాతంగా మరియు బాధ్యతాయుతంగా ఎలా పరిచయం చేయాలో పీఆర్ నిపుణులు ఆవేశభరితంగా తీర్మానించాలన్నారు. శాఖ ఖజానాదారు ఎన్.వి. నరసింహం జాతీయ పీఆర్ డే ప్రాముఖ్యతను వివరించారు. పీఆర్ఎస్ఐ చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా తెలియజేశారు. ఈ సందర్భంగా నృత్య భారతి డాన్స్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నాట్యం అందరినీ ఆకట్టుకుంది. పీఆర్ డే సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి పీఆర్ఎస్ఐ జీవిత కాల సభ్యులు, వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల పీఆర్ అధికారులు, కమ్యూనికేషన్ నిపుణులు హాజరై ఈ వేడుకను మరింత చైతన్యవంతంగా, ప్రాముఖ్యతతో నింపారు.

## 9వ రోజు శ్రీరామరక్ష రథయాత్ర





**అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :**

విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించిన శ్రీరామరక్ష రథయాత్ర అచ్చుతాపురం మండలంలో 9వ రోజు వెదురువాడ, గొర్ల ధర్మవరం, వెంకటాపురం, లంక ధర్మవరం, దెబ్బపాలెం ఎస్ఈజెడ్ కాలనీ లలో ఆనందోత్సాహాలతో శ్రీరామరక్ష రథాన్ని హారతులు ఇచ్చి గ్రామాల్లోకి కోలాటాలతో భజనలతో ఆహ్వానించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పీలా రమా కుమారి పర్యవేక్షణలో జరిగింది. ఎవరికి ఏ ఇబ్బంది కరగకుండా వాలంటీర్లు పనిచేశారు. రాజాన సన్యాసినాయుడు, బయలు పూడి శ్రీరామదాసు,చేకూరి శ్రీనివాసరాజు, కొల్లి అప్పారావు, ఈశ్వరరావు, సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.






## హెలికాప్టర్ మ్యూజియంను సందర్శించిన వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్

వివరాలు 6లో..

# 'ఉక్కు'లో ఆగని తొలగింపులు

- తాజాగా మరో 170 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తూ జాబితా విడుదల
- స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం మాట తప్పిందంటూ కార్మిక సంఘాల నాయకుల ఆగ్రహం
- కుటుంబాలతో రోడ్డున పడ్డామని కార్మికుల ఆవేదన



**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :**
విశాఖ ఉక్కు కర్మాగారంలో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా మరో 170 మందిని ఉక్కు యాజమాన్యం తొలగించింది. స్టీల్‌ప్లాంటులో మార్చి 31న 1,503 మంది కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం తొలగించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆదివారం మరో 170 మందిని తొలగించినట్టు జాబితాను విడుదల చేసింది. కాగా కాంట్రాక్టు కార్మికులను తొలగించరాదని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని కార్మిక సంఘ నాయకులు ప్రకటించారు. ఈ క్రమంలో 15వ తేదీ రాత్రి ఆర్ఎల్‌సీ సమక్షంలో ఉక్కు యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య జరిగిన చర్చల్లో... తాము సమస్యను ప్రభుత్వ పెద్దలను కలిసి వివరిస్తామని కార్మిక సంఘాల నాయకులు పేర్కొనగా, మే 20 వరకు తాము కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ప్రక్రియను నిలిపివేస్తామని ప్లాంట్ యాజమాన్యం పేర్కొంది. అయినప్పటికీ ప్లాంట్ యాజమాన్యం తాజాగా 170 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించింది ఆర్ఎల్‌సీ సమక్షంలో జరిగిన చర్చల్లో కార్మికులను తొలగించబోమని చెప్పిన యాజమాన్యం ఇప్పుడు తొలగింపు చర్యలకు పాల్పడడం దారుణమని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్టీల్‌ప్లాంటులోని పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులు శనివారం బీ-షిఫ్ట్ (మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకు), సీ-షిఫ్ట్ (రాత్రి 10 నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు)కు వచ్చిన 170 మంది కాంట్రాక్టు కార్మికులకు ఆదివారం ఉదయం ఆయా కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు ఫోన్ చేసి ఇకపై మీరు విధులకు రానవసరం లేదని, మీ గేటు పాసులను యాజమాన్యం రద్దు చేసిందని చెప్పడంతో వారు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మే 20 వరకు ఎటువంటి తొలగింపులు చేపట్టబోమని చెప్పిన ఉక్కు యాజమాన్యం నాలుగు రోజుల వ్యవధిలోనే మాట తప్పడం దారుణమని కార్మిక నాయకులు మండిపడుతున్నారు. ఉన్నపలంగా తమను విధుల నుంచి తొలగించడంతో తాము కుటుంబాలతో సహా రోడ్డున పడ్డామని పలువురు కార్మికులు వాపోతున్నారు. కార్మిక

తరువాయి 6లో..

# కొండెక్కిన బంగారం

### ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి బంగారం ధరలు
### ఇన్వెస్టర్లు లో ఆనందం... కొనుగోలుదారులకు షాక్



**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :**
ప్రపంచ మార్కెట్ల ప్రకారం చూస్తే ప్రస్తుతం పసిడికి మంచి రోజులు వచ్చినట్టుగా అనిపిస్తుంది. ఎందుకంటే వీటి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 21న స్పాట్ గోల్డ్ ధర ఒక్కసారిగా 1.7% ఎగబాకి ఔన్స్‌కి %వి%3,383.87 స్థాయికి చేరుకుంది. దీనికి ముందు సెషన్‌లో %వి%3,384 ఆల్‌టైమ్ గరిష్ట స్థాయిని తాకింది. పసిడి ధరలు పెరిగిన నేపథ్యంలో దీనిపై పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కానీ పసిడిని కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి మాత్రం ఈ రేట్లు షాక్ ఇస్తున్నాయి.

**ఇండియాపై ప్రభావం**

ఈ బంగారం పెరుగుదల ప్రభావం భారతదేశం మీద కూడా పడింది. ఈ క్రమంలో ఏప్రిల్ 21న సోమవారం రోజు భారతదేశంలో బంగారం ధరలు కూడా పుంజుకున్నాయి. గుడ్‌రిటర్న్స్ డేటా ప్రకారం, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఇప్పుడు రూ.9,8350కి చేరుకుంది. ఇంకా ఇలానే వృద్ధి కొనసాగితే బంగారం కొనాలనుకున్నవాళ్లు ఇంకొంత ఆలస్యం చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు ఈ ధరలు ఈ వారంలో లక్ష రూపాయల స్థాయికి చేరుకునే ఛాన్స్ ఉందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

**పసిడి ధరలు ఎందుకు పెరుగుతున్నాయ్**

అమెరికా డాలర్ బలహీనపడడం, డొనాల్డ్ ట్రంప్ సుంకాల నిర్ణయం, ఫెడరల్ రిజర్వ్‌తో వివాదం సహా పలు అంశాలు ఈ ధరల పెరుగుదలకు కారణమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా 10 శాతం సుంకాలను విధించగా, చైనాపై 145 శాతం వరకు సుంకాలు విధించారు. దీనిపై స్పందించిన చైనా కూడా అమెరికా వస్తువులపై 125 శాతం సుంకాలను ప్రకటించింది. ఈ క్రమంలో తాము రాజీ పడేది లేదని చైనా అంటోంది.

**చైనాతో చర్చలు**

ట్రంప్ గత వారం చైనాతో సుంకాలపై చర్చలు జరుగుతున్నాయని, రెండు దేశాలు వాణిజ్య యుద్ధాన్ని ముగించే ఒప్పందం కుదుర్చుకోగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. మేము చైనాతో మాట్లాడుతున్నాం. వారు చాలాసార్లు సంప్రదించారని ఆయన అన్నారు. కానీ ఈ చర్చలు ఎప్పుడు కొలిక్కి వస్తాయి. ఎప్పుడు పసిడి ధరలు తగ్గుతాయని మరికొంత మంది పసిడి కొనుగోలు చేయాలని చూస్తున్న వారు అడుగుతున్నారు. ఇప్పటికే చైనా కూడా అమెరికాపై ప్రపంచ వాణిజ్య సంస్థకు ఫిర్యాదు చేయగా, తర్వాత ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ..
# అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**అర్జీలు పునరావృతం అయితే అధికారులే పూర్తి బాధ్యత వహించాలి.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 402 విజ్ఞప్తులు - జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీల పరిష్కారానికి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం

తరువాయి 6లో..



## గిరిజనాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం
# పెద్ద పీట..

- గిరిజన సంక్షేమ శాఖను ప్రక్షాళన చేస్తాం
- డి ఎస్సీ ఎట్టి పరిస్థితుల్లో ఆగదు
- 6 ఐటిడిఏ లలో రూ.6 కోట్లతో స్మార్ట్ బజార్లు
- జిల్లా ఇంచార్జి మంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**పాడేరు,ఏప్రిల్21,ప్రభాతవార్త:**
గిరిజనాభివృద్ధికి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి ,రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేసారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటిడి ఏ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఐటిడిఏ 74వ పాలక వర్గ సమావేశానికి మంత్రి సంధ్యారాణి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.
వైద్య ఆరోగ్యశాఖ, విద్య, గిరిజన సంక్షేమ

తరువాయి 6లో..






## పేట్రేగిపోతున్న
# భూ కబ్జాదారులు

**కలెక్టరేట్ కు దండెత్తిన గ్రామస్తులు - కబ్జాదారులకు కొమ్ము కాస్తున్న అధికారులు**

తరువాయి 6లో..

## ముమ్మరంగా
## డ్రోన్ కెమెరాల ద్వారా
# పరిశీలన

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఎస్. రాయవరం సర్కిల్ పరిధిలో సోమవారం నేరాల అదుపులో భాగంగా మండలంలోని వమ్మ వరం- గెడ్డ పాలెం పరిధిలో డ్రోన్ కెమెరాల ద్వారా సర్వ లెన్స్ నిఘా ను సిఐ ఎల్. రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై విభీషణరావు నిర్వహించారు.



## నిర్ణీత సమయంలో
# వినతులు పరిష్కరించాలి

**జాయింట్ కలెక్టరు ఎమ్ జాహ్నవి**



వివరాలు 6లో..

# ఘనంగా జాతీయ ప్రజాసంబంధాల దినోత్సవం

### నైతిక దృష్టితో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై దృష్టి

**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :**
ప్రజా సంబంధాల సమితి (పీఆర్ఎస్ఐ), విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రజాసంబంధాల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ నిపుణులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల ప్రజా సంబంధాల అధికారులు, కమ్యూనికేషన్ రంగానికి చెందిన నిపుణులు పాల్గొని, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ యుగంలో ప్రజా సంబంధాల పాత్రపై చర్చించారు. ఈ కార్యక్రమానికి మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ మరియు ప్రముఖ ఉపన్యాసకులు వీవీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, "2025 పీఆర్ డే" థీమ్ అయిన "సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడం %-% ప్రజా సంబంధాల పాత్ర" అనే అంశంపై స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ఏఐను సమాజానికి మేలు చేకూరేలా, ప్రమాదాలను తగ్గించేలా వినియోగించడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. నైతికత, పారదర్శకత, న్యాయసూత్రాలు, బాధ్యత అనే మూల్యాలను పాటించడమే

తరువాయి 6లో..



## బలమైన ఆహారంతో తల్లిబిడ్డ ఆరోగ్యం మెరుగుపడుతుంది...




**పద్మనాభం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**
ప్రతి మహిళ గర్భం దాల్చినప్పటి నుండి బలమైన ఆహారం తీసుకుంటే తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని రేవిడి ప్రాధమిక అరోగ్య కేంద్ర వైద్యాధికారిణి మణికుమారి అన్నారు.ఐ.సి.డి.ఎస్.ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పౌష్టికాహారంపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అమె అన్నారు. అలాగే సూపరింటెండెంట్ జయ ఉమ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అంగనవాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న ప్రతి పదార్ధంను వినియోగించుకోవాలని ఆమె గర్భిణీలకు, తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా ఐదుగురు గర్బిణీలకు సీమంతాలు,పిల్లలకు అన్నప్రాసనం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ పి.రమణ,ఎపిఎం సాయిరమేష్, సూపరవైజర్లు రాజ్యలక్ష్మి, అనిత పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు బకాయి పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలి....

### సిఐటీయూ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల నిరసన






**భీమునిపట్నం ఏప్రిల్ 21 ప్రభాత వార్త**
ఉపాధికూలీలకు బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో సోమవారం భీమిలి మండలంలో రేఖ వాణి పాలెం మూలకుద్దు గ్రామంలో ఉపాధి హామీ కూలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జీవిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డా" బి.గంగారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనిని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని, కేంద్ర బడ్జెట్ నుండి 1లక్ష 25 వేల కోట్ల రూపాయల నుండి 65 వేల కోట్లకు రూపాయలకు 2014 నుండి 2024 మధ్యకాలంలో మోడీ ప్రభుత్వం తగ్గించి వేసిందని ఆయన తెలిపారు. పని చేసిన 15రోజుల్లో పేమెంట్ ఇవ్వాలని చట్టం అమలులో ఉన్నప్పటికీ ఆ విధంగా ఎక్కడ జరగలేదని, ఏడాదికి కుటుంబానికి 200 రోజులు పనిదినాలు కల్పించాలని, రోజుకు 700 కనీస వేతనం చెల్లించాలని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ఉపాధి హామీ కూలీల కుటుంబానికి వడ్డీ లేని రుణాలు కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇంకా గ్రామాల్లో అనేకమంది పని చేయటానికి సిద్ధంగా ఉన్నప్పటికీ వారికి జాబ్ కార్డులు లేవనీ, వారికి కూడా వెంటనే ప్రభుత్వం జాబ్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సిఐటియు నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని, మంచినీరు సదుపాయం కల్పించాలని, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని, బకాయిపడ్డ వేతనాలు తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా భీమిలి జోన్ కార్యదర్శి కే.నాగరాణి, ఎస్.గున్న , ఉమా, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీ నేరవేర్చాం

### జీవీఎంసీ 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్

**గాజువాక,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:**



జీవీఎంసీ ఎన్నికల్లో వార్డ్ ప్రజలకు ఇచ్చినహామీలన్నీ అమలుచేశామని జీవీఎంసీ 59వ వార్డ్ కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్ తెలిపారు. సోమవారం వార్డులోని హనుమాన్ నగర్ కొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డ్ కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్ పాల్గొని మాట్లాడుతూ స్థానికుల అవసరార్థం సుమారు రూ. 19.48 లక్షలు తో శంకుస్థాపన పుర్రె పూర్ణశ్రీ సురేష్ యాదవ్ చేతులు మీదుగా చేయడం జరిగిందని అన్నారు. వార్డ్ అభివృద్ధికి పాటుపడుతున్న కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్ కు వార్డ్ ప్రజలు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీ ఎన్ టీ యూ సి అధ్యక్షులు నక్క లక్ష్మణ్, నాయకులు పూడి భాస్కర్, పొట్నూరి లక్ష్మి, ఆర్ పి లక్ష్మి, బీజేపీ మండల అధ్యక్షులు రామకృష్ణ,హనుమాన్ నగర్ గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టం పేద ముస్లింలకు వరం



**గాజువాక,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:**
వక్ఫ్ సవరణ చట్టంపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఈ వక్ఫ్ అంటే ఏమిటి?అని విషయాన్ని తెలియజేసే కరపత్రాలను,గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె ఎన్ ఆర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వక్ఫ్ సవరణలపై ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం సహా వక్ఫ్ చట్ట సవరణలపై ముస్లిం సామాజిక వర్గాలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వక్ఫ్ భూముల ప్రయోజనాలు పేద ముస్లింలకు అందాలనే సవరణలు తీసుకువచ్చారని దీనిని రాజకీయం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ నీరుకొండ మెడికల్ కాలేజీలో విద్యార్థుల నిరసన సెగ...

### సైకో డిన్ న్ని అరెస్టు చేయాలని డిమాండ్...



**తగరపువలస ఏప్రిల్ 21 ప్రభాత వార్త :**
స్థానిక అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాల ఇటీవల మెడికల్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో సైకోలా ప్రవర్తించిన డిన్ ను అరెస్టు చేయాలంటూ అనిల్ నీరుకొండ విద్యార్థి విద్యార్థునులు దాదాపు పది గంటలు నిలబడి ఆహారం లేకుండా నిరసన తెలియజేశారు. ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థి శ్రీరామ్ దత్త ప్రణీత్ మనస్థాపంతో కళాశాల మేడ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకునేలా ప్రవర్తించిన తీరును తప్పుపడుతూ విద్యార్థులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులు నినాదాలు చేస్తూ ఈ మెడికల్ కళాశాలలో అనేక దారుణాలు జరుగుతున్నాయని, తక్షణమే సిఐడి దర్యాప్తు చేయించాలని, తమ ఆక్రోదనను వ్యక్తం చేస్తూ జాతీయ రహదారి నిర్బంధం చేసే ప్రయత్నం చేశారు. పోలీసుల జోక్యంతో విద్యార్థులు వెను తిరిగారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

### ఏసుక్రీస్తు పునరుత్థాన జాగరణలు

### ఇమ్మాన్యుయెల్ లుదారిన్ చర్చ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

### ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



క్రైస్తవులు ఉత్సాహంగా నిర్వహించే పాస్కా(ఈస్టర్) ఉత్సవాన్ని ఎంవీపీ సెక్టార్ 2లో ఉన్న ఇమ్మాన్యుయెల్ లుదారిన్ చర్చ్ పాస్టర్ రెవ. ఇసుకపాటి శ్యామ్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే మరుసటి రోజు అంటే శనివారం అర్ధ రాత్రి 12 గంటల తర్వాత ఏసుక్రీస్తు సమాధి నుంచి బయటకు వస్తారని క్రైస్తవులు నమ్మకం అని ఇమ్మాన్యుయెల్ లుదారిన్ చర్చ్ పాస్టర్ రెవ. ఇసుకపాటి శ్యామ్ కుమార్ అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఇమ్మాన్యుయెల్ లుదారిన్ చర్చ్ పాస్టర్ రెవ. ఇసుకపాటి శ్యామ్ కుమార్ నేతృత్వంలో జాగరణ, దివ్యపూజా బలులు, ప్రార్థనలు నిర్వహించారు. ఏఈఎల్సి సంస్థకు కూడా మంచి రోజులు రాబోతున్నాయని, తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సంస్థ పూర్వవైభవం సంతరించుకునేలా పనిచేస్తున్నానన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క సభ్యుడు సహకరించాలన్నారు.

## అన్నమయ్య బృందానికి సత్కారం



**విశాఖపట్నం: ఏప్రిల్ 21 ప్రభాతవార్త**
శ్రీవారికి స్వరార్చన భక్తి సంగీత విభావరి ఆధ్వర్యంలో అన్నమయ్య బృందాన్ని ఘనంగా సత్కరించారు. శ్రీకాకుళం అరసవల్లిలో శ్రీ సూర్యనారాయణ స్వామివారి దేవస్థానము నందు అనివెట్టి కళ్యాణ మండపంలో జరిగిన ఓ కార్యక్రమంలో అన్నమయ్య బృందం విశాఖకు చెందిన దయా హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ వి ఆర్ ఆర్ పద్మజ, శ్రీవారికి స్వరార్చన ప్రతినిధి సింహాద్రి శ్రీనివాస్, శృతిలయ మ్యూజిక్ అకాడమీ (హైదరాబాద్) డాక్టర్ %ఖ%.స్వరూప రెడ్డిలను సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మజ మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనలు ఆలపించడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నారని వ్యాఖ్యానించారు.

## భీమిలి బాలికల రెసిడెన్సి స్కూల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




**భీమునిపట్నం ఏప్రిల్ 21 ప్రభాతవార్త**
భీమునిపట్నం యువ భారత్ మరియు వివేకానంద రీడింగ్ రూమ్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం భీమిలి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థినులకు నిర్వహించిన ఆరోగ్యం - మన ఆవశ్యకత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు యువ భారత్ భీమిలి శాఖ ప్రతినిధుల ద్వారా బహుమతులు అందించారు. ఇంగ్లీష్ మీడియంలో ప్రధమబహుమతి వై. హర్షిణీ, ద్వితీయ బహుమతి బి. భాగ్యశ్రీ , తృతీయ బహుమతి డి. యశశ్విణి తెలుగు మీడియంలో ప్రధమ బహుమతి పి. వర్షిణి, ద్వితీయ బహుమతి పైల. మానస, తృతీయబహుమతి యన్. సరోజా లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయప్రకాష్, నిర్వాహకులు జరజాపు.సురేష్ కుమార్, చేట్ల. గురుమూర్తి రెడ్డి, సంకురుభుక్త.జోగారావు మరియు విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ ప్యూర్ ప్రారంభం



**విశాఖపట్నం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**
భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన ప్యూర్ శ్రీ సాయి లక్ష్మీ ఈ బైక్స్ ను ప్రారంభించినట్లు వెల్లడించింది. భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి తోడ్పడుతుందని ప్యూర్ సహ వ్యవస్థాపకుడు రోహిత్ వదేరా అన్నారు. అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా స్వచ్ఛ రవాణా ఉత్పత్తులను అందించాలనే ప్యూర్ నిబద్ధతను బలోపేతం చేస్తుందన్నారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా రూ. 5000 విలువైన ఉపకరణాలు ఉచితంగా, వారంటీ పొడిగింపు పై 50% రాయితీ అందిస్తున్నామన్నారు. అత్యాధునిక ఎలక్ట్రిక్ రవాణా ఇంధన నిల్వ ఉత్పత్తులను విశాఖ జిల్లా, అనకాపల్లికి తీసుకురావడానికి తాము సంతోషిస్తున్నామన్నారు. ఇటీవల అనకాపల్లి లో కూడా షోరూం ప్రారంభించమన్నారు. ఆంధ్రప్రదేశ్ వెలుపల మా నెట్వర్క్ను విస్తరిస్తున్నందున, ఈ షోరూమ్ మా అధునాతన ఈవీ సాంకేతికత, క్లీన్ ఎనర్జీ ఆవిష్కరణలను కస్టమర్లు ప్రత్యక్షంగా తిలకించటానికి కీలకమైన టచ్పాయింట్గా ఉపయోగపడుతుందని చెప్పారు.

## ఎమ్మెస్సార్ ప్రసాద్కు మరో గౌరవం

### విశాఖలో విలక్షణ అవార్డు అందుకున్న వి డిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్




**విశాఖపట్నం: ఏప్రిల్ 21 ప్రభాతవార్త**
ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో రెండు దశాబ్దాలకు పైగా తనదైన ముద్ర వేసిన వి డిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్ ఎమ్మెస్సార్ ప్రసాద్కు మరో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. సోమవారం రాత్రి విశాఖపట్నంలో అన్నమాచార్యుని జయంతిని పురస్కరించుకొని జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకులు వి. ప్రభాకర్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ నేతృత్వంలో ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ చాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్. రాజు, ఎమ్మెస్సార్ ప్రసాద్కు అవార్డును ప్రదానం చేశారు.ఇటీవలే విజయవాడలో 'సామాజిక స్పృహ - చైతన్యం' అంశంతో ఉగాది పురస్కారం అందుకున్న ప్రసాద్, తక్కువ కాలంలోనే మరోసారి అవార్డు అందుకోవడం పట్ల ఆయన సహచరులు, మీడియా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెస్సార్ ప్రసాద్, "1998లో సింహాచలం నుంచి నా జర్నలిజం ప్రయాణం ప్రారంభమైందని ఈరోజు వరకూ దివ్య ఆశీస్సులతో ముందుకు సాగుతోందన్నారు. తనకు ఎన్నో అవార్డులు లభించినప్పటికీ, ప్రతిసారీ గుర్తించి గౌరవిస్తున్న ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.మీడియా రంగంలో ఆయనకున్న పట్టుదల, నిబద్ధత ప్రతి జర్నలిస్టుకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు విశేషంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమం సీనియర్ పాత్రికేయులు నేమని హేమసుందర్, పిళ్ళా విజయ్ కుమార్, పూడి శ్రీనివాస్,ఈరోతి ఇశ్వర్ రావు, విశాఖటూడే మహేష్,వి5 రామకృష్ణ,శ్రీలత,మధురవాడ సంతోష్,సూరిబాబు,మదన్,శ్యాం,వంకాయల ప్రభాకర్, చెరుకూరి శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేసారు.

## జిల్లా ఎస్పీని కలిసిన పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు



అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు సోమవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ని మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలోని పోలీస్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ వినతి పత్రంలోని అంశాలను గమనించి, వాటిపై త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పోలీస్ అధికారుల సంక్షేమం పట్ల పూర్తి నిబద్ధతతో ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు అప్పలనాయుడు, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం సభ్యులు ఎస్సై శేషగిరిరావు, మహిళా హెడ్ కానిస్టేబుల్ లలిత, జిల్లా కమిటీ సభ్యులు మొహిద్దీన్, అచ్యుతు, శేషాద్రి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ



అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి తన నిబద్ధతను చాటుతూ, అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖకు చెందిన 13 మంది అమరుల పిల్లలకు వివిధ శాఖలలో కారుణ్య నియామకాలు పొందారు. ఇంకా నలుగురి నియామకాల ప్రక్రియ త్వరలో పూర్తి కాబోతోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అమరుల కుటుంబాలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక, సంక్షేమ ప్రయోజనాలపై సమగ్రంగా చర్చించి, సంబంధిత అంశాలపై జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) గారికి తగిన సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. కారుణ్య నియామకాల ద్వారా విధుల్లో చేరిన ఉద్యోగులకు జిల్లా పోలీస్ శాఖ తరపున ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా, విధి పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏవో ఎ.రాజ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణ రావు, మినిస్టీరియల్ సిబ్బంది మరియు జిల్లా పోలీస్ సంక్షేమ విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీని అమలు చేసిన కూటమి ప్రభుత్వం



అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విజయవంతంగా నడుస్తున్న కూటమి ప్రభుత్వం మరో ఎన్నికల హామీ అమల్లో భాగంగా నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు కానుకగా మెగా డీఎస్సీ ప్రకటన విడుదల అయ్యిందని శాసనమండలి మాజీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పేర్కొన్నారు. దైవభక్త ముఖ్యమంత్రి 75 వ జన్మదిన వేడుకల ను పురస్కరించుకొని ఈ మెగా డీఎస్సీ శుభవార్త విడుదలయ్యిందని, రాష్ట్రంలో డీఎస్సీ అనే పారదర్శక ఉపాధ్యాయ నియామక వ్యవస్థను తీసుకువచ్చి, లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు. అలాగే ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కాపాడే విధంగా కౌన్సిలింగ్ వ్యవస్థను తీసుకువచ్చి, పక్కాగా అమలు చరిత్ర కూడా చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కౌన్సిలింగ్ వ్యవస్థను పూర్తిగా తూట్లు పొడిచి లక్షలాది రూపాయలను దండుకున్న నీచ చరిత్రను ఒకసారి అందరూ మననం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన 117 జీవో తో రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నం అయ్యిందని లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విడిచిపెట్టి ప్రైవేట్ కాన్వెంట్ కి వెళ్ళిపోయారని నాగ జగదీష్ ఆరోపించారు. ఐదుకు గత ఏడాది గణనీయంగా తగ్గిన విద్యార్థుల నమోదులే ప్రత్యక్ష సాక్ష్యాలన్నారు. గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ ప్రకటన కూడా విడుదల చేయకుండానే పిల్లలు లేకుండా చేసి, స్కూళ్ళను మూసివేసి, తరగతులను విలీనం చేసి ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉందని చూపించారన్నారని అన్నారు. వాటన్నిటినీ సరి చేయడానికే యువ నేత నారా లోకేష్ విద్యాశాఖను ప్రత్యేక శ్రద్ధతో తీసుకుని ఒక ఛాలెంజ్ గా నిర్వహిస్తున్నారన్నారని అన్నారు. విద్యాశాఖ ను పూర్తిగా ప్రక్షాళన చేసి విద్యార్థుల నమోదులు పెంచడానికి, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయ నియామకాలు జరిగేలా ఆయన గత కొంతకాలంగా శ్రమిస్తున్నారన్నారని, ఎట్టకేలకు సమస్యలన్నీ పరిష్కరించి, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే రాష్ట్రంలో నూతన విద్యా విధానం తో పాఠశాలలను అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. పై స్థాయిలో ఉన్న అన్ని ఉపాధ్యాయ ఖాళీలకు పదోన్నతులు కల్పించి, ప్రస్తుతం ఉన్న, కొత్తగా ఏర్పడిన ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీ అయ్యేవిధంగా ప్రకటన విడుదల చేశారన్నారని నాగ జగదీష్ అన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, ఏటీఎల్ కమ్యూనిటీ డే



సబ్బవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

సబ్బవరం మండలంలో గల స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో, ఏటీఎల్ కమ్యూనిటీ డే ఉత్సవాలను పురస్కరించుకొని ఎటియల్ ఇంచార్జ్ టీ.రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక డా.బి.ఆర్ అంబేద్కర్ గురు కులం సబ్బవరంలో విద్యార్థులు వివిధ రకాలైన ప్రాజెక్ట్ నమూనాలను ప్రదర్శించారు, సమీపంలో ఉన్న స్కూల్స్ ప్రతిభా విద్యాలయం, జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు పాల్గొని నమూనాల్ని తిలకించారు, పొల్యూషన్ కంట్రోల్, యాప్ డిజైనింగ్, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, వర్టికల్ ఫార్మింగ్ మొదలైన థీమ్స్ మీద విద్యార్థులు నమూనాలను ప్రదర్శించారని ప్రిన్సిపాల్ ఎన్.రామకృష్ణ తెలియజేశారు. స్థానిక ఎంఈఓ ఎం జీ. రవీంద్ర పాల్గొని సమాజంలో ఉన్న ప్రాబ్లమ్స్ కు ఈ ల్యాబ్ ను ఉపయోగించుకొని సరైన సొల్యూషన్స్ కనుగొనాలని విద్యార్థులకు తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ చిరంజీవి, జె. తిరుపతిరావు, డాక్టర్ కే.కన్నమనాయుడు నమూనాలు ప్రదర్శించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదికలో 45 ఫిర్యాదులు స్వీకరణ

### సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశాలు



అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ వివాదాలు, మోసపూరిత వ్యవహారాలు తదితర అంశాలు ఉన్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే ఈ వేదికలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా హాజరై, ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే విచారణ చేపట్టి చట్టపరమైన పరిష్కారం అందించాలని సూచించారు. "ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిష్కరించడానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటాం," అని ఎస్పీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

## కార్యకర్తల ప్రయోజనమే- టీడీపీ ధ్యేయం



మాకవరపాలెం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి పనిచేస్తున్న కార్యకర్తలకు పూర్తి భరోసా పార్టీ ఇస్తుందని నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్, స్పీకర్ అయ్యన్న తనయుడు చింతకాయల రాజేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని తామరం టిడిపి నాయకులు ప్రభాకర్ రాజు నివాసంలో మండల టిడిపి అధ్యక్షులు అర్ వై పాత్రుడు అధ్యక్షతన మండల బూత్ కమిటీ సభ్యులకు టిడిపి నాయకులకు టిడిపి సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చింతకాయల రాజేష్ మాట్లాడుతూ తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని, ప్రభుత్వాన్ని రెండు కళ్ళుగా చూస్తారు అన్నారు. దీనిలో భాగంగానే తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టంచేసేందుకు కార్యకర్తలకు పార్టీ ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. దేశంలోనే ఒక ప్రాంతీయ పార్టీ కోటి సభ్యత్వాలు నమోదు చేసుకొని రికార్డ్ సృష్టించిందని అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో 262 బూతుల్లో 49,680 సభ్యత్వాలు నమోదు అయినట్లు రాజేష్ తెలిపారు. మాకవరపాలెం మండలంలో 59 బూతులకు గాను 10,532 సభ్యత్వాలు నమోదు అయినట్లు రాజేష్ తెలిపారు. టిడిపి బూత్ కన్వీనర్లు, నాయకులు పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకొని గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో సభ్యత కార్డు ప్రయోజనాన్ని తెలియజేయాలన్నారు. తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం పొందిన వ్యక్తి, ప్రమాదవశాత్తు మరణించిన బీమా వర్తిస్తుందన్నారు. సభ్యత్వం పొందిన వ్యక్తి యొక్క కుటుంబంలో తల్లి,తండ్రి కోల్పోయిన అనాథ పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలతో పాటు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. టిడిపి సభ్యత్వం పొందిన వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే, 24 గంటలు మించకుండా సంబంధిత ఎఫ్ఐఆర్ కాపీ తో పాటు పూర్తి సమాచారం పార్టీ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను ఆదుకోవడమే ధ్యేయంగా పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నట్లు రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బలరెడ్డి వెంకటరమణ(గోవింద) టిడిపి సీనియర్ నాయకులు కెల్లిపాలెం సర్పంచ్ అల్లు రాముదాయుడు మండల తెలుగు యువత అధ్యక్షులు పాశపు సురేష్, మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము, మండల టిడిపి ఉపాధ్యక్షులు కేలెలెడ్డి చిరంజీవి, మండల తెలుగు మహిళ రుత్తల రమణమ్మ, టిడిపి నాయకులు మళ్ల జైబాబు, పోతల రాంబాబు, యర్రంశెట్టి వెంకటరమణ, సిద్ద బత్తుల శ్రీను, దుబాసి గిరి,రుత్తల జోగిపాత్రుడు, రుత్తల వెంకటేశ్వరరావు (జమిందార్) కోసూరు శీను, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు, బూతు కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజన గ్రామం పశువులబందలో వైద్య సేవలు



వి.మాడుగుల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఆదివాసి గిరిజన గ్రామం పశువులబందలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వి.మాడుగుల మండలంలోని అవురు వాడ పంచాయతీ సొలమన్ను కొండ శిఖర పశువులబంద ఆదివాసి గిరిజన గ్రామంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపిహెచ్ఎస్) ఏ.మహేష్ ఆధ్వర్యంలో, ఏఎన్ఎం వి.ఖాను, ల్యాబ్ టెక్నీషియన్ వసంత సమూహంగా పశువుల బందులో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువుల బంధ గ్రామంలో ఉన్న ఏడు కుటుంబాలను కలుసుకొని ఆరోగ్యపరమైన అవగాహన కలిగించి సూచనలు అందించారు. వీరి ఆధ్వర్యంలో 12 మందికి రక్త పరీక్షలు జరిపామని కావలసిన వారికి మందులు అందించినట్లుగా వీరు తెలిపారు. వీరితోపాటు అవురువాడకు చెందిన ఆశా వర్కర్లు కూడా ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు.

## ఈనెల 26న చోడవరంలో మెగా జాబ్ మేళా



చోడవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువత సౌకర్యార్థం ఈనెల 26న చోడవరంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు చెప్పారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో గల రోలు గుంట, రావికమతం బుచ్చయ్యపేట చోడవరం మండలాల పరిధిలో గల నిరుద్యోగ యువత యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. చోడవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివిధ కంపెనీల వారు హాజరవుతున్నారని తెలిపారు. కనీసం పదో తరగతి పాసై 35 సంవత్సరాల లోపు ఉన్న యువతి యువకులు ఈ అవకాశాన్ని చదివి ఉంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో గల నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## చోడవరం సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయండి..



చోడవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

చోడవరం ప్రధాన రహదారిలో ప్రజలు ప్రయాణికుల సౌకర్యం సులభ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు. ఈ మేరకు సిఐటియు ప్రతినిధి గూనూరు వరలక్ష్మి సోమవారం మహిళలతో కలిసి చోడవరం ప్రాంతంలో రోజురోజుకీ జనాభా పెరుగుతూ అభివృద్ధి జరుగుతుందని ఈ నేపథ్యంలో చోడవరం మేజర్ పంచాయతీ మండల కేంద్రం, నియోజకవర్గ పరిధితో కూడి ఉందన్నారు.ఇలాంటి చోడవరం కొత్తూరు జంక్షన్లో ఒకే చోట రెవెన్యూ ఆఫీస్, ఎంఆర్ ఆఫీస్,పోలీస్ స్టేషన్, రిజిస్ట్రర్ ఆఫీస్,కోర్టు, పాఠశాలలో తోపాటు వాటికి కొద్ది దూరంలో ఎండిఓ ఆఫీసులు ఉన్నాయని వాటి పనులు నిత్యం అనేకమంది చుట్టుపక్కల ప్రాంతాల వారు వస్తు పోతుంటారు అన్నారు.వారిలో ఎక్కువమంది మహిళలు కూడా ఉంటారన్నారు. అలాంటి మండల కేంద్రంలో కనీసం ఒక్క పబ్లిక్ టాయిలెట్ కూడా లేకపోవడంతో మహిళలు పురుషులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితుల్లో కనీసం వాష్ రూమ్ కి వెళ్లాం అన్నా వాష్ రూమ్ లేని పరిస్థితి నెలకొంద న్నారు. కాబట్టి పంచాయతీ అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు గాని, ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి సులబ్ కాంప్లెక్స్ ని ఏర్పాటు చేయాలని సిఐటియు తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.చోడవరం మొత్తంలో ఏ పని మీద వచ్చిన టాయిలెట్స్ కి వెళ్లాలంటే కాంప్లెక్స్ దగ్గరకు వెళ్లడం తప్ప ప్రత్యామ్నాయ మార్గం లేని పరిస్థితి నెలకొందన్నారు. కాబట్టి ప్రజాప్రతినిధులు పంచాయతీ అధికారులు స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ఈ నెల 23న మైచర్లపాలెంలో శ్రీ కనక దుర్గ గద్దె ఏర్పాటు



చోడవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని మైచర్లపాలెం గ్రామంలో ఈనెల 23 న శ్రీ కనక దుర్గమ్మ గద్దె ఏర్పాటుచేస్తున్నట్లు మాజీ సర్పంచ్ బూరె కనక నరసింహం (బుజ్జిబాబు) సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. పూర్వీకుల కాలం నుండి తరతరాలుగా గ్రామ ఇలవేల్పుగా కొలవు దీరిన శ్రీ కనక దుర్గమ్మ గద్దెను భక్తులు, గ్రామ పెద్దలు సహకారంతో పునర్నిర్మించినట్లు తెలిపారు. వేకువ జామునే పట్టణ వేద పండితులు ధనల ప్రసాద్ వారి ఆధ్వర్యంలో స్వస్తి వాచ వాచకములు, దుర్గా హోమాలతో పుణ్య దంపతుల చేతుల మీదుగా అమ్మవారు గద్దెను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి చుట్టుపక్కల గ్రామ ప్రజలందరకు మహా అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం అమ్మవారు పుట్టిన పాట ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొని శ్రీ కనకదుర్గ ఆశీర్వచనములు పొందవలసిందిగా కోరారు.

## నూతన తరగతులకు మార్పు... 3,4,5 ప్రాథమిక పాఠశాలకు అప్పగింత



గొలుగొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఈ విద్యా సంవత్సరంలో ఆఖరి పరీక్షలు పూర్తి చేసుకుని పై తరగతులకు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ను తమ నూతన తరగతి గదిలో మార్పు చేశారు. కొత్త ఎల్లవరం ఏలే పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా సంవత్సరంలో 5 6 7 8 9 పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులను 6 7 8 9 10 తరగతులకు బదిలీ చేస్తూ తమ క్లాస్ రూముల్లోకి మార్పు చేసినట్లు ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం,సన్యాసిరావు తెలిపారు. కొత్త యల్లవరం హైస్కూల్లు సందర్శించిన తహసిల్దార్ పి శ్రీనివాసరావు, సర్పంచ్ కొల్లు రాంబాబు విద్యాకమిటీ చైర్మన్ రాజులుబుదయుడు విద్యార్థులను నూతన తరగతి గదులకు ఆహ్వానం పలికారు. అలాగే ప్రభుత్వం నూతన జీవో ద్వారా గత ప్రభుత్వం ఇచ్చిన 117 జీవోను రద్దుచేసి మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థిని విద్యార్థులను ప్రాథమిక పాఠశాలకు అప్పగించారు. ఈ ఏడాదే బదలాయింపు జరిగి నూతన విద్యా సంవత్సరంలో పిల్లలంతా ప్రాథమిక పాఠశాలలకు వెల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమెన్ హెల్ప్ లైన్‌పై ఎక్కువ ప్రచారం చేయండి : ప్రిన్సిపాల్ సెక్రటరీ సూర్యకుమారి

అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఉమెన్ టోల్ ఫ్రీ నెంబర్ 112 పై ఎక్కువగా ప్రచారం నిర్వహించాలని ప్రిన్సిపాల్ సెక్రెటరీ సూర్య కుమారి అన్నారు. సోమవారం ఆమె అనకాపల్లి జిల్లా సందర్శించారు. ఈ క్రమంలో అనకాపల్లిలో కలెక్టర్ ఆఫీసు నందు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. సివిల్ సప్లయిస్, వన్ స్టాప్ సెంటర్ పని తీరు పై ఆరా తీశారు. పోష్ యాక్ట్, ఎస్.హెచ్.ఈ. బాక్స్ ల పై తగు సూచనలు జారీ చేశారు. పరిశ్రమలలో వున్న ప్రదేశములలో లైంగిక వేదింపులపై ఎక్కువగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసారు. బాల్య వివాహాలు పూర్తిగా కట్టడి చేయాలని అందుకు మహిళా పోలీసుల పాత్ర చాలా కీలకమయినది తెలియజేశారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ పై దృష్టి సారించాలని దాని వలన కలిగే అనర్థాలపై ఎక్కువగా అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేసారు. పోషణ పక్వాడ కార్యక్రమములో అన్నీ డిపార్ట్మెంట్లు డాష్ బోర్డులో డాటా ఎంట్రీ చేయాలని తద్వారా రాష్ట్రం మెరుగైన స్థానంలో వుండునని తెలియజేశారు. శిశు ఆధార కార్డు, పుట్టిన సర్టిఫికేట్ త్వరగా అయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ని కోరారు. పింక్ టాయిలెట్లు నిర్మాణము త్వరిత గతిన పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశాలు జారీ చేసారు. అనంతరం జిల్లాలో ఐసీడీఎస్, సీడీపీవో, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిపార్ట్మెంట్ అన్నీ ఆక్టివిటీస్ పై రివ్యూ చేయడం జరిగినది సీడీపీవోలు, సూపర్వైజర్లు ఎక్కువగా హెరేమ్ విజిట్ లు చేయాలని బిడ్డిందాలు స్తుతమాగ పోషణ ట్రాకర్ యాప్ లో నమోదు చేయుటకే ప్రజలను అవగాహన కల్పించాలని తద్వారా పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రముల ద్వారా సులువుగా పొందవచ్చని తెలిపారు. జాయింట్ కలెక్టర్ యం. జాహ్నవి, ప్రాజెక్టు డైరెక్టర్ కె. అనంతలక్ష్మి, నోడల్ ఆఫీసర్ యల్ సుజాత తదితరులు పాల్గొన్నారు.




## ప్రేమ సమాజంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన కూటమి నాయకులు




కసింకోట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అల్లుడు అనకాపల్లి నియోజకవర్గం జనసేన ఇన్చార్జి భీమరశెట్టి రామకృష్ణ(రామ్ కి) పుట్టినరోజు సందర్భంగా కొత్తపల్లి వద్దగల ప్రేమ సమాజంలో గల విద్యార్థులకు నిత్యవసర సరుకులు కూటమి నాయకులు సోమవారం పంపిణీ చేశారు. కూటమి నాయకులు గొం తిన శ్రీనివాసరావు, ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, ఉగ్గిన రమణమూర్తి, ఎస్ కే బాబర్, జనపరెడ్డి సూరి నాయుడు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ ద్వారా పర్యవేక్షణ



నర్సీపట్నం,ఏప్రిల్ 21,ప్రభాతవార్త

నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం నర్సీపట్నం మండలం వేములపూడి, దుగ్గాడ, అమలాపురం గ్రామాల్లో డ్రోన్ ద్వారా పర్యవేక్షించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి కార్యకలాపాలపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరిని గుర్తించామని తెలిపారు.

## నర్సీపట్నంలో వక్ఫ్ బోర్డు చట్టం సవరణకు వ్యతిరేకంగా ముస్లింలు భారీ ర్యాలీ

నర్సీపట్నం,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:




వక్ఫ్ బోర్డు చట్టం 2025 సవరణకు వ్యతిరేకంగా సోమవారం నర్సీపట్నంలో ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. నర్సీపట్నం జామియా మసీదు నుండి ర్యాలీ ప్రారంభించి అబీద్ సెంటర్, పాత ఘాట్ సెంటర్, ఆర్డీవో కార్యాలయం మీదుగా ర్యాలీ సాగించి శ్రీకన్య కూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం ముస్లిం పెద్దలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల వక్ఫ్ బోర్డు 2025 సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి దానిని చట్టంగా రూపొందించిందన్నారు. ఈ సవరణ బిల్లు ద్వారా ముస్లిం సంక్షేమ కార్యకలాపాలకు ఇచ్చిన ఆస్తులను కబళించే విధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క ఈ చర్య మత స్వేచ్ఛ, లౌకిక స్ఫూర్తి, సమానత్వం అనే రాజ్యాంగ విలువలను పరిగణనలోనికి తీసుకోలేదని చెప్పారు. ఇస్లాం ధర్మం నియమాల ప్రకారం ఒక సారి సంక్షేమ కార్యక్రమాలకు దానం చేసిన ఆస్తిని ఇతర కార్యకలాపాలకు వాడకూడదని, ఈ చట్ట సవరణ విషయంలో విద్యావేత్తలు, మేధావుల వారి అభిప్రాయం గాని ముస్లిం సమాజం, అభిప్రాయాలను గాని పరిగణనలోనికి తీసుకోలేదని చెప్పారు. దీనితో పాటు సంయుక్త పార్లమెంటరీ సంఘం అభిప్రాయాలు, అభ్యంతరాలను కూడా పరిగణనలోనికి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఉభయ సభలలో ఆమోదించిందన్నారు. ఈ చట్ట సవరణ ద్వారా ముస్లిం సమాజం యొక్క వక్ఫ్ ఆస్తులకు పెద్ద విఘాతం కలుగుతుందన్నారు. వ బోర్డులకు ఉన్న ఆర్థిక స్వేచ్ఛను పూర్తిగా హరింపజేయడంతోపాటు ముస్లిం సమాజం యొక్క సంక్షేమం, అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం ఈ చర్యను ముస్లిం పర్సనల్ లా బోర్డు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఇప్పటికైనా ఈ సవరణ చట్టం అమలు కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లారీని ఢీ కొట్టిన ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలు

### 4గం.ల వరకు ట్రాఫిక్‌కు అంతరాయం

కసింకోట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



కసింకోట సెంటర్లో ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టిన ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. అదృష్టవశాత్తు మృత్యు నుండి తప్పించుకున్నాడు. కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు అందించిన వివరాల ప్రకారం కేరళ నుండి లారీలో లోడ్ ఎత్తుకుని లారీ డ్రైవర్ ముత్తుబం పాలని ఒరిస్సా వెళుతుండగా సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ముందు వెళ్తున్న కంటైనర్ లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో లారీ డ్రైవర్ ముత్తుబంపాలని లారీ క్యాబిన్లో చిక్కుకొని నానా నరకయాతన అనుభవించాడు. రెండు కాళ్లు చిక్కుకు పోయి కుడి కాలికి రక్త గాయాలయ్యాయి. కసింకోట సిఐ అల్లూరి సోమునాయుడు, కసింకోట ఎస్సై పి మనోజ్ కుమార్, రైటర్ సూర్యారావు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని లారీ క్యాబిన్లో చిక్కుకున్న లారీ డ్రైవర్ ముత్తుబంపాలనేని స్థానికుల సాయంతో బయటకు తీశారు. సుమారు 4గం.ల పాటు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ ను క్లియర్ చేసి వైద్య నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. సిఐ స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మీపిల్లలను మా బడిలో చేర్పించండి..

### విలువలతోకూడిన విద్యను అందిస్తాం.! పెదబోదుగల్లం హైస్కూల్ ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం..



నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మీ పిల్లలను మా బడిలో చేర్పిస్తే చదువుతో పాటు, విలువలతో కూడిన విద్యను అందిస్తామని పెదబోదుగల్లం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బోడిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీసా బేగం సోమవారం పెట్టి గొల్లపల్లి గ్రామంలో వినూత్న ప్రచారం నిర్వహించారు. గత రెండేళ్లుగా పాఠశాలలో సాధించిన ప్రగతిని తల్లిదండ్రులకు, విద్యార్థులకు తెలియజేశారు. ప్రభుత్వ బడులలో చదువుకోవడంవలన కలిగే ప్రయోజనాలను వివరించారు. తల్లికివందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంద్వారా నోరూరించే రుచికరమైన పోషక విలువలతోకూడిన భోజనం అందిస్తున్నామన్నారు. ఉచితంగా బ్యాగులు, నోట్ పుస్తకాలు, టెక్స్ బుక్‌లు అందిస్తున్నామన్నారు. గత రెండేళ్లుగా పాఠశాలలో పదవతరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, అన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో రోజురోజుకూ మారుతున్న సంస్కరణ లకు అనుగుణంగా వాటిపై అవగాహన కల్పించ కుంటూ మెరుగైన ఫలితాలను సాధిస్తున్నామన్నారు. పాఠశాలలో ఆకర్షణీయమైన గ్రంథాలయంతో పాటు విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతున్నాయన్నారు. విశాలమైన ఆటస్థలం ఉందన్నారు. విద్యార్థులకు వారంతపు పరీక్షలను నిర్వహించి ఎప్పటికప్పుడు ప్రగతిని అంచనా వేస్తున్నా మన్నారు. విద్యార్థుల తోరేయా మాట్లాడి తమ పాఠశాలలో చదవడంవలన కలిగే ప్రయోజనాలను వివరించి వారిని ఒప్పుకులను చేశారు. అనుభవజ్ఞులైన




ఉపాధ్యాయుల చే బోధన జరుగుతుందని, అందరూ పాఠశాల లలో ప్రవేశించి తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరునుండి పదవతరగతి వరకూ ప్రవేశాల ను కల్పిస్తున్నామన్నారు.కేవలం పాఠ్యబోధనతోపాటు వివిధ అంశాలలో విద్యార్థుల ను మెరికల్లా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. పద్యపఠనం, సాంస్కృతిక కార్యక్రమాలపై కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పదవతరగతి విద్యార్థులకు పాఠశాల పనివేళలలోనే కాకుండా రాత్రివేళ కూడా అదనపు తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణరావు, కుమారి, చిన్నారావు, శ్రీదేవి, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వాతావరణం, మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

### అరకు లోయలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అదనపు భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి సంధ్యారాణి

అరకులోయ, అరకు రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




సంతృప్తికర విద్యా వాతావరణం, విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేసారు. సోమవారం అరుకులోయలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పథంలో కీలక ముందడుగు వేసిందని చెప్పారు. డిగ్రీ కళాశాలకు అనుబంధంగా కోటి రూపాయల వ్యయంతో నిర్మి0చిన అదనపు భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, అరుకు వంటి గిరిజన ప్రాంతాలలో విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో ఈ అదనపు భవనాలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. "గ్రామీణ, ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను సమీపంలోనే అందించాలన్న ఆలోచనతో ఈ నిర్మాణం చేపట్టడం జరిగిందని, అభివృద్ధి అనేది నగరాలకు మాత్రమే పరిమితం కాకూడదని గ్రామాలకు, గిరిజన ప్రాంతాలకు విస్తరించడం ద్వారా సమాజంలో సుస్థిర మార్పు వస్తుంది అని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, ల్యాబొరేటరీస్, గ్రంథాలయం తదితర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతమున్న భవనం కూడా పాతబడిన విషయం గుర్తించామని, ఇంజినీరింగ్ అధికారులతో పరిశీలింపజేసి అవసరమైతే మరమ్మత్తులు చేయిస్తామని, పూర్తిగా పాడైపోతే దాని స్థానంలో కొత్తది నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ జేసి, ఐటిడిఎ ఇంచార్జ్ పిఒ డా.ఎం జే అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎస్. శ్రీనివాసరావు, జిసిసి, ఆర్టిసి చైర్మన్లు కె.శ్రావణ్ కుమార్, దొన్నుదొర, ఇ.ఇ వేణుగోపాల్, ఎ.ఇ ధ్రువకుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు హాజరయ్యారు. విద్యార్థులు, కళాశాల భోధన, మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రూ. 4.40 కోట్లతో నిర్మించిన సంపంగి వాగు బ్రిడ్జ్ ప్రారంభం

### 17 గ్రామాలకు చెందిన జనాభాకు రహదారి కష్టాలకు చెక్ -రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యా రాణి

డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



మండలం కించుమండ వద్ద గల సంపంగి వాగుకు పరిశిల వద్ద 4.40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమైన సంపంగి వాగు బ్రిడ్జిను రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి సోమవారం ప్రారంభించారు. మంత్రివర్యులు మాట్లాడుతూ, కించుమండ గ్రామ0 తో పాటు మరో 16 గ్రామాలకు చెందిన సుమారు 3,500 మంది జనాభాకు రహదారి కష్టాలకు చెక్ పెట్టడం జరిగిందని తెలిపారు ఎస్ సి ఎ 2022-23 కింద చేపట్టిన ఈ బ్రిడ్జ్ నిర్మాణ పనులను కేవలం 15 నెలలలోనే పూర్తీ చేసి 17 గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఇంజినీరింగ్ అధికారులను మంత్రి అభినందించారు. ఆ రహదారి ప్రధాన రహదారి ఐన ఎన్‌హెచ్‌కు అనుసంధానం అయి ఉన్నదున ఆయా గ్రామాలు అభివృద్ధి దిశగా కీలకమైన అడుగు వేసినట్టు మంత్రివర్యులు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ . జేసి, ఐటిడిఎ ఇంచార్జ్ పిఒ డా. ఎం జే అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎస్. శ్రీనివాసరావు, జిసిసి, ఆర్టిసి చైర్మన్లు కె. శ్రావణ్ కుమార్, దొన్నుదొర, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, ఇ.ఇ వేణుగోపాల్, ఎ.ఇ ధ్రువకుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, కళాశాల భోధన, భోధనేతర సిబ్బంది మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, ధింసా నృత్యంతో స్వాగతం పలికి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.




## నేడు బొందుగూడలో ఉచిత నేత్ర శిబిరం

డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ప్రపంచ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో తేదీ:22-4-2025 మంగళవారం డుంబ్రిగుడ మండలం కొర్రాయి పంచాయతీ బొందుగూడ గ్రామంలో ఉచిత నేత్ర శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది..గిరిజన ప్రాంతంలో ఎటువంటి కంటి సమస్యతో బాధపడుతున్న గిరిజనులు ఎవరైనా ఈ ఉచిత నేత్ర శిబిరం లో చూపించుకోవచ్చు ఇందులో ఉచిత కంటి ఆపరేషన్‌తో పాటుగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుంది. అందుకు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. అల్లూరి జిల్లా చైర్మన్ ఫోన్ నెంబర్ 8330932839, డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పిఎస్ నాయుడు 6301892637, అరకు నియోజకవర్గ చైర్మన్ కొములు (కొర్రాయి సర్పంచ్), 8121639493 సంప్రదించాలని కోరారు.

## ఊరు బడి కోసం పోరాటం... అవగాహన

రాజవొమ్మంగి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వ పిలుపు మేరకు ఊరి బడి కోసం పోరాట కార్యక్రమాన్ని యుటిఎఫ్ రాజవొమ్మంగి మండల శాఖ పలు గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకతను వివరించడం జరిగింది. దుర్గా నగర్‌లో జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ బడిని కాపాడుకోడానికి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా గ్రామంలో 5సం. నిండిన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ బడిలోనే విద్యార్థికి కావలసిన అన్ని సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తున్నారని విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థితిని చేరుకోవడానికి సుశిక్షితులైన ఉపాధ్యాయులతో బోధన జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలును ప్రభుత్వం అందిస్తుందన్నారు. విశాలవంతమైన తరగతి గదులు, మూడు జతల ఉచిత యూనిఫామ్, ఉచిత షూ, స్కూల్ బ్యాగ్ ఉచిత నోట్ బుక్స్, టెక్ట్స్ బుక్స్ అందిస్తున్నట్లు వివరించారు. ప్రతిరోజు నాణ్యమైన ఉచిత భోజనంతోపాటు వారానికి ఐదు రోజులు గుడ్లు, మూడు రోజులు చిక్కి, మూడు రోజుల రాగిజావ ప్రభుత్వం అందజేస్తుందని తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి దాన్ని కాపాడుకుంటేనే పేదవారికి విద్య ఉచితంగా అందుతుందని గ్రామస్తులకు అవగాహనను కల్పించారు. తల్లి దండ్రులు, విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు ఉపాధ్యాయులు కానెం శ్రీను, మిరియాల రమేష్, దాసరి. పైడిమల్లి , అవూరి సతీష్, జర్తా వెంకటరాజు, మడకం రమణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పిద్దాం..


### ముంచంగిపుట్టు మండల యూటీఎఫ్ అధ్యక్షులు సమ రెడ్డి రాజు.. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ముంచంగిపుట్టు మండల శాఖ..

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ పరిధిలోని పేటమాలిపుట్, పెద పేట, గన్నెడ, దారెల తదితర గ్రామాలలో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ముంచంగిపుట్ మండల యుటిఎఫ్ అధ్యక్షులు సమరెడ్డి రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ బడిని కాపాడుకోడానికి ఊరి బడి కోసం-పోరు బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఐదు సంవత్సరములు నిండిన పిల్లలను బడిలో చేర్పించాలని ప్రభుత్వ బడిలోనే విద్యార్థికి కావలసిన అన్ని సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తున్నారని విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థితిని చేరుకోవడానికి సుశిక్షితులైన ఉపాధ్యాయులతో బోధన జరుగుతుందని తల్లిదండ్రులకు అవగాహన పరచడం జరిగింది అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి దాన్ని కాపాడుకుంటేనే పేదవారికి విద్య ఉచితంగా అందుతుందని గ్రామస్తులకు అవగాహన పరచడం జరిగింది తర్వాత విద్యార్థులతో ర్యాలీలో "ప్రభుత్వ పాఠశాలలే ముద్దు- ప్రైవేట్ పాఠశాలలు వద్దు", " ప్రైవేట్ పాఠశాలలు ఎందుకు దండగ - ప్రభుత్వ బడి మన ఊరిలో ఉండగ", "పెద్దలు పనికి- పిల్లలు బడికి" మ్నెదలగు నినాదాలు చేస్తూ మానవ హారంగా ఏర్పడి తల్లితండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి అవ గాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. యుటిఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్య దర్శి మ్నెశ్యా. ధర్మారావు, అధ్యక్షులు రాజు మాట్లాడుతూ అమ్మ ఆప్యాయత, మానవత్వ పు పరిమళం, ఎదుటివారు కష్టాలలో ఉంటే ఆదుకోవడం, జట్టు తత్వం, ఎలాంటి పరిస్థితి నైనా ఎదుర్కొనే ధైర్యం ఎదుటి వారితో గౌరవంగా మెలగడం, సమాజంలో ఎలా జీవించాలో నేర్పిం చడం, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలనే స్పృహ వంటివి ప్రభుత్వ బడి నేర్పిస్తుందని చెప్పారు. మండలంలో గల వివిధ గ్రామాల పాఠశాలలకు వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను తెలియజేసి పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరడం జరుగుతుందని చెప్పారు. ప్రధాన కార్యదర్శి యస్. గోపి, మండల కోశాధికారి కె. శ్రీనివాస మూర్తి, ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు రమేష్, లీలావతి, రాధ, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## నేడు వాతంగిలో మెడికవర్ వైద్యశిబిరం

వాతంగి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

వాతంగి గ్రామంలో మంగళవారం విశాఖపట్టణం మెడికవర్ ఆసుపత్రి, విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఏ.బి. కాలనీ ప్రవేటు వైద్యులు శేషగిరిరావు, సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరిలు తెలిపారు. కెన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, బి.పి., షుగర్ పరీక్షలు, ఇ.సి.జి. పరీక్షలు, కంటి పరీక్షలను చేసి మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని శేషగిరిరావు అన్నారు. 23 తేదీ కరుదేవపాలెం గ్రామంలో వైద్య శిబిరం జరుగుతుందని తెలియజేస్తున్నారు.

## పేకాటలో 10 మంది అరెస్ట్

రాజవొమ్మంగి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

రాజవొమ్మంగి గ్రామశివారున ఆదివారం రాత్రి రాజవొమ్మంగి ఎస్.ఐ నరసింహామూర్తి ఆధ్వరంలో పోలీస్ సిబ్బంది పేకాట ఆడుతున్న 10 మందిని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్.ఐ అన్నారు. రూ. 7,834లు నగదుని స్వాదినం చేసుకొన్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## మెగా డిఎస్సీలో ఆదివాసీలకు అన్యాయం

### ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కె.నర్సయ్య



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం మాలగుమ్మి గ్రామంలో నిరుద్యోగ యువత అభ్యర్థులతో గిరిజన సంఘం సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కె నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ 56 ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఇచ్చిన హామీని కూడా విస్మరించడం తీరమైన దారుణమైందని జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దుచేసి నేటిక ఐదు సంవత్సరాలు కావస్తున్న పునర్ధరణకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయలేదని, జగన్ ప్రభుత్వ అడుగుల్లో మడుగులు ఎత్తుతున్న కూటమి ప్రభుత్వం కూడా ఆదివాసులకు అన్యాయం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ ఆదివాసులకు తీవ్రమైన నిరాశ, నిష్ప్రవర్తకు గురి చేసిందని ముఖ్యమంత్రి స్థాయిలో మూడుసార్లు ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ కై ప్రత్యేకమైన చర్య తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఆదివాసీలకు నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్దరణ చేస్తామని అన్నారు. కానీ నేటి డీఎస్సీ నోటిఫికేషన్ అందుకు బిన్నంగా ఉందని అన్నారు. ప్రభుత్వం మెగా డీఎస్సీలో అల్లూరి సీతారామరాజు జిల్లా లో 400 పోస్టులకు గాను ఎస్టీలకు కేవలం 24 పోస్టు మాత్రమే కేటాయించారు. ఇది అన్యాయానికి పరాకాష్ట. ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని అందు కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయాలని కోరారు. లేని యెడల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులతో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కె శ్రీను ఆర్ దేవన్న కె నాగరాజు యువత కె చందు బోస్ సుబ్బారావు అప్పారావు పాల్గొన్నారు.

## పాడేరు ఐటిడిఎ పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

పాడేరు, ఏప్రిల్21, ప్రభాతవార్త



సోమవారం పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన 74వ పాడేరు ఐటిడిఎ పాలక వర్గ సమావేశంలో వివిధ సమస్యలు అంశాలపై మాట్లాడు తున్న అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యా రాణి, కలెక్టర్ దినేష్ కుమార్, ఇంచార్జి పీఓ అభిషేక్ గౌడ, అరకు ఎంపి గుమ్మా తనుజరాణి, జెడ్పీ ఛైర్పర్సన్ సుభద్ర, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, అరకు ఎమ్మెల్యే మత్యలింగం, ఆర్టీసీ, జిసిసి చైర్మన్లు దొన్ను దొర, కిడారి శ్రావణ్ కుమార్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు దృశ్యం

## గల్లంతైన యువకుల కోసం గాలింపు ముమ్మరం

### రంగలోకి దిగిన ఎస్‌డిఆర్‌ఎఫ్ -24 గంటలైనా తెలియని ఆచూకీ ఆందోళనలో కుటుంబాలు -అధికారులకు సూచనలు చేసిన సబ్ కలెక్టర్

చింతూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త



చింతూరు మండలం కల్లేరు వద్ద సీలేరు నదిలో ఆదివారం గల్లంతైన ఇద్దరు యువకులు దిలీప్, శ్రీనివాసుల ఆచూకీ సోమవారం సాయంత్రం వరకు లభించలేదు. యువకులు మునిగిన ప్రాంతంలో ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు గాలింపు చేపుడుతున్నాయి. 24గంటలు దాటినా మృతదేహాల ఆచూకీ లభించలేదు. కడసారి చూపు కోసం కన్నవారు, బంధువులు స్నేహితులు ఘటన స్థలం వద్దనే ఎదురుచూస్తున్నారు. చింతూరు సబ్ కలెక్టర్- ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ సహాయక బృందలకు పలు సూచనలు చేశారు. డ్రోన్‌తో నది పరివాహక ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు, బైనాక్యూలర్ పరిశీలిస్తున్నారు. పడవల్లో సహాయక బృందాలు గాలిస్తున్నాయి. తహశీల్దార్ చిరంజీవి, ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది అక్కడే విధులు నిర్వహిస్తున్నారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ బాధితుల కోసం భోజన సదుపాయాన్ని కల్పించి మండుటెండలో ఇబ్బందులు పడుతున్న బంధువులకు త్రాగునీరు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం నుండి సోమవారం సాయం త్రం వరకు జమాల్ ఖాన్ యువకుల మృతదేహాల కోసం అధికారులతో పాటుగా సహాయ చర్యల్లో పాల్గొన్నారు.

## గర్భవతులకు మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా సీమంతాలు

పాడేరు,ఏప్రిల్21,ప్రభాతవార్త



పాడేరు ఐటిడిఎ పాలకవర్గం ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి ముందుగా ఐటిడి ఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో గర్భవతరులకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన మంత్రి చేతుల మీదగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాలు శిరీషదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపకారవేతనాలు : ఎంఈవోపీ బివివి ప్రసాద్

చింతపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త



నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పథకం (ఎన్ఎంఎంఎస్) పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రభుత్వం ఉపకారవేతనాలు అంజేస్తుందని స్థానికమండల విద్యాశాఖ అధికారి పీబీవీవీవీ ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని చౌడుపల్లి ఎంపీ యూపీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత విద్యార్థులు విద్యా ప్రగతి, మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు. ఎనిమిదోవ తర గతిలో ఎన్ఎం ఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కిలో బాలరాజు, గెమ్మెలి అనోక్, శ్యాంసన్, ఉదయ బానులను ఎంఈవో అభినందించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఎన్ఎంఎం ఎస్ లో ఉత్తీరులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి ఏడాది రూ. 12వేల ఉపకారవేతనాన్ని ప్రభుత్వం అందజేస్తుం దన్నారు. పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాదించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తు న్నామన్నారు. ప్రతి విద్యార్థి విద్యలో రాణిస్తే మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. ఇప్పటి నుంచే విద్యా ర్థులు ఎన్ఎంఎంఎస్లో అర్హత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వచ్చే ఏడాది పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరే విదంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు కుడుముల కాంతారావు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ అప్పులు తీసుకొని మోసపోవద్దు.. ఎస్.ఐ చిన్నబాబు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 21, ప్రభాత వార్త



ఆన్ లైన్ అప్పులు తీసుకొని ఎవ్వరూ మోసపోవద్దని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు అవగాహన కల్పించారు. సోమవారం కొమరాపురం గ్రామంలో జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ మాట్లాడుతూ ఫోన్‌లను అపరిచితులకు ఇవ్వవద్దని అన్నారు. ఫోన్‌లో ఆధార్ నెంబర్ వివరాలు ఎవ్వరికీ చెప్పవద్దన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని వివరించారు. గంజాయి, సారా సమాచారం ఉంటే తనకు నేరుగా 9440900766 కు ఫోన్ చేసి తెలుపవచ్చునని అన్నారు. సమాచారం చెప్పే వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ. చిన్నబాబు, కానిస్టేబుల్ లు ప్రసాద్ రెడ్డి, జయరాం, హోంగార్డు సింహాచలం ( సింహాద్రి), గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికి చేపడుతున్న వంద రోజుల ప్రణాళిక అభినందనీయం



అరకులోయ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

అరకులోయ మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధి కై చేపడుతున్న వంద రోజుల ప్రణాళిక అభినందనీయమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ అన్నారు. సోమవారం అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల ను డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికై ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యంలో జరుగుతున్న 100 రోజుల ప్రణాళిక అభినందనీయమన్నారు. ప్రణాళికలో భాగంగా నూతన కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇరుకళాశాల ప్రిన్సిపాల్స్ విద్యార్థులు,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బందితో చురుకుగా పాల్గొని అందర్నీ అభినందించారు. అలాగే కళాశాలకు వచ్చిన నూతన కుర్చీలను డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ పరిశీలించారు. అదేవిధంగా ఆయన విద్యార్థులను సమావేశపరిచి జరగబోయే సెమిస్టర్ పరీక్షల పట్ల కొన్ని సూచనలు తెలియజేసి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి.చలపతి రావు మాట్లాడుతూ జరగబోయే సెమిస్టర్ పరీక్షలకు విద్యార్థినీలు సంసిద్ధమవ్వాలని మరియు ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టాసి ఫౌండేషన్ సభ్యులు పట్టాసి సద్రక్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ లు పాల్గొన్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్‌తో ఆదివాసులకు అన్యాయం

### ఆదివాసి గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి : సిపిఎం డిమాండ్

అరకులోయ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌తో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని నిరసిస్తూ సోమవారం అరకులోయ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాలో ఏజెన్సీ పర్యటనలో భాగంగా అరకులో వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలబెట్టుకోలేదన్నారు. ఆదివాసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం జివో నెంబర్ త్రీ స్థానంలో ప్రత్యామ్నాయ జివో తీసుకువచ్చి ఈ ప్రాంతంలో ఉద్యోగాలు అన్నీ ఆదివాసీలకే కేటాయిస్తామని మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆదివాసులకు బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుందని ప్రచారం చేస్తున్నారే తప్ప వాస్తవానికి ఎటువంటి అభివృద్ధి జరగడంలేదని అన్నారు. చదువుకున్న యువతీ యువకులకు ఉపాధి కల్పనలో తీవ్రంగా మోసం చేశారని చెప్పారు. తక్షణమే గిరిజన ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించడం కోసం ఆదివాసి స్పెషల్ డిఎస్సి విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కిల్లో జగనాదం, గెమ్మెలి చిన్నబాబు, పాంగి రామన్న, సిహెచ్ గురుమూర్తి, పాంగి నాని బాబు, సిహెచ్ ప్రసాద్, వంజంగి మదన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటనగరంలో రూ. 60 లక్షలతో బహుళార్థక సాధక భవనం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 21, ప్రభాత వార్త

ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో భాగంగా రూ.60 లక్షలు నిధులుతో చికిలింత పంచాయితీ వెంకటనగరం (పి.వి.టి.జి) గ్రామంలో బహుళార్ధక సాధక భవన నిర్మాణ పనులు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈవిషయంపై డి.ఇ గౌతమి మాట్లాడుతూ ఈభవనంలో అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్, గిరిజనులకు సమావేశ హాలు కూడా ఉంటాయని అన్నారు. బహుళ ప్రయోజనాలు కోసం ఈ భవనం మంజురైనదని గౌతమి వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ పోలవరం నిర్వాసితుల అధ్యయన కమిటీ పర్యటన...!


### అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పించాలి - కటాఫ్ డేట్ లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి నష్టపరిహారం ఇవ్వాలి - కాంటూరుతో సంబంధం లేకుండా మండలంలో ప్రతి గ్రామాన్ని నిర్వాసిత గ్రామంగా తీసుకోవాలి - నిర్వాసితులతో అధ్యయన కమిటీ ముఖాముఖిగా చర్చలు

కూనవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరంలో కాంగ్రెస్ పార్టీ పోలవరం నిర్వాసితుల అధ్యయన కమిటీ పర్యటించడం జరిగింది. నిర్వాసితులతో ముఖాముఖిగా సమావేశం నిర్వహిస్తూ చర్చలు జరిపారు. ఈ చర్చల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యయన కమిటీ చైర్మన్ మార్టిన్ మాట్లాడారు. అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, కటాఫ్ డేట్ లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క వ్యక్తికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంటూరుతో సంబంధం లేకుండా మండలంలో ప్రతి గ్రామాన్ని నిర్వాసిత గ్రామంగా తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యయన కమిటీ వైస్ చైర్మన్ కిరణ్ కుమార్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, పాడేరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శతకం బుల్లిబాబు, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ రామలక్ష్మి, చింతూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు హబీబ్, కూనవరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమంతుల వెంకట రమణ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల నరసింహమూర్తి, వి ఆర్ పురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లీలా కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కే టి పాల్, మల్లంపల్లి శ్రీను, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## జాగృతి సంస్థ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ భరోసా



సబ్బవరం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

సబ్బవరం మండలంలో గలజాగృతి సంస్థలో పొదుపు చేస్తున్న సభ్యులందరికి, సంస్థ ఆర్థికంగా ఏదైనా భరోసా కల్పించాలనేదృఢసంకల్పంతో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అయిన కందర్ప సుజాత జాగృతి సంస్థ పాలక వర్గ సభ్యులతో చర్చించి, సభ్యులందరికి హెచ్డిఎఫ్సిఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు. అందులోభాగంగాపెదమూషిడివాడ గ్రామ - జాగృతిసంస్థ సభ్యురాలైనతేలు అచ్చియమ్మ భర్తగంగరాజు గత ఏడాది ఏప్రిల్ 19వ తేదీన తేదీన మరణించగా వారి కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా నామినీ అయినా ఆమె కుమార్తె కోసూరు లక్ష్మి కి, జాగృతి సంస్థ ద్వారా రూ.1 లక్ష జాగృతి సంస్థ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రతినిధుల చేతుల మీదిగా ఇన్సూరెన్సుకున్న అందజేయ్యడం అయినది. ఈకార్యక్రమానికి జాగృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కందర్ప సుజాత, సంస్థ సీఈఓ కుమారి కెఎల్ఎం మౌక్తిక, సంస్థ పాలక వర్గ సభ్యులు నంబారు సూర్యనారాయణ, గుర్రం అప్పలనర్సమ్మ, కోట్ని అమ్మతల్లి నాయుడు, కాపుశెట్టి రమణమ్మ, మాటూరి ఉమా, కర్రి సంతోష్ రామలక్ష్మి, మారేడుపూడి అబద్ధం, కొఠాన సుజాత, గ్రామ ప్రతినిధులైన బలిరెడ్డి సరోజినీ, కరెడ్ల ఉమాదేవి, చోచ్చుపట్ల జ్యోతి, పిళ్ల హైమావతి జాగృతి సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి రవాణా.. పోలీసుల అదుపులో నలుగురు వ్యక్తులు

రోలుగుంట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది. కేసు వివరాలలోనికి వెళితే అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం దిబ్బల పాలెం గ్రామానికి చెందిన చవ్వాకుల చిన్నమ్మలు, ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి కొనుగోలు చేసి తన ఇంటి వద్ద నిలువ చేసి చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో గంజాయి తాగేవారికి అమ్ముతూ ఉంటుంది. ఇందులో భాగంగా జి. నాయుడు పాలెం గ్రామానికి చెందిన వడ్డాది సాయి, బంగారు పవన్ అనే వ్యక్తుల సహాయంతో మద్దిగరవు ప్రాంతానికి వెళ్లి అక్కడ ఇంతకుముందు పరిచయమైన పెదబయలు మండలం, తగ్గుపాడు గ్రామానికి చెందిన కిలో తిమోతి వద్ద 25 కేజీల గంజాయిని కొనుగోలు చేసి మైదాన ప్రాంతానికి, ద్విచక్ర వాహనాలపై తీసుకుని వస్తుండగా నలుగురు వ్యక్తులను కొంతలం జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకొని వారిని అరెస్ట్ చేయడం జరిగినది.వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలను నాలుగు సెల్ఫోన్లను, 25 కేజీల గంజాయిలను సీజ్ చేసినట్లు కొత్తకోట సిఐ జి.కోటేశ్వరరావు తెలియజేసినారు. అలాగే గంజాయి రవాణాపై ప్రత్యేకమైన నిఘా కొనసాగిస్తున్నామని, ఎవరైనా గంజాయి రవాణా చేసిన, కలిగి ఉన్న వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ తెలియజేశారు. ఇందులో రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణారావు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## జిఓ నంబర్ 3,డిఎస్సీపై పాలకవర్గాన్ని గంటపాటు స్తంభింపజేసిన ప్రతిపక్ష సభ్యులు

### జి ఓ 3 కు ప్రత్యామ్నాయ జిఓ తీసుకు వస్తాం: ఇంచార్జి మంత్రి సంధ్యారాణి



పాడేరు,ఏప్రిల్21,ప్రభాతవార్త

జీఓ నంబర్ 3 పునరుద్ధరించాలని..మెగా డీఎస్సి రద్దు చేసి స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని..పాడేరు ఐటిడిఎ పాలక వర్గ సమావేశంలో జీఓ నంబర్ రద్దుకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి తో ప్రతిపక్ష వైసిపి అరకు ఎంపి గుమ్మా తనూజరాణి,పాడేరు ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వర రాజు, అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం,ఎమ్మెల్సీ కుంభా రవిబాబు,పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న జెడ్పీటీసీలు, ఎం పీ పీ వాగ్వాదానికి దిగారు.పాలకవర్గ సమావేశం ప్రారంభంకు ముందుగా ఉమ్మడి జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ జీఓ నంబర్ 3 రద్దుతో స్థానిక ఆదివాసీ నిరుద్యోగులు ఉద్యోగాలు రాక తీవ్ర నష్ట పోతున్నారని మెగా డీఎస్సిలో కూడా గిరిజన యువతకు అన్యాయం జరగనుందని దీనిపై సభ్యులు జీఓ నంబర్ 3 ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం జీఓ రూపొందించాలని సమావేశంలో ప్రస్తావించారు.దీంతో పాడేరు,అరకు ఎమ్మెల్యేలు, ఎంపి, ఎమ్మెల్సీ, జెడ్పీటీసీలు, ఎంపీపీ ఒక్కసారిగా గళం విప్పారు. జీఓ 3 రద్దు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని, మెగా డీ ఎస్సి రద్దు చేసి ఏజెన్సీలో అన్ని ఉద్యోగాలు స్థానిక అడివాసేలకే కేటాయించాలంటూ మంత్రి తో వాగ్వాదానికి దిగారు.దీంతో మంత్రి సంధ్యారాణి స్పందిస్తూ గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క డిఎస్సీ తీయలేదని టిడిపి హయాంలో 12 సార్లు డిఎస్సీ తీసామని అంతేకాకుండా ఈ ప్రభుత్వంలో మెగా డిఎస్సీ తీస్తున్నామని ఎన్నో యేళ్ళుగా డిఎస్సీ కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఈ డిఎస్సీ వరంగా ఉందని అయినా ఈ డిఎస్సీ లో గిరిజనులకు అన్యాయం జరగదని సుమారు రెండువేల పోస్టులు గిరిజనులకు రానున్నాయని మంత్రి చెప్పగా అందుకు ప్రతి పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇటీవల మెడికల్ కాలేజీలో భర్తీ అయినా ఉద్యోగాలను తదితర దాఖల్లో భర్తీ చేస్తున్న ఉద్యోగాలను వివరిస్తూ మంత్రితో వాగ్వాదానికి జెడ్పీటీసీలు,ఎంపిపీ లు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ,ఎంపి దిగారు.అలాగే సభావేధికపై ఉన్న జిల్లా ఛైర్పర్సన్ సైతం మంత్రితో వాగ్వాదానికి దిగారు.అంతే కాకుండా సభ్యులంతా సభావేదిక వద్దకు రావడంతో .. జీఓ నంబర్ రద్దుకు వ్యతిరేకంగా సభ్యులు నినాదాలు చేస్తూ సమావేశం హాలు ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పాడేరు డీఎస్పీ పోలీస్ సిబ్బందితో సమావేశంలో కి వచ్చి సభావేదిక ముందు ఉన్న ప్రజా ప్రతినిధులను అదుపు చేసారు.సమావేశం అంతా సభ్యులు వాగ్వాదంతో గందరగోళంగా మారడంతో సభ్యుల తీరును మీడియా కవరేజ్ చేస్తుండగా పోలీసులు జర్నలిస్టులదురుసుగా ప్రవర్తించడంతో డిఎస్పీ సర్దిచెప్పడంతో కొంతమేరకు ఆందోళన చల్లారింది.అనంతరం ఎమ్మెల్సీ కుంబా రవిబాబు వైసిపి ప్రభుత్వంలో జీఓ 3 సుప్రీం కోర్టు రద్దు చేస్తే సిఎం వై ఎస్ జగన్మోహన్రెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారని దానికి సంబంధించిన పత్రాలను సభ ముందు ఉంచారు. అయితే అప్పుడు ఎందుకు సభ్యులు అప్పటి ప్రభుత్వాన్ని ప్రత్యామ్నాయం కోసం డిమాండ్ చేయలేదంటూ మంత్రి ప్రతిపక్ష సభ్యులను నిలదీశారు.ఏదిఏమైనా జీఓ నంబర్ 3 కు ప్రత్యామ్నాయంగా జీఓ తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దీనికి సంబంధించిన తీర్మానం కూడా చేస్తామని ఇంచార్జి మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.పాలక వర్గ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు గొడవ చేయడానికే వచ్చినట్టు ఉందని అనేక గిరిజన సమస్యలు ఎజెండాలో ఉన్నాయని వాటికోసం చర్చించాలంటూ వైద్య ఆరోగ్య శాఖ పై అనంతరం చర్చించారు.జీ ఓ నంబర్ 3,డిఎస్సీ కోసం సుమారు ప్రతిపక్ష పాలక వర్గ సభ్యులు సుమారు గంటకు పైగా పాడేరు ఐటి డీ ఏ పాలక వర్గ సమావేశాన్ని స్తంభింప జేయడంతో ఎన్నడూ లేని విధంగా పాల వర్గ సమావేశం వాడు వేడిగా సాగింది.సభ్యులను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వారించినా పట్టించుకోకుండా మంత్రి తో జీ ఓ 3 పై తీవ్ర స్థాయిలో వాగ్వాదానికి దిగినా మంత్రి సంధ్యారాణి ధీటుగా సమాధానం చెబుతూ గత ప్రభుత్వ వైఖరి కారణంగానే ఈ దుస్థితి వచ్చిందనీ స్పష్టం చేస్తూ గత ప్రభుత్వంలో ఎందుకు నిలదీయలేకపోయారంటూ ప్రశ్నించారు.ఏదిఏమైనా పాలకవర్గ సమావేశం వాగ్వాదం.ఆరోపణలు, ప్రత్యామ్నాయ ఆరోపణలతో గంటకు పైగా సమావేశం అట్టుడికింది.పాలక వర్గ సమావేశంలో ప్రతిపక్ష వై సీ పీ సభ్యులు మెజార్టీగా ఉండటం ఐనా ధీటుగా ఇంచార్జి మంత్రి జవాబు ఇవ్వడం.. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి,జి సి సి ఛైర్మన్ శ్రావణ్ కుమార్ మద్దతుగా మాట్లాడుతు జీఓ 3 ప్రత్యామ్నాయ జి ఓ ప్రభుత్వం తీసుకురానుంధని సభలో సభ్యులకు చెప్పడం జరిగింది.

## పోలవరం ముంపు గ్రామాల్లో రాష్ట్ర కాంగ్రెస్ బృందం పర్యటన

చింతూరు ఏప్రిల్ 21 ప్రభాతవార్త




చింతూరు డివిజన్లోని పోలవరం ముంపు గ్రామాల్లో రాష్ట్ర కాంగ్రెస్ బృంద ఆదివారం పర్యటీం చింది. ముంపు గ్రామాల్లో ప్రజల సమస్యలు, ప్రభుత్వ సర్వేలు, ఆర్ అండ్ ఆర్ సమస్యలు, పునరావాసం తదితర అంశా లపై ముంపు భాధితులతో చర్చించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మార్టిన్ లూథర్, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ టికె విశ్వేశ్వర రెడ్డి, ఎస్. బుల్లి బాబు, రామలక్ష్మి, పిసిసి డెలిగేట్ ఎండి హబీబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్. హనీఫ్, షేక్ అహ్మద్ అలీ, కూనారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో మూడో తరగతి నుండే ప్రవేశ అవకాశం.. హెచ్.ఎం.నాగసుశీల

రాజవొమ్మంగి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

రాజవొమ్మంగిలో గల గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో జూన్ నుండి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి ముందుగా అడ్మిషన్లు తీసుకొంటున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు నాగసుశీల తెలిపారు. 3, 4, 5 తరగతుల్లో చేరడానికి గిరిజన విద్యార్థినులకు అవకాశం ఉన్నదని అన్నారు. ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి ఆశ్రమోన్నత పాఠశాలలో చేరాలనుకుంటే సంభంధిత హెచ్. యం. ద్వారా వివరాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. నేరుగా చేరే వారు చదువుతున్న తరగతి, ఎస్టీ కులధ్రువపత్రం, ఆధార్, తల్లిఆధార్, జిరాక్స్ కాపీలను తీసుకొని వచ్చి ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చునని వెల్లడించారు. మోనో ప్రకారం భోజనం, విశాలమైన ఆటస్థలం, చక్కటి విద్యాబోధన, తల్లిదండ్రులు, సంరక్షకులు వారానికి ఒక రోజు వచ్చి తమ పిల్లలను చూసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతీ రోజు వ్యాయామం, యోగా ఉంటుందన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థినులు కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ వారం ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాలకు వచ్చి సంప్రదించవచ్చునని నాగసుశీల తెలియజేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్ద పేట : కొప్పిశెట్టి వెంకటేష్




నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందనడానికి నిదర్శనం కొద్ది రోజుల్లో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకమేనని అందుకు అదే నిదర్శనం అని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనబడి -మనభవితతో ప్రతి పాఠశాల అభివృద్ధిలో భాగంగా మండల కేంద్రమైన వెంకట్ నగర్ కాలనీ ఎంపిపిఎస్ (ఈబీసి) పాఠశాలకు మంజూరైన 16 లక్షలు పాఠశాల అభివృద్ధికి ఉపయోగించడంతో పాటు ఆ నిధులతో పాఠశాలకు అవసర మగు, మరుగుదొడ్లు, త్రాగునీరు, ఫర్నిచర్, గ్రీన్ బోర్డు, విద్యుత్ సదుపాయాలు,ప్రహరీ గోడ తదితర పనులు గత పాఠశాల అభివృద్ధి కమిటీ శత శాతం పూర్తి చేయడం మంచి పరిణామని వారిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులుకు, పాఠశాల అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ అడ్డూరి సునీత లను సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఆదేశాలు మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ప్రతి పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు అందజేయాలని కంకణం కట్టుకున్నారని, దీనిలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారని, ప్రతి గ్రామానికి నిధులు సమకూర్చడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎప్పుడు లేని విదంగా అన్ని ప్రాంతాల్లో రూపురేఖలు మారుస్తున్నారని అన్నారు. ఇప్పటికి అభివృద్ధికి నోచుకోని గ్రామీణ ప్రాంతాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు.ఈ కార్యక్రమం లోపాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సౌజన్య కుమారి, పట్టణ టీడీపీ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు,సీనియర్ నాయకులు అప్పలరాజు,కొప్పిశెట్టి వీరబాబు, అడ్డూరి గంగాధర్,కొల్నాటి అప్పారావు,బద్రి, సాయి, సతీష్ పాల్గొన్నారు.

## ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై ఏప్రిల్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించకపోతే

## మన్యం నిరవధిక బంద్కు పిలుపు - రాష్ట్ర ప్రభుత్వానికి సమావేశంలో సంఘాలు హెచ్చరిక



పాడేరు,ఏప్రిల్21,ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాలలతో సమావేశం శ్రీ మొదకొండమ్మ ఆలయం సమావేశం మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కంబిడి నీలకంఠంలి మాట్లాడుతూ ఆదివాసీలకు చారిత్రక అన్యాయం జరుగుతుంది. గిరిజన సంక్షేమ శాఖలో 881 పోస్టులకు కేవలం 42 పోస్టు మాత్రమే ఆదివాసీలకు కేటాయించడం తీవ్రమైన దారుణం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో హామీ ఇచ్చారని, హామీ పై నమ్మకం తో ఇప్పటి వరకు వేచిచూశామని అన్నారు.కానీ మెగా డీఎస్సీలో ఆదివాసులకు జరిగిన అన్యాయం పై ఆదివాసీల్లో తీవ్రమైన ఆందోళన తో గిరిజనులు ఉన్నారని అన్నారు. ఏ.పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ మాట్లాడుతూ నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్దరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయాలని కోరారు. డి.ఎల్. ఓ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.మాణిక్యం మాట్లాడుతూ ఉద్యమం ద్వారానే సమస్య పరిష్కారం కానుందని, యువత ను, ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకొని ఉద్యమం లో రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయకపోతే నిరవధిక బంద్ నిర్వహిస్తామని అన్నారు.ప్రభుత్వం దిగివచ్చే వరకు బంద్ విరమణ చేయమని అన్నారు.ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పల నరసలి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ యువతను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని నిర్వహిందాం అన్నారు.బి.టి. ఏ జిల్లాఅధ్యక్షుడు వల్ల వెంకట రమణ మాట్లాడుతూ భవిష్యత్ లో ఆదివాసీ లకు ఉపాధి,ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ లు కోల్పోయిన ప్రజలు చిప్ లేబర్ లుగా మారుతారని అన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ ఉద్యోగ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు కుడుముల కాంతారావు మాట్లాడుతూ ఏజెన్సీ మొత్తం దిగ్బంధం చేస్తేనే ఆదివాసీ రిజర్వేషన్ సాధన సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు ఎస్.ధర్మాన పడల్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరావు,, సి.పి.ఎం మండల కార్యదర్శి ఎల్.సుందరరావు, ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షుడు రాజబాబు,ఎస్.ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ, సలీం బిటిఏ జిల్లా నాయకులు, కృష్ణారావు ఏపీటీఎఫ్ నాయకులు, భాను కాంగ్రెస్, గంగాధర ఎపిజిఎస్, గుంజునాయుడు ఆదివాసి మహాసభ, సుందర్రావు సిఐటియు, వి రమేష్, సిహెచ్ నాగేశ్వరరావు యుటిఎఫ్, రాజుబాబు డీఈవో ఏపీ, టి రామకృష్ణ, డియర్ రంజిత్, రాజబాబు ఆదివాసి సేన, శ్రీలత, సూర్యచంద్రరావు, ధర్మానపడాల్ ఆదివాసి గిరిజన సంఘం, ధనుంజయ్, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## దేవత మూర్తుల విగ్రహాల పాడేరులో ఊరేగింపు

పాడేరు,ఏప్రిల్21,ప్రభాతవార్త



పాడేరు శ్రీ పూర్ణ పుష్కలంబ సహిత అయ్యప్ప స్వామి వారి ఆలయం లో శ్రీ సోమనదేశ్వర స్వామి,శ్రీ రామ సహిత శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామి,షిర్డీ సాయిబాబా,శ్రీ మహాలక్ష్మీ అమ్మ వార్ల నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా సోమవారం పాడేరు సాయిబాబా ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను ఉరేగింపుగా ఆలయ వరకూ తీసుకు వచ్చారు. పాడేరు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ కొట్టగుల్లి సుబ్బారావు ఆద్వర్యంలో దేవతా మూర్తుల విగ్రహలను మంగళ వాయిద్యాలతో భక్తుల సమక్షంలో తీసుకు వచ్చి అయ్యప్ప స్వామి ఆలయంలో ఉంచారు.ఈ విగ్రహాలను ఈ నెల 23 వ తేదీన ప్రతిష్టించనున్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కొట్టగుల్లి సుబ్బారావు,పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు భక్తులు వ్యాపారులు పాల్గొన్నారు.



## గీత కార్మికుడికి ఆర్థిక సహాయం

నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

చెట్టుపై నుంచి పడిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన గీత కార్మికుడు మండలంలోని చిన్నదొడ్డిగళ్ళకు చెందిన దొంగల శ్రీను కుటుంబానికి మండలంలోని హెటిరో కంపెనీలో పనిచేస్తున్న ఫాబ్రికేషన్ సిబ్బంది ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి 18,300 ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## మా భూములు సర్వే చేయడానికి వీలు లేదు: రైతులు వినతి





నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని జానకయ్య పేట రెవిన్యూ పరిధిలో ఏపీఐఐసీ సేకరించే భూముల్లో భాగంగా రైతులు అభిప్రాయం లేకుండా సర్వే చేయడం వీలు లేదని, భూము లు ఇచ్చే ప్రసక్తే లేదని ఆ గ్రామ రైతులు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. సోమవారం సర్పంచ్ కురందాసు సింహాచలం నాయకత్వంలో కురుందాసు అప్పలరాజు, దేవర సత్తిబాబు, మామిడి బాబ్జి, పంపనబోయిన తులసీరావ్, కురందాసు నాగరాజు, దేవర రామకృష్ణ, కరక నానాజీ ,దేవకు బాబ్జి ,చందక శివ పలువురు గ్రామస్తులు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తికి కలసి గోడు వినిపించుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

## ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ అమలుకు ఆర్డినెన్స్ తీసుకురావాలి

పాడేరు,ఏప్రిల్21,ప్రభాతవార్త

ఐ.టి.డి.ఏ పాలక వర్గ సమావేశం వద్దకు నిరసన తెలిపిన ఆదివాసీ గిరిజన సంఘం,ఎస్.ఎఫ్. ఐ, ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులను అడ్డుకున్న పోలీసులు. ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఏజెన్సీ ప్రాంత స్థానిక ఆదివాసీలకు నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్దరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పల నరస, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సురేంద్ర డిమాండ్ చేశారు. గిరిజన సంఘం జిల్లా కార్యాలయం నుండి ఐ.టి.డి.ఏ వరకు నిరసన ర్యాలీ నిర్వహించగా, పోలీసులు మూడు చోట్ల అందుకున్నారు. అయినా తోసుకుంటూ ఐ.టి.డి.ఏ వరకు ప్రదర్శన రాగా పోలీసులు అడ్డుకోవడంతో రోడ్కు అడ్డంగా దిగ్బంధం చేశారు. ఫలితంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వద్దకు ప్రతినిధులు బృందం తీసుకొని వెళ్లి వినతిపత్రని అందించారు. మీడియాతో నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మెగా డిఎస్సీ ద్వారా 16,347 టీచర్పోస్టులు భర్తీకి నిన్న రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. మెగా డీఎస్సీలో ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం జరిగింది. 889 గిరిజన సంక్షేమ శాఖ పోస్టుల్లో ఆదివాసీలకు కేవలం 57 పోస్టు మాత్రమే ఆదివాసీలకు కేటాయించడం దారుణం. నోటిఫికేషన్ లో 5వ షెడ్యూల్డ్ ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ అమలుపైస్పష్టత ఇవ్వలేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంవల్ల ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. సుప్రీంకోర్టురద్దు చేసిన నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణకు గత రాష్ట్ర ప్రభుత్వం 5వ షెడ్యూల్డ్ క్లాజ్ (2) ప్రకారంచట్టబద్ధత కల్పిస్తామని ట్రైబల్ అడ్వాయిజరీ కౌన్సిల్ (టిఏసి) లో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన సంక్షేమశాఖ సిఫార్సుచేసింది. కానీ ఏనాడు ఆదివాసులకు100% శాతం ఉద్యోగ రిజర్వేషన్కు చట్టబద్ధత గూర్చి ప్రస్తావన చేయలేదు. పునరుద్ధరణకు కనీసం ఎటువంటి చర్యలకు ఉపక్రమించక పోవడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకుభద్రత, రక్షణ, పరిపాలన బాధ్యత గూర్చి స్పష్టంగా పేర్కొనబడినది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ఏ ఉత్తర్వులైనా 5వ షెడ్యూల్ క్లాజ్(1) (2) ప్రకారం గవర్నర్, టి.ఏ.సి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. రాజ్యాంగ స్ఫూర్తిని తమ ప్రభుత్వం కాపాడాలి.ఆదివాసులకు ప్రత్యేక భాష సంస్కృతి ఉంది. ఆదివాసీ భాష రాని ఉపాధ్యాయులను ఏజెన్సీలో నియమించడం వల్ల ఆర్టికల్29,32 ఉల్లంఘించినట్లవుతుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికేతరులతో తమ ప్రభుత్వం కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుభర్తీ చేయడం వల్ల ఆదివాసీలు ఉద్యోగం పొందుతామనే ఆశ, నమ్మకం కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలవైపు మొగ్గుచూపుతున్నారు.1/70 చట్టం ప్రకారం స్థిర నివాసానికి అనుమతులు లేని వారు 2% శాతం మాత్రమే ఉన్న గిరిజనేతరులకు 95% పోస్టులుభర్తీచేయడం, 98 శాతం మంది వున్న ఆదివాసుల కోసం కేవలం 6 శాతం పోస్టులు మాత్రమే కేటాయించి భర్తీ చేయడం తగదు.తమ ప్రభుత్వం వెంటనే జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్తో పాటు ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు భద్రతా, భరోసా కల్పించిఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ జారీ కి ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆదివాసీ గిరిజన సంఘం కోరుతుంది. ఈ క్రమంలో జిల్లా కార్యదర్శి పి బాల్ దేవ్, జిల్లా అధ్యక్షుడు ధర్మాన పడల్,ఎస్.ఎఫ్. ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ప్రధాన కార్యదర్శి జీవన్, ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.




## ఆసుపత్రిని తనిఖీ చేసిన క్షయ నివారణ అధికారి బాలాజీ



నక్కపల్లి,ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న నక్కపల్లి యాపి పడకల ఆసుపత్రిని జిల్లా క్షయ నివారణ, ఎయిడ్స్ కంట్రోల్, కుష్టి వ్యాధి నివారణ అధికారి ఎం.ఎస్.వి కే .బాలాజీ సోమవారం తనిఖీ చేశారు. ఐసిటిసి సెంటర్లో రికార్డులు పరిశీలించారు. జిల్లాలో క్షయ, కుష్ఠ నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు చాలామందికి పింఛన్ వస్తున్నాయి అని చెప్పారు. అర్హత ఉన్నవారికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వ్యాధిగ్రస్తులకు ప్రతినెల దాదాపు పదివేల రూపాయలు విలువైన మందులు అందిస్తున్నామని తెలిపారు. దీనిద్వారా ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటాయని చెప్పారు. రికార్డులు పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకులను అభినందించారు.

## గంధ అమావాస్య ఉత్సవాలకు సహకరించండి : సీఐ రామకృష్ణ





నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గంధ అమావాస్య పండుగను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ గ్రామస్తులు భక్తులు సహకరించాలని సిఐ ఎల్. రామకృష్ణ సూచించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఉత్సవ కమిటీ సభ్యులతో చర్చించారు. ప్రశాంతమైన వాతావరణంలో జరిపేందుకు సహకరించాలని, అందుకు పోలీసులు సహకారం అందిస్తామని ఎక్కడ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా ప్రయత్నించాలని కోరారు. అందుకు ఉత్సవ కమిటీ ముందుకు రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సై విభీషణరావు ఉన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

కు:
1. బలిరెడ్డి వెంకట రమణ, తండ్రి: బలిరెడ్డి అప్పారావు, 12 134/ఎ, సత్య నగర్, సాయి గణేష్ అపార్ట్మెంట్, పెందుర్తి మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. జి. జనార్ధన రాజు, శ్రీ చైతన్య ట్రావెల్స్, 43 20 44, దొండపర్తి, టియస్ఎస్ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530060.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

కెనరా బ్యాంక్, చినవాల్తేర్ బ్రాంచ్ (13582) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ బలిరెడ్డి వెంకట రమణ, జి. జనార్ధన రాజు వారిని బకాయి రూ. 9,41,539.58 (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఒక వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, చినవాల్తేర్ బ్రాంచ్ అధీకృత అధికార 03.02.2025 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 09.04.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం స్వాధీనత నోటీసును వార్త (తెలుగు) & ది హన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.12.04.2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 03.02.2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 9,41,539.58 (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఒక వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారి నుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు. ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.చట్టం/ అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 16-04-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda 117
బ్యాంక్ ఆఫ్ బరోడా
ఆశీల్మెట్ట బ్రాంచ్
ప్లాట్ నెం.103, డి.నెం.47-7-41, 4వ లేన్, ద్వారకానగర్, డైమండ్ పార్క్ దగ్గర, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం - 530016, ఫోన్: 91-0891-2754240, ఇ-మెయిల్: asilme@bankofbaroda.com

(Appendix-IV) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీల్మెట్ట బ్రాంచ్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ మట్టా సూర్య తేజ్, తండ్రి: పుల్లయ్య, నివాస డి.నెం. 38-33-27, ఆంధ్రకేసరినగర్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, మర్రిపాలెం, విశాఖపట్నం - 530018, ఆంధ్రప్రదేశ్ మరియు సహ-ఋణగ్రహీత: శ్రీమతి మట్టా సునీత, భర్త: సూర్యతేజ్, నివాస డి.నెం. 38-33-27, ఆంధ్రకేసరినగర్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, మర్రిపాలెం, విశాఖపట్నం - 530018, ఆంధ్రప్రదేశ్ వారు తేది 09.02.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 27,71,994.61 + అమకూడని వడ్డీ రూ.68,340.81 + వర్తించని వడ్డీ రూ.23,939.99 మరియు తేది 10.02.2025 నుండి వర్తించని వడ్డీ, చట్టపరమైన, ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమును సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ తేది.12.02.2025న డిమాండ్ నోటీసును జారీచేసినారు.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు చట్టం నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది.19.04.2025న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు & యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలసిన బాకీ మొత్తము తేది 09.02.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 28,64,275.41 (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై నాలుగు వేల రెండు వందల డెబ్బై ఐదు రూపాయలు మరియు నలభై ఒక్క పైసలు మాత్రమే) + తేది 10.02.2025 నుండి వర్తించని వడ్డీ, చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారులు తమ సెక్యూర్డ్ ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూలు-ఎ: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గాజువాక మండలం మరియు సబ్ రిజిస్ట్రీ పరిధి, తుంగ్లాం గ్రామం, సర్వే నెం.13/2పి, 9/1పి, 9/2పి, 9/3పి, 9/4పి & 9/5పి లోని 45.54 చ॥గ॥ లేదా 38.08 చ॥మీ॥ విస్తీర్ణంలో స్థలం యావత్తు. మొత్తం స్థలానికి హద్దులు: తూర్పు: సర్వేనెం: 9/1పి,9/2పి,9/3పి,9/4పి & 9/5పి లోని స్థలం, దక్షిణం: సర్వే నెం: 9/5పి లోని స్థలం, పడమర: 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్రతిపాదిత 40 అ॥ల వెడల్పు రోడ్డు.

షెడ్యూలు-బి: గ్రీన్ సిటీ హోమ్స్ నందు ఉమ్మడి ఏరియాలు, స్టిల్ట్ ఫ్లోర్లోని కార్ పార్కింగ్ ఏరియాతో కలుపుకొని మూడవ అంతస్తులోని 1100 చ॥అ॥ల నిర్మాణపు ఏరియా గల ఫ్లాట్ నెం. బి2-406. హద్దులు: తూర్పు: బహిరంగ ప్రదేశం, దక్షిణం: బహిరంగ ప్రదేశం, పడమర: వరండా, ఉత్తరం: బహిరంగ ప్రదేశం. సేల్ డీడ్ నెం. 115/2018 తేది 08.01.2018 ప్రకారం ఈ ఆస్తి శ్రీమతి మట్టా సునీత, భర్త: సూర్యతేజ్ పేరున గలదు.

తేది : 19-04-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ఐ నారాయణ రావు



కురుపాం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కురుపాం బస్టాండ్ సమీపంలో వాయుపుత్ర సేవా సంఘం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ ఐ పి.నారాయణ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి, ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన వాయుపుత్రా సేవా సంఘ సభ్యులకు అభినందించారు. వాయుపుత్ర సేవా సంఘ సభ్యులు గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే మరికొన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలనిన్నారు. వాయుపుత్ర సేవా సంఘం నిర్వాహకులు బోటు అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో చల్లని మజ్జిగ పంపిణీ, మినరల్స్‌తో కూడిన చల్లని మంచినీటిని పంపిణీ చేస్తామని తెలిపారు. కళింగ కోమటి జిల్లా అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త కురుపాం కళింగ వైశ్య సంఘము అధ్యక్షులు కొత్తకోట రవీంద్ర కుమార్, శ్రీనివాసరావు, గెంబలి ప్రదీప్ కిరణ్, విద్యాసాగర్, బోటు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## తంగుడిబిల్లిలో బడిబాట ప్రచార ర్యాలీ

నెల్లిమర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరిక కు సంబంధించి బడిబాట పేరిట తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పిల్లలు కలిసి గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. ముందుగా తంగుడుబిల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యా యులు రొంగలి సత్యం బడిబాట ప్రచార కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. ధనాన్నపేట, కోరాడ పేట, ఏటి అగ్రహారం గ్రామాలకు వెళ్లి అక్కడ గల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను, ఉపాధ్యాయులను కలిసి తంగుడుబిల్లి ఉన్నత పాఠశాలలో చేరమని తంగుడు బిల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.

## శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం ముఖ్యం- ఎంపీడీవో



శృంగవరపుకోట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

శారీరక మానసిక ఎదుగుదలకు మంచి పోషకాహారం ముఖ్యమని ఎంపీడీవో సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం ఎస్.కోట ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ ఎం.ఉమ ఆధ్వర్యంలో పోషక పక్వాడ ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈఓపిఆర్డీ లక్ష్మీ,సూపర్ వైజర్లు కె.దేవి, పి.సుశీల, నాగరత్నం, విమల,సునీత, క్రిష్ణవేణి, అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎం,ఎంఎస్ కేలు పాల్గొన్నారు.

## కొబ్బరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : లోక్ సత్తా పార్టీ

శృంగవరపుకోట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త



చనిపోయిన కొబ్బరి మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటేందుకు అలాగే పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీప్లాంటింగ్ అండ్ రెజ్యూవినేషన్ ఆఫ్ కోకోనట్ గార్డెన్ స్కీంతో జిల్లా కొబ్బరి రైతులను ఆదుకొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లోక్ సత్తా పార్టీ జిల్లా కార్యదర్శి కాండ్రేగుల ప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ పరిధిలో గల కొబ్బరి రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూలీలు కొరత వల్ల వ్యవసాయాన్ని సకాలంలో చెయ్యలేక ప్రస్తుతం రైతులు ఉద్యాన పంటల వైపు మళ్ళి కొబ్బరి సాగు చేస్తున్నారని తెలిపారు. కొబ్బరి రైతులు రాము, బీసెట్టి స్వామి నాయుడు, రామ వెంకట సత్యనారాయణ, ఎల్లపు స్వరూప్, సైతం నాయుడు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



నెల్లిమర్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని సారిపల్లి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న శ్రీ మద్విరాట్ జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామివారి నూతన దేవాలయంకి నెల్లిమర్ల నియోజకవర్గ నాయకులు లక్ష్మణరావు కుమారుడు బొత్స చైతన్యబాబు లక్ష రూపాయిలు విరాళంగా అందజేశారు. ఈ సొమ్మును ఆలయ కమిటీ ప్రతినిధులకు చైతన్య బాబు సోమవారం అందజేశారు. ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు,గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. చైతన్య బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించాలి : ఎంఈఓ సామల సింహాచలం

బలిజిపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



ప్రైవేటు అన్‌ఎయిడ్డ్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద, బలహీన వర్గాల పిల్లల కోసం ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు ఉచిత ప్రవేశాల కోసం కేటాయించాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం అన్నారు. సోమవారం ఎంఈఓ కార్యాలయంలో మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్స్‌తో ఈ అంశంపై సమావేశం నిర్వహించారు. ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లకు ప్రవేశాలు ఉచితంగా కల్పించాలని ఈ సీట్లకు సంబంధించిన ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. ఏపీ విద్యా హక్కు చట్టం ప్రకారం 2025- 26 విద్యా సంవత్సరానికి ఈనెల 28 నుండి మే 15 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## గొటివాడ గ్రామ ముత్యాలమ్మతల్లిని సందర్శించుకున్న ప్రభుత్వ విప్

కురుపాం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



కురుపాం మండలం గుడివాడ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి అమ్మవారి పండగ 13వ వార్షికోత్సవంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సోమవారం పాల్గొన్నారు. గొటివాడ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు తిమ్మక్క సుందర్ రావు, వాసు, ధర్మారావు, ఎన్ హరిత గొటివాడ గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి తమ కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి మొక్కును చెల్లించారు. ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపారు. రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, నాయకులు ముద్రాపు పురుషోత్తం నాయుడు, పొట్నూరు వెంకట్ నాయుడు, విజయకుశలం, కోట సుమన్, అద్దాకుల నరేష్,చండక రామకృష్ణ, స్థానిక సర్పంచ్, గొటివాడ గ్రామ పెద్దలు, మహిళలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో చేరండి

బాడంగి, ఏప్రిల్ 21,ప్రభాతవార్త



బాడంగి మండల కేంద్రంలో గల పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది మరియు స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులతో ర్యాలీ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాలకు అనుబంధంగా నూతనంగా నిర్మించిన బాలికల వసతి గృహంలో చేరేటానికి జిల్లాలో 6వ నుండి10 వరకు చదువుతున్న బాలికలకు, బిసి, ఎస్సీ, ఎస్టీ బాలురకు వేరుగా ఉచిత వసతి కోసం కూడా ప్రవేశాలు కల్పిస్తున్నామని, పేద, అనాథ, దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా సైకిల్స్, స్కాలర్‌షిప్ అందజేయటం వంటి సౌకర్యాలతో రుచికరమైన భోజనంతో పాటు పూర్తి రక్షణతో కూడిన ఉచిత వసతి కలదన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవధాన్యాలు వేయడం ద్వారా భూసారం పెరుగుతుంది..



బాడంగి, ఏప్రిల్ 21,ప్రభాతవార్త

బాడంగి మండలంలో గజరాయునివలస గ్రామంలో ఉపాధి హామీ పనులు దగ్గర రైతులు, మహిళా రైతులతో మీటింగ్ పెట్టి నవధాన్యాల గురించి వాటి ఉపయోగాలు గురించి చెప్పడం జరిగింది. నవధాన్యాలు వేయడం ద్వారా భూసారం పెరుగుతుంది. వానపాములు అభివృద్ధి చెందుతాయి, కలుపు తగ్గుతుంది. ప్రధాన పంటకు అందుతాయని యూనిట్ ఇంచార్జి రమణ చెప్పడం జరిగింది. అలాగే ఐసిఆర్‌పీఎస్ టి.హైమ, ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

రామభద్రపురం, ఏప్రిల్ 21,ప్రభాతవార్త



పిల్లలకు పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని సిడీపీఓ రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని కాగాం గ్రామంలో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడీఎస్ సిడీపీఓ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషకాలు ఎక్కువగా ఉండే పోషకాహారం తీసుకోవాలన్నారు. సూపర్ వైజర్ వెంకటలక్ష్మి, జడ్పీటీసీ బూర్లు, వైస్ సర్పంచ్ అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తుకు ప్రణాళిక చేసుకోవాలి : తహశీల్దార్ ఏ.సులోచన రాణి



రామభద్రపురం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

స్థానిక రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష వారి ఆదేశాల మేరకు రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్న్ షిప్-2025 పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లను పంపిణీ చేయడం జరిగింది. స్థానిక తహశీల్దార్ సులోచన రాణి, ఎంఈఓ-1 ఏ.తిరుమల ప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు కె.కామేశ్వరరావు ఒకేషనల్ టీచర్స్ టీ.కిరణ్ కుమార్, ప్రమీలాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంఈఓ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఒకేషనల్ టీచర్ (ఐటీ/ ఐటిఈఎస్) కిరణ్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఐటి/ఐటిఈఎస్ శిక్షణకు 32 మంది పదవ తరగతి విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం.నాగభూషణ రావు, స్టాఫ్ సెక్రటరీ ఆర్ ప్రభాకరరావు, ఉపాధ్యాయులు కె.దాలినాయుడు, ఎం.మురళీధర్ రావు, యస్ శ్రీనివాసరావు, రఘు మాస్టర్ పాల్గొన్నారు.

## ఒడిస్సా పథకాలు వద్దు బాబాయ్ వద్దు : గిరిజనులు



సాలూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఒడిస్సా సరిహద్దులో ఉన్న వివాస్పద గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులను ఒడిస్సా అధికారు లు వేధింపులకు గురిచేయడంతో ఆ సర్కార్ ఇచ్చే పథకాలు మాకు వద్దు బాబాయ్ వద్దు అని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేసారు. సోమవారం గంజాయి భద్ర, ధూళిభద్ర, ఎగుసెంబి, దిగివసెంబి పనుకులోవ ఇంకా నేరేళ్ళవలస గిరిజనులు మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొరను కలసి తమను ఒడిస్సా అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని తమ బాధను వెళ్లగక్కేరు. వైసిపి నాయకులు దండి శ్రీను,ఎన్ కళ్యాణ్, పెద్దబీసు,చిన్నబీసు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిన్నాంలో ఉచిత కంటి వైద్య శిబిరం



గజపతినగరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని జిన్నాం గ్రామంలో ఈనెల 22వ తేదీ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యదర్శి రేవంత్ సోమవారం తెలిపారు. గ్రామంలోని రామాలయం వద్ద ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ శిబిరం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సహకారంతో జరుగుతున్న ఈ శిబిరంలో కంటి సంబంధిత సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.

## పంటల వ్యర్థాలను కాల్చి వేయవద్దు



పాచిపెంట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

పంటలు వ్యర్థాలను తగులు పెట్టకుండా రోటవేటర్ సహాయంతో నేలలో కలుపుకున్నట్లయితే సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తగుల పెట్టడం వలన భూమి వేడెక్కి మట్టి కణాలు నశించిపోతాయని వాతావరణం కాలుష్యం పెరుగుతుందని ఏ.వో కే తిరుపతి రావు రైతులకు సూచించారు. మండలంలో సరైయవలస రెట్లపాడు గ్రామాలలో పంటలను పరిశీలించారు రైతులు మొక్కజొన్న వ్యర్థాలను పొలాల్లో కాలుస్తున్నారని మొక్కజొన్న కాడ, పొట్టులో అనేక పోషక నిల్వలు ఉంటాయని వీటిని భూమిలో కలుపుకోవాలని అన్నారు. ఎల్ వన్ సిఆర్పి సూర్యారావు గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి గణేష్ ఐసిఆర్పి సుకరమ్మ రైతులు పాల్గొన్నారు.

## ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

గరివిడి, ఏప్రిల్,21 ప్రభాతవార్త



ధ్యానంతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాస రావు అన్నారు. స్థానిక టీఎస్ఎన్ రాజు కళ్యాణ మండపంలో ఉచిత ధ్యాన ఆరోగ్య శిక్షణా శిబిర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కు, ఉల్లాసానికి ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. తొలుత ధ్యాన శిక్షణా శిబిరాన్ని జెడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వివిఎస్ఎస్ఎన్ గుప్తా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉచిత ధ్యాన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏపి సర్కార్‌కు దమ్ములేదనడం బాధాకరం : మాజీ డి సీఎం

సాలూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిస్సా వివాదాస్పద గ్రామాలలో ఉన్న గిరిజనులను భయందోళనలకు గురిచేయడమే కాకుండా ఏపి గవర్నమెంట్ అధికారులకు దమ్ము, ధైర్యం లేదని ఒడిస్సా అధికారులను అనడం చాలా బాధాకరమని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. సోమవారం ఆయన నివాసం వద్ద మీడియా పత్రికా సమావేశంలో మాట్లాడారు.ధూళిభద్ర, ఎగువ సెంబి, దిగువసెంబి పలు గ్రామాల గిరిజనులు తమను ఒడిస్సా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని స్పష్టం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అలాగే గిరిజన మంత్రి సంధ్యారాణి వెంటనే స్పందించి అక్కడ నివసించే గిరిజనులకు న్యాయం చేకూర్చాలని కోరారు. వైసీపీ నాయకులు దండి శ్రీను,ఎన్ కళ్యాణ్ పెద్దబీసు, చిన్నబీసు ఇంకా పెద్దగెత్తును గిరిజనులు పాల్గొన్నారు.

## పార్వతీపురం మన్యం జిల్లాకి విచ్చేసిన సోము వీర్రాజు



పార్వతీపురం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

అంబేద్కర్‌పై సెమినార్లో భాగంగా భారతీయ జనతా పార్టీ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ కార్యవర్గ సభ్యులు రెండవసారి శాసనమండలికి ఎన్నికైనటువంటి సోము వీర్రాజు ముఖ్యవక్తగా పార్వతీపురం మన్యం జిల్లాకి విచ్చేసారు. వారికి సాల్వాతో సత్కరించిన గరుగుబిల్లి మండలం అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ మరియు సీనియర్ నాయకులు పెదిరెడ్డి గౌరునాయుడు, కొమరాడ మండల అధ్యక్షులు ద్వారపురెడ్డి సురేష్ గరుగుబిల్లి మాజీ మండల అధ్యక్షులు తుమ్మగుంట శంకర్ రావు, ప్రసాద్, సింహాచలం, సత్యనారాయణ, కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొనడం జరిగినది.

## భూమి ఆరోగ్యమే- మన ఆరోగ్యం

గరుగుబిల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త



గరుగుబిల్లి మండలం సంతోష పురం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయం చేస్తు న్న రైతులతో నవధాన్యాలు సాగు ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగినది. భూమిపై ఏ విధమైన రసాయనిక ఎరువులు - పురుగు మందులు వాడకుండా సహజంగా లభించే వనరులను ఉపయోగించు కోవడం వలన మన ఆరోగ్యాలు బాగుంటాయని ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు అనుకూలంగా పడుతున్నందున ఒక ఎకరానికి 25 నుంచి 30 రకాలు నవధాన్యాలు తొలకరి జల్లులు ముందు వేసుకోవడం వలన బూమి సారవంతం చెందుతుందన్నారు. ఎన్ఎఫ్ఎ జి.అన్నపూర్ణ, మండల ఇన్చార్జి వి.పోలినాయుడు, డి.వెంకట్ నాయుడు, బ్రహ్మ సిబ్బంది రైతులు పాల్గోన్నారు.



## వైభవంగా ఎల్ కోట శ్రీ పట్టాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ పూజలు

లక్కవరపుకోట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీ లోని సంగం వీధిలో గల గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మ తల్లి నూతన ఆలయ 3వ వార్షి కొత్సవాన్నీ ఆలయ కమిటీ ఆధ్వర్యములో వైభవంగా నిర్వహిస్తున్నారు సోమ మంగళ వారాలలో ప్రత్యేక పూజలలో భాగంగా సోమవారం వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యములో ఉదయం విగ్నేశ్వర పూజ పుణ్య హవచనం కలస స్థాపన అమ్మ వారికి ప్రత్యేక అర్చన నిర్వహించారు. అమ్మవారి భక్తులు పాల్గొన్నారు. మంగళవారం అమ్మవారికి కుంకుమార్చన దుర్గా హెూమం నిర్వహిస్తారని ప్రసాద పంపిణీ చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## వైభవంగా శ్రీ కోటమ్మ తల్లి ఆలయ 9వ వార్షికోత్సవం

లక్కవరపుకోట, ఏప్రిల్ 21,ప్రభాతవార్త



ఎల్ కోట మండల కేంద్రం పెద్ద హరిజన వీధిలో వెలసిన శ్రీ కోటమ్మ తల్లి ఆలయ 9 వ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన తీర్థం లో ప్రజలు ఉత్సాంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సోమవారం బాలనాగమ్మ బుర్రకథ ఏర్పాటు చేయగా 22వ తేదీ కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాన్నీ ఏర్పాటు చేసినట్లు కమిటి సభ్యులు తెలిపారు

## సంత కోనేరు చెరువులో చేపలు మృతి



కురుపాం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

కురుపాంలో గల సంత కోనేరు చెరువులో చేపలు మృతి చెందాయి సోమవారం ఉదయం వేటకు వెళ్లిన మత్స్యకారులకు ఈ దృశ్యం కనిపించడంతో లబో దిబోమని అన్నారు. గ్రామానికి చెందిన డ్రైనేజ్ వాటర్ చెరువులో కలియట వలన చేపల మృతి చెందాయని భావిస్తున్నారు. దీనిపై స్పందించిన కురుపాం పంచాయత్ అధికారులు ఉప సర్పంచ్ చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. మత్స్యకారులతో చర్చించిన అధికారులుచెరువులోకి డ్రైన్ వాటర్ వెళ్లకుండా వెంటనే చర్యలు తీసుకుంటున్నట్టు పంచాయతీ కార్యదర్శి వెంకటనాయుడు,ఉప సర్పంచ్ అదిల్ తెలిపారు. మత్స్యకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు

## రెవెన్యూ, పోలీసుల ఏకపక్ష నిర్ణయాలు సరికాదు

పార్వతీపురం, ఏప్రిల్21, ప్రభాతవార్త



రెవెన్యూ పోలీస్ వ్యవస్థలు కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని అటువంటి చర్యలను ఉన్నతాధికారులు నిలువరించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మూడడ్ల కృష్ణమూర్తి అలాగే సిపిఎం ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు తదితరులు డిమాండ్ చేశారు. సోమవారం సంఘాల ఆధ్వర్యంలో పునరావాస గ్రామాలకు చెందిన కుటుంబాలు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అంద జేసి సమస్య తీవ్రతను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ స్పందిస్తూ జరిగిన దానిపై విచారణ చేస్తా మన్నారు. కార్యక్రమంలో సిపిఎం వాటి అనుబంధ సంఘాల రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్ల కేటాయింపు

మక్కువ ఏప్రిల్ 21 ప్రభాతవార్త



ప్రతి ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఒకటవ తరగతిలో బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించమని ఎంఈఓ పెంట సత్యనారాయణ తెలిపారు. ఏప్రిల్ 19 నుండి 26 తేదీ వరకు అప్లై చేయాలనుకున్న విద్యార్థులు వివరాలను విద్యాశాఖ వెబ్సైట్ ద్వారా నమోదు చేయాలన్నారు. 2025 మార్చి 31నాటికి స్టేట్ సిలబస్ పాఠశాలలో ప్రవేశానికి జూన్ 1 నాటికి 5 సంవత్సరాలు నిండిన వాళ్లు అర్హులని ఆయన అన్నారు. ఆసక్తికర అభ్యర్థులు మే 16 నుండి 20 తేది వరకు గ్రామ వార్డు సచివాలయాల వద్ద డేటాతో పోల్చుకుని అడ్మిషన్లు ఇస్తారన్నారు

## మిమ్స్‌లో అట్టహాసంగా 'కళా క్రిత్వ' వేడుకలు ప్రారంభం

నెల్లిమర్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



నెల్లిమర్లలోని మిమ్స్ వైద్య కళాశాలలో వారం రోజుల పాటు కొనసాగే 'కళా క్రిత్వ' వేడుకలు సోమవారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలను మిమ్స్ లైఫ్ ట్రస్టీ రామకృష్ణరాజు జ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైద్య విద్యలో వత్తిడిని తట్టుకునేం దుకు విద్యార్థులకు ఆటవిడుపుగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు వివరించారు. బాగంగా విద్యార్థులు తమ సాంస్కృతిక కళా నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మిమ్స్ -వైద్య ళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీ కుమార్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురాం, డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్, మెడికల్ సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డా.నీలిమ, ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొనారు.



## నవధాన్యాలు సాగు నేలతల్లికి బాగు ..

లక్కవరపుకోట ఏప్రిల్ 21, ప్రభాతవార్త

నంవధాన్యాల సాగు వలన నేలలో సారవంతం పెరిగి నేల తల్లి బాగుపడి రైతుకు దిగుబడి పెరుగుతుందని ఆటిఎస్ ప్రకాష్ తెలిపారు. సోమవారం మండలంలోని చందులూరు, లింగంపేట యూనిట్ నవధాన్యాలు సాగు చేయడానికి అవసరమైన కిట్స్ చందులూరు ఆర్ ఎస్ కె నందు లింగంపేట యూనిట్ మార్లాపల్లి ఆర్ ఎస్ కె నందు నవధాన్యాల కిట్లును రీజినల్ టీం ప్రకాష్ సమక్షంలో సిద్ధం చేయడం జరిగింది. ఆర్‌టిఎల్ ప్రక్కా మాట్లాడుతూ రైతులందరూ నవధాన్యాలు సాగు చేయాలని నవధాన్యాలు సాగు చేయడం వల్ల భూమి గుల్లభారి భూమిలో పోషకాలు పెరిగి పంటకి అవసరమైనప్పుడు తేమను అందించడంతో పాటు సూక్ష్మ స్థూల అందిస్తాయిని ఆయన తెలియజేశారు. రాష్ట్రస్థాయి అధికారి కృష్ణప్రసాద్,అధిక సంఖ్యలో రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు: ఎంపీడీవో

మక్కువ ఏప్రిల్ 21 ప్రభాతవార్త



సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డిడి స్వరూపా రాణి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులపై ప్రత్యక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పనులు అడిగిన వారందరికీ సకాలంలో పనులు అందించాలని, సరాసరి వేతనం రూ. 300 వచ్చేలా చూడాలని సిబ్బందికి సూచించడం జరిగింది. అలాగే ఉపాధి పనిలో ఎటువంటి అక్రమ వసూళ్లకు పాల్పడినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో ఉపాధి హామీ సిబ్బందికి హెచ్చరించడం జరిగింది. ఎండల దృష్ట్య ఉదయం, సాయంత్రం పనులు పెట్టాలని, పని ప్రదేశాంలో మంచినీరు, నీడ, ఓఆర్ఎస్‌లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ప్రకటనతో నిరుద్యోగుల్లో ఆనందం.. మాట నిలబెట్టుకున్న చంద్రబాబు



చీపురుపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయిల పోస్టుల భర్తీకి డీఎస్సీ ప్రకటన విడుదల చేయడంతో నిరుద్యోగుల్లో ఎనలేని ఆనందం వ్యక్తం అవుతుందిని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం చీపురుపల్లి ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రభుత్వ కొలువుల భర్తీ చేయకపోవడం వల్ల నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశలో ఉండేవారు అన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 16,346 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి : ఎస్సై లక్ష్మణరావు

గజపతినగరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై కే. లక్ష్మణరావు అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని ముచ్చర్ల గ్రామంలో ఆయన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో గంజాయి ఆనవాళ్లు కనిపిస్తే సమాచారం అందజేయాలన్నారు. మత్తు పదార్థాలు భారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అలాగే ఆన్లైన్ బెట్టింగ్ జోలికి వెళ్లరాదన్నారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయం తృతీయ వార్షికోత్సవం



గుర్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలో పోలాయవలస గ్రామండలంలో రామాలయం తృతీయ వార్షికోత్సవ వేడుకలను రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు.ఐ టీడీపీ చీపురు పల్లి నియోజకవర్గం అధ్యక్షులు నాగులపల్లి నారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవ వేడుకలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్థానిక భక్తులు ఆద్యంతం అత్యంత శ్రద్ధాలాశక్తులతో తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఆదివారం ప్రత్యేక పూజలు చేసి, హెూమాలు నిర్వహించారు. సోమవారం అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి పోలాయవలస, తెట్టంగి గ్రామాలకు చెందిన సుమారు రెండు వేల మంది భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భూసార పరీక్ష ఫలితాలు ద్వారా సరైన ఎరువులు వాడొచ్చు

### -వ్యవసాయశాఖాధికారి గోవిందరావు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

రైతులు భూములు నుంచి మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా సరైన ఎరువులు వాడితే పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు అన్నారు. మట్టి నమూనాలు సేకరణలో భాగంగా ఆయన తన సిబ్బందితో కలిసి సోమవారం మండలం సరియాపల్లి గ్రామంలో భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలు సేకరించారు. రైతులు తమ భూములలో భూసార పరీక్షలు చేయించుకోవాలని ఆయన తెలిపారు.మాజీ ఏఎంసీ ఛైర్మన్ వెలమల కామేశ్వరరావు, వీఏఏ ఎస్.ఢిల్లేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు వీల్‌చైర్స్ పంపిణీ



కోటబొమ్మాళి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

స్థానిక భవిత కేంద్రంలో గల ప్రత్యేక అవసరాలు (వికలాంగులు) గల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న వీల్ చైర్స్‌ను సోమవారం మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వికలాంగులైన చిన్నారుల కోసం ప్రభుత్వం ప్రత్యేక వైద్యం, విద్యతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని వీటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాళ్ల సంజీవరావు, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.గోవిందరావు, ఉపాధ్యాయులు జి.పాపారావు, భవిత కేంద్రం ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డును పునరుద్ధరించి వెంటనే పథకాలను అమలు చేయాలి

### -నిర్మాణ కార్మికుల సంఘం మండల కన్వీనర్ పనస రమేష్ డిమాండ్



కొత్తూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి వెంటనే పథకాలను ప్రభుత్వం అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ పనస రమేష్, నాయకులు చిన్నారావు, జి.రాజు, ఎల్.ధనుంజయ, కె.రామారావులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రం కొత్తూరులో జరిగిన సమావేశంలో వారంతా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరిస్తామని చెప్పి సాక్షాత్తు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కూటమి నేతలు ప్రభుత్వం ఏర్పడి 10 నెలలైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు అమలు చేయడానికి పూనుకోవడం విస్మయానికి గురి చేస్తోందని, అలాగే నిర్మాణ కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరిని తేటతెల్లం చేస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. కార్మిక వర్గాన్ని నమ్మించి మోసగించడం పాలకులకు పరిపాటిగా మారిందని అన్నారు. బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి, గతంలో మంజూరు చేసి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లకు వెంటనే నిధులు చెల్లించాలని ఈ సందర్భంగా వారంతా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తోందని, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వాలు వివిధ సందర్భాల్లో అక్రమంగా తీసుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను తక్షణమే తిరిగి చెల్లించాలని డిమాండ్‌చేశారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికుల గృహనిర్మాణాలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సబ్సిడీతో కూడిన రుణం ఇప్పించాలని, ఇతర రాష్ట్రాల్లో అమలుచేస్తోన్న విధంగా భవన నిర్మాణాల కార్మికులకు మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికుల పని కోసం వేచి ఉండే ప్రదేశాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిర్మాణాల్లో ఉపయోగించే వస్తువులపై జిఎస్టీని తగ్గించాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కాకుండా తీసుకొచ్చిన మెమో 1214ను నేటికి రద్దు చేయలేదని అన్నారు. బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి గత ఐదు సంవత్సరాలుగా జిల్లాలోని కార్మికుల కార్యాలయాల్లో మంజూరుచేసి నగదు రాకుండా ఆపేసిన క్లెయిమ్స్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మికులు లక్ష్మణ్, కృష్ణ, కె.శంకర్, సూర్యనారాయణ, ఆనందరావు, బాలరాజు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ నిధులను పక్కదారి పట్టిస్తోన్న కూటమి ప్రభుత్వం

### -వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం పల్లెలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితులు నెలకొని ఉన్నాయని వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మరియు పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రం పాతపట్నంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశానికి పట్టు గొమ్మలు గ్రామాలేనని అలాంటి గ్రామాల్లో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు విడుదల వుతున్న నిధులు గ్రామ పంచాయతీలకు చేరకుండా పక్కదారి పడుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోగా, కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధులు కూడా పక్కదారి పడుతున్నాయని పలువురు సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారన్న సంగతినిఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి కోసం విడుదలైన నిధులను సైతం పక్కదారి పట్టించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ఆమె ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌లు పలు సభల్లో సర్పంచ్‌లకు తగిన గౌరవం ఇస్తున్నామని పదే పదే డబ్బాలు స్టేజీల వరకే పరిమితం చేశారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో సర్పంచ్‌లను పూచిక పుల్లలాగా తీసి వేసి ఒక్క రూపాయి కూడా నిధులు పంచాయతీలకు కేటాయించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆమె మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఆయా స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేయలేదన్నారు. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడేస్తోందని పర్ల అధికార వర్గాల్లో జోరుగా సాగుతుందన్నారు. గ్రామ పంచాయతీలు మండల, జిల్లా పరిషత్ ఖాతాల్లో జమ చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.1,121.20 కోట్లను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నాలుగు నెలలుగా తొక్కి పెట్టిందన్నారు. గతంలో విమర్శలు వచ్చిన తర్వాత తప్పనిసరై స్థానిక సంస్థలకు ఆర్థిక నిధులు విడుదల చేసింది. సర్పంచ్‌లకు నిధులు కొరత వలన తాగునీరు, పారిశుధ్యం, గ్రామ అభివృద్ధి నోచుకోకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వం కేటాయించాల్సిన నిధులు ఇతర అవసరాలకు వినియోగించుకుంటూ కాలయాపన చేస్తోంది. కనీసం త్రాగునీటి సమస్యలను కూడా తీర్చలేని దీనస్థితిలో ఈ కూటమి పాలన ఉందంటూ కూటమి ప్రభుత్వ తీరును ఆమె ఆక్షేపించారు.

## అప్‌గ్రేడ్ వెర్షన్

టెక్కలి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లో భద్రత, సౌకర్యం సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్‌గ్రేడ్‌లను ప్రవేశపెట్టినట్లు టికెఎం సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ హెడ్ వరీందర్ వాధ్వా తెలిపారు. ఈ మేరకు అర్బన్ క్రూయిజర్ వాహనాల శ్రేణి ర్యాలీను ఇక్కడ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి సెల్ఫ్ ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీగా గుర్తింపు పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇప్పటికే 1 లక్ష వాహనాల అమ్మకాలు మైలురాయిని దాటిందన్నారు.

## పెంటూరులో శ్రమదానం

నందిగాం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

పెంటూరు ఎస్సీ వీధిలో అంబేద్కర్ యువ జనసేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. రోడ్లను ఊడ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి.ధర్మారావు, టి.నర్సింహమూర్తి, కోదండరావు, బాబూరావు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## సందడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

నందిగాం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

స్థానిక తెదేపా కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఆదివారం సందడిగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పినకాన అజయకుమార్, మజ్జి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించండి



సీతంపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ప్రజలు అధికారుల దృష్టికి తీసుకు వస్తున్న సమస్యలు సత్వరమే పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం సీతంపేటలో స్థానిక కూటమి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. గిరిజన గ్రామాల్లో త్రాగునీరు ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులను ఎంపీడీఓ పి.కృష్ణారావు, ఈఓపీఆర్‌డి కె.సత్యం దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంధ్యారాణి, మాజీ ఎంపీపీ సవర మల్లయ్య, జిటిడిపి కోఆర్డినేటర్ హెచ్.పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమ విద్య : ఎస్ఎంసి చైర్మన్ పొల్లాయి జోగారావు



కవిటి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య చక్కని ఫలితాలు సాధ్యమవుతున్నావంటూ కవిటి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పొల్లాయి జోగారావు అన్నారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అర్హత గల ఉపాధ్యాయులు ఉన్నారని, వారంతా ఉత్తమ విద్య అందిస్తారని అన్నారు. అలానే ప్రభుత్వం కూడా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులతో పాటు షూస్, అలానే పౌష్టికాహారమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని అన్నారు. కనుక ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రభుత్వ బడిలోనే చేర్పించి ప్రభుత్వ బడులను ప్రోత్సహించాలని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వీధి వీధిలా, వాడవాడలా పర్యటించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరుతున్న విషయం అందరికీ తెల్సిందే. బడిఈడు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించమని ఘంటాపథంగా ఎస్ఎంసి చైర్మన్‌తో సహా టీచర్లు తెలిపారు.

## ఒడియా ప్రథమ భాష సాహిత్య పుస్తకాలు చేరుకున్నాయి



కవిటి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఒడియా మాధ్యమం చదువుతున్న విద్యార్థులకు 2 లక్షల విలువ చేసే 9, 10 తరగతులకు సంబంధించి ప్రథమ భాష ఒడియా సాహిత్య సింధు 1270 పుస్తకాలు, సాహిత్య ధారా 1250 పుస్తకాలు, ఒడియా వ్యాకరణం 2520 పుస్తకాలు ఒడిశా ప్రాంతీయ మాధ్యమిక బోర్డు బరంపురం జోన్ జాయింట్ సెక్రటరీ సుభాష్ చంద్ర బెహరా ఉత్తరాంధ్ర ఒడియా డిఐ దుర్గాప్రసాద్ చౌదరికి నేడు బరంపురం ప్రాంతీయ మాధ్యమిక బోర్డు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఒడియాలింగ్విస్టిక్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాడి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 2025-26కు సంబంధించిన ఒడియా భాష పుస్తకాలు అందించుటకు కృషి చేసిన జాయింట్ సెక్రటరీ సుభాష్ చంద్రబెహరా, ఉత్కళ సమ్మేళన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లడా అద్వైతకుమార్‌పాత్రో, రవీంద్రకుమార్ మిశ్రో, ఉత్కళ సమ్మేళన గంజాయి శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్రతకుమార్ సాహు, దీనబంధు, శ్రీపల్వకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (అపోటా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో చదువుతున్న ఒడియా విద్యార్థులకు సకాలంలో ఒడియా భాష పుస్తకాలు అందించి సహకారం అందిస్తున్న ఒడిశా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రథమ భాష పాఠ్యపుస్తకాలు ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట మందస, పాతపట్నం మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంటుందని మంగళవారం నుంచి ఉపాధ్యాయులు పుస్తకాలు తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ సుభాష్‌చంద్ర బెహరా, ఒడియా డిఐ దుర్గాప్రసాద్ చౌదరి, ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాడి, ఇచ్ఛాపురం ఒడియా బాపూజీ పాఠఘర్ అధ్యక్షుడు రఘునాథ గౌడ, అపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి, సంయుక్త కార్యదర్శి త్రిలోచన పొల్లాయి పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యలో సంస్కరణలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ఇంటర్ విద్యలో ప్రభుత్వం అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిందని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం అక్కడే మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరదా శంకరరావు, నాగరాజుపాత్రో, దాసరి రాజు, నందికి జాని, ఆశి లీలారాణి, సుభాష్ రౌళో, జన్నెల సంతోష్‌యాదవ్, పత్రి తవిటయ్య, దక్కత విస్సు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణాపురంలో శుభరాట ఆవిష్కరణ



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

బాలకృష్ణాపురంలో నూతనంగా నిర్మించిన రాధాకృష్ణ మందిరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుభరాట ఆవిష్కరించారు. మే 2 నుంచి 4 వరకు ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. 2న జలయాత్ర, 3న నామయజ్ఞం, సింహద్వార ప్రతిష్ట, 4న ధ్వజ స్తంభ ప్రతిష్ట, రాధాకృష్ణ నూతన విగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

## నేడు చిన్నజీయార్‌స్వామి యజ్ఞానికి రాక



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

బెల్లుపడలో జరుగుతున్న శ్రీరామతారక మహామంత్ర సహిత పంచకుండాత్మక యజ్ఞానికి మంగళవారం త్రిదండి చిన్నజీయార్‌స్వామి హాజరవుతున్నారు. రాత్రి 7 నుంచి 8 వరకు ప్రత్యేక ఆహ్వాన కార్యక్రమం నిర్వహించనున్నారు. యజ్ఞంలో భాగంగా సోమవారం తారక రామ ఆదిత్య అరుణ పారాయణం, రామా యణ విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## పసి పిల్లలను వద్దనుకుంటే ఊయలలో వేసి రక్షించండి : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, ఏప్రిల్ 21 ప్రభాతవార్త


పసి పిల్లలను వద్దనుకుంటే సమీప ఆసుపత్రిలో ఉన్న ఊయలలో వేసి పిల్లలను రక్షించాలని ఎమ్మెల్యే కూనప రవికుమార్ అన్నారు. సోమవారం జొన్నవలస ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఊయల కార్యక్రమాన్ని ప్రారంభించారు. రవికుమార్ మాట్లాడుతూ అంగవైకల్యం కలవారని లేదా అవాంచిత గర్భం వలన పుట్టిన పసి పిల్లలను వద్దనుకుని వారిని చెత్త కుండీలు, ముళ్ల పొదలు బయట పారవేయకుండా ఈ ఊయలలో వేయాలని అన్నారు. ముందు ఎటువంటి డెలివరీలు జరగకుండా స్త్రీలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. వారిని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, శిశు గృహాలో సంరక్షించి పిల్లలకు ధరఖాస్తు చేసుకున్న తల్లిదండ్రులకు చట్టబద్ధంగా దత్తత ఇస్తామన్నారు. పసిపిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టాలని వాటి ఉపయోగాలను వివరించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు న్యూట్రిషన్ కిట్స్, గర్ల్ చిల్డ్రన్‌కు బేబీ కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కాలింగ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మొదలవలస రమేష్, నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, సంపదరావు మురళీధర్, నాగళ్ల మురళి, ఐసిడిఎస్ పీఓ ఎస్.అనురాధ, డాక్టర్ చాపర సుధాకర్, మండలస్థాయి అధికారులు, వైద్యాధికారులు ఐసిడిఎస్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం మెట్టెక్కివలస ప్రభుత్వ పాఠశాలలో కెనరా బ్యాంకు వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. మాట్లాడుతూ వేసవిలో శుద్ధమైన తాగునీరు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని దాతలు ముందుకు వచ్చి ఇటువంటి ప్రయోజన కార్యాక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యచమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన విధానం పిఫోర్ విధానమని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, దాతలు సహాయంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సంస్థలకు పిలుపునిచ్చారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని విద్యాసాగర్, మొదలవలస రమేష్, ఎన్ని శ్రీదేవి, సంపదరావు మురళీధర్, నాగళ్ల మురళి, రాద విజయ్ కుమార్, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఒకేషనల్ ట్రేడ్ (ఫుడ్ ప్రాసెసింగ్) కోర్సు ఇంటర్న్‌షిప్ సర్టిఫికేట్లు జాడుపూడి కేజీబీవీలో ఎంఈఓ 2, ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్‌ల చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు.
ప్రభాతవార్త-కంచిలి

# శ్రీకాకుళం వార్త



## ప్రశాంతంగా మోడల్ స్కూల్ పరీక్ష



జలుమూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

జలుమూరు మండలం కరవంజ ఏపీ మోడల్ స్కూల్‌లో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 6వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్ తెలిపారు. మొత్తం 253 మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోగా 243 మంది హాజరయ్యారు. 10 మంది గైర్హాజరయ్యారు.

## ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు



కొత్తూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏపీసి ఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ ఆధ్వర్యంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టాల్‌లో బెండ, బీర, వంగ, టమాట, తోటకూర, గోంగూర, కాకర, ఆనపకాయలు, అరటికాయలు, మునగకాయలు, జామకాయలు అమ్మకాలు విస్తృతంగా జరిగాయన్నారు. వచ్చే వారంలో మామిడిపళ్లు, కొండ అరటి పళ్లు, స్వీట్‌కార్న్ తీసుకు రావాలని వినియోగదారులు కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ జనార్ధనరావు, ఐసిఆర్‌పిలు రమణమ్మ, సంజీవరావు, కేశవరావు తదితరులు హాజరయ్యారు.

## సోంపేట రైల్వేస్టేషన్‌లో ట్రైన్, సూచిక బోర్డులు ఏర్పాటు



సోంపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

సోంపేట రైల్వేస్టేషన్‌లో కోచ్ సూచిక బోర్డులు (సిఐబి)ఏర్పాట్ల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మొత్తం 75 కోచ్ సూచిక బోర్డులను మూడు ప్లాట్‌ఫారంలపై ప్రతి ఒక్కదానికి 25 బోర్డుల చొప్పున ఏర్పాటు చేయనున్నారు. తద్వారా ప్లాట్‌ఫారంల సంపూర్ణ పొడవునా కవర్ చేయబడుతుంది. ఈ కోచ్ సూచిక బోర్డులు, సోంపేట రైల్వేస్టేషన్‌లో నిలిచే రైళ్ల కోచ్ స్థానం గురించి ప్రదర్శిస్తాయి. ఇది ప్రయాణీకులు తమ కోచ్‌లను సకాలంలో గుర్తించి సౌకర్యంగా చేరేందుకు సహాయపడుతుందని రైల్వే అధికారులు తెలిపారు. ఇప్పటికే రెండు ట్రైన్ సూచిక బోర్డులు (టిఐబి) సోంపేట స్టేషన్‌లో అమర్చబడ్డాయి. ప్లాట్‌ఫారం 1, 2, 3లలో త్వరలో ఇంకా రెండు బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. ఈ ట్రైన్ సూచిక బోర్డులు సోంపేట స్టేషన్‌లో ఆగే రైల్ల సమయాల సమాచారం ప్రయాణీకులకు అందిస్తాయని, దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. ప్రయాణీకులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేందుకు ఖుర్దా రోడ్ డివిజన్, తూర్పు తీర రైల్వే ఆధ్వర్యంలో అన్ని ప్రయాణీకుల సౌకర్యాలను అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని జ్యేష్ట విభాగీయ వాణిజ్యమేనేజర్ ఎస్.అనిల్‌కుమార్ (ఖుర్దా డివిజన్) తెలిపారు.

## పంట పండక ముందే మద్దతు ధర ప్రకటించాలి

### సలహా మండలి సభ్యులు కోత



సంతబొమ్మాళి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ఖరీఫ్, రబీలలో రైతులు పండించే పంటలకు ముందుగానే మద్ధతు ధర ప్రకటించాలని అప్పుడే గిట్టుబాటు ధర లభిస్తుందని వ్యవసాయ పరిశోధన సలహా మండలి సభ్యులు కోత మధుసూధనరావు అన్నారు. విజయనగరంలో రెండు రోజులు పాటు ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయవిశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తరకోస్తా మండలి వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా మండలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సలహా మండలి సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ ఏడాది రాగులు బస్తా వంద కేజీలు 3100 రూపాయలు రైతులు అమ్మిన తర్వాత రెండు రోజులు ముందు క్వింటా 4400 రూపాయలకు ప్రభుత్వం కనీస మద్ధతు ధర ప్రకటించింది. దీని వలన వేలాది రూపాయలు నష్టపోయారు. అలా కాకుండా పంట పండక ముందే మద్ధతు ధర ప్రకటించాలని సూచించారు. జిల్లాలో పెరుగుతున్న మొక్కజొన్న పంటలో నాశిరకం విత్తనాలు ప్రైవేటు కంపెనీలను అడ్డుకట్ట వేయాలని, విత్తనాలు వేసే సీడ్ డ్రిల్లర్ లేజర్ టెక్నాలజీ కూడిన దానిని కనిపెట్టాలని దానివల్ల ఏ విత్తనం ఏ లోతుకు వేయాలో మిషన్ చూసుకుంటుంది. సోలార్ మినీ వాటర్ ఇంజన్ సబ్సిడీతో పంపిణీ చేయాలని నానో యూరియా, డీఏపీలు పని చేయడం లేదని రబీలో వంశధార నీరు విడిచిపెట్టకపోవడం వలన వేరుశనగ, కొన్ని చోట్ల వరి పెసర, మినుము, మొక్కజొన్న వంటి పంటలు సుమారు జిల్లాలో వంద కోట్లు రైతులు నష్టపోయారని పలు అంశాలను ప్రస్తావించారు.

## లక్కి షాపింగ్ మాల్ యాజమాన్యం నిజాయితీ



రాజాం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

సోమవారం లక్కిషాపింగ్‌మాల్‌లో ఒక వినియోగదారుడు నగదు మరియు బంగారంతో కూడిన వ్యాలెట్ పోగొట్టుకున్నారు. మేనేజర్ కుమార్‌ను బాధితులు సంప్రదించగా కుమార్ సిబ్బంది సహకారంతో వాకబు చేసి వినియోగదారులకు తిరిగి నగదు మరియు బంగారంతో కూడిన వ్యాలెట్‌ను అప్పగించి లక్కి యాజమాన్యం మరియు సిబ్బంది నిజాయితీకి మారుపేరు అని నిరూపించారు. వ్యాలెట్ దొరకడంతో వినియోగదారుడు చాలా సంతోషం వ్యక్తం చేసి మేనేజర్ కుమార్‌కు, షాపులో సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయమందించిన పూర్వ విద్యార్థులు, గ్రామపెద్దలు



కొత్తూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

మండలంలోని వంశధార నదీతీర గ్రామం నివగాంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు, గ్రామపెద్దలు ఆర్థికసాయంతో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు సోమవారం పాఠశాల వర్గాలు తెలిపాయి.పూర్వ విద్యార్థులు, గ్రామపెద్దలు అందించిన రూ.5లక్షల ఆర్థిక సాయంతో సైకిల్ షెడ్లు, ప్రేయర్ మైదానంలో టైల్స్, కళా ప్రాంగణం,ప్లే గ్రౌండ్‌ను నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగింది. జెడ్పీహెచ్‌లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన దాతలు నక్క శంకరరావు (ఆకులతంపర) బాలుర కోసం సైకిల్ షెడ్ నిర్మాణం కోసం సహకరించారు. బిల్లింగి రంగారావు (పాతపాడు) ప్రార్థన కోసం గ్రౌండ్‌లో టైల్స్ నిర్మాణం, సింహాద్రి ధర్మరాజు, ముడిదాన సుందరం, తానికల సాయి, జమన తవిటయ్య, మోడి వెంకటరమణ (రంగస్థల నిర్మాణం కోసం) పని భీమారావు (అమెరికా) బాలికల కోసం సైకిల్ షెడ్ నిర్మాణం, టంకాల రవికుమార్, నివగాం (అమెరికా) (రన్నింగ్ ట్రాక్ నిర్మాణం కోసం) 1993-94 పదో తరగతి బ్యాచ్ నివగాం (ప్రార్థన మైదానం నిర్మాణం కోసం), డి.రాధాకృష్ణ (లైబ్రరీ పుస్తకాల కోసం) రూపేష్ లైబ్రరీలు ఆర్థికసాయం అందించినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి. పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయమందించిన దాతలందరికీ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పంట పొలాల్లో విద్యుత్‌స్తంభాలు పరిశీలించిన విద్యుత్ శాఖాధికారులు

వార్త ప్రభావం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

రొయ్యల చెరువుల కోసం పంట పొలాల్లో వేసిన విద్యుత్ స్తంభాలను మండల విద్యుత్ శాఖ ఏఈ శశిభూషణరావు, జేఈ శివకుమార్ సోమవారం పరిశీలించారు. పంట పొలాల్లో అక్రమ విద్యుత్ స్తంభాలు అనే శీర్షికన ఆదివారం వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. ఆయా రైతులు, రొయ్యల వ్యాపారితో మాట్లాడారు. ఇరువురు మధ్య అంగీకారం కుదరకపోవడంతో ఆర్డీఓ, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేసి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని విద్యుత్,సంబంధిత విద్యుత్‌శాఖ పనులు నిలుపుదల చేస్తామని ఏఈ శశిభూషణరావు, జేఈ శివకుమార్ తెలిపారు. రొయ్యల వ్యాపారికి విద్యుత్ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చినట్లుగా తెలిపారు.

**CHANGE OF NAME**

I, APURI PARVATHI, W/o APURI CHANDRAYYA aged about 35 previously called YEPURI PARVATHI (OLD NAME) resident of Door No.4-36, EKA VEEDHI, GEDDALAPADU Village, KANCHILI (PO), KANCHILI Mandal, Srikakulam Dist., A.P. State. Now changed my name from YEPURI PARVATHI (Old Name) to APURI PARVATHI (NEW NAME). Hence forth we will be called as APURI PARVATHI for all purpose.

# పిల్లల్లో ఇమ్యూనిటీకి..

సీజన్ మారగానే సాధారణంగా జలుబు, దగ్గు వంటి సమస్యలు ఎవరికైనా వస్తుంటాయి. అయితే ఈ సమస్యలు పిల్లల్లో తొందరగా కనిపిస్తాయి. జలుబు, దగ్గు ఎక్కువయితే జ్వరం వంటి అనారోగ్యాలు కూడా ఇబ్బంది పెడుతుంటాయి. వీటి నుండి పిల్లలకు రక్షణ కల్పించాలంటే రోగనిరోధకశక్తి పెరిగేలా చూడాలి. రోగనిరోధకశక్తి ఉంటే చాలా రకాల అనారోగ్యాలకు దూరంగా ఉండొచ్చు. అందుకు ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే సరి. నిమ్మ, నారింజ, ద్రాక్ష పండ్ల నుండి సి విటమిన్ లభిస్తుంది. దాంతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు ఇమ్యూనిటీని పెంచుతాయి. పాలకూర వంటి ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలు ఎ,సి,ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. చిలగడదుంపలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఈ ఆహారాలను పిల్లలకు తినేలా చూడాలి. కోడిగుడ్లలో ప్రొటీన్లతో పాటు విటమిన్ ఎ,జింక్ అధికంగా ఉంటుంది. గుడ్లను రోజుకు ఒకటి చొప్పున ఇస్తుండాలి. చికెన్, చేపల్లోనూ ప్రొటీన్లు, జింక్ ఎక్కువగా ఉంటాయి. ఇవి కూడా ఇమ్యూనిటీని పెంచుతాయి. ఇవి పిల్లల ఆహారంలో ఉండేలా చూడాలి. బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి నట్స్‌తో పాటు చియాసీడ్స్, పొద్దుతిరుగుడు విత్తనాలు వంటివి కూడా పిల్లలకు పెడుతుండాలి. వీటిల్లో విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని పెంచి అనారోగ్యాలు రాకుండా చూస్తాయి. పెరుగు మంచి ప్రొ బయోటిక్ ఆహారం. దీన్ని పిల్లలకు రోజూ పెట్టాలి. కొందరు పిల్లలు పెరుగు తినేందుకు ఇష్టపడరు.



అలాంటప్పుడు నేరుగా దాన్ని పెట్టకుండా అందులో కాస్త చక్కెర లేదా పండ్ల ముక్కలు కలిపి ఇవ్వాలి. దీంతో పెరుగును ఇష్టంగా తింటారు. పెరుగు జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది.. ఇది పిల్లల్లో జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. వెల్లుల్లి, అల్లం వంటి ఆహారాలను కూడా పిల్లలకు ఇస్తుండాలి. వీటిల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చిన్నారుల్లో రోగ నిరోధకశక్తిని పెంచుతాయి. ◆

# కళ్ల రక్షణకు..

ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా! ఉండటం మామూలైంది. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్లు ఆర్పడం మర్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే!. తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే



పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలావరకూ వాటిపై భారం తగ్గుతుంది. వీలైతే బయటికి గాలికి కాసేపు ఉండి, తిరిగి పనిలో నిమగ్నమయితే మంచిది. ◆

# కర్బూజ జ్యూస్

కర్బూజ ముక్కలు - ఒకటిన్నర కప్పు, పాలు - లీటరు. కస్టర్డ్ పౌడర్ - రెండు చెంచాలు, యాలకులపొడి - అరచెంచా, పంచదార - అరకప్పు, సబ్జా గింజలు - రెండు చెంచాలు, సగ్గుబియ్యం - అరకప్పు. సబ్జాగింజలు సగ్గుబియ్యం అరగంట ముందు నీళ్లలో నానబెట్టుకోవాలి. తర్వాత పాలు గిన్నెలో పోసుకుని సన్న మంటపై పొయ్యి మీద పెట్టుకోవాలి. అడు గంటకుండా కలు పుతూ ఉండాలి. కస్టర్డ్ పౌడర్‌లో కొద్దిగా నీళ్లు పోసి కలిపి పాలల్లో పోయాలి. దాంట్లో రెండు చెంచాల పంచదార, యాలకుల పొడి వేసి కలపాలి. అయిదు నిమిషాలు మరగనిచ్చి దింపాలి. కప్పు కర్బూజ, రెండు చెంచాల పంచదార వేసి మిక్సీ వేసి పక్కన పెట్టాలి. ఒక గిన్నెలో నీళ్లు పోసి దాంట్లో సగ్గుబియ్యం వేసి అవి మెత్తమడే వరకు ఉడికించుకోవాలి. తర్వాత వాటిని వడకట్టుకోవాలి. ఒక గిన్నె తీసుకుని దాంట్లో కస్టర్డ్ పాలు, కర్బూజ గుజ్జు, సగ్గుబియ్యం, సబ్జా వేసి కలపాలి. మిగిలిన కర్బూజని సన్నగా తరిగి దీంట్లో వేసుకుని ఓ అరగంటపాటు ఫ్రిజ్‌లో పెట్టుకుని చల్లగా సర్వ్ చేసుకోవాలి. ◆



# ఫ్రిజ్‌లో పెట్టినా పాడవకుండా

ఏ రోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతే.. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రంచేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే మంచిది. ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు. మందంగా ఉంటాయి. సీల్ వేసినట్టుగా ఉండి.. కాయలు, పండ్లను తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. అయితే ఒకదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్‌లో స్నాక్స్, పానీయాలను కూడా భద్రం చేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు. డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు. ◆

**ఆధ్యాత్మికం**

# తైత్తరీయ ఉపనిషత్తు

వేదాలసారమంతా ఉపనిషత్తుల్లో ఉందంటారు పెద్దలు. పది ముఖ్యమైన ఉపనిషత్తుల్లో తైత్తరీయ ఉపనిషత్తు ఒకటి. ఆ ఉపనిషత్తుకు ఆ పేరు ఎందుకొచ్చిందో తెలుసుకుందాం. మొదట వేదమంతా ఒక సమూహంగా ఉంటే ఆ వేదరాశిని వేద వ్యాసుడు రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం అని నాలుగు వేదాలుగా విభజించాడు. తన శిష్యులైన పైల, వైశంపాయన, జైమిని, సుమంతులకు ఒక్కొక్కరికి ఒక్కో వేదాన్ని బోధించాడు. వైశంపాయనుడు యజుర్వేదాన్ని నేర్చుకుని దానిని తన శిష్యుడైన యాజ్ఞవల్క్యునికి బోధించాడు. ఏదో ఒక సందర్భంలో యాజ్ఞవల్క్యునిపై వైశంపాయనునికి కోపం వచ్చింది. తాను నేర్పిన విద్యను తనకు తిరిగి ఇవ్వమని యాజ్ఞవల్క్యున్ని ఆదేశించాడు. యాజ్ఞ వల్క్యుడు తన తపోబలంచేత ఆ వేదాన్ని వమనం చేశాడు. అప్పుడు ఆచార్యుల ఆదేశానుసారం ఇతర శిష్యులు 'తిత్తిరి' పక్షుల రూపంలో యాజ్ఞవల్క్యుడు వమనం చేసిన యజుర్వేదాన్ని స్వీకరించారు. అందుచేత 'తైత్తిరీయం' అనే పేరు వచ్చిందని అంటారు కొందరు. ఈ వివరణను 21వ శతాబ్దంలో ఉన్న మనం అంగీకరించం. వేదాన్ని ఏమి, వమనం చేయటమేమి? శిష్యులు పక్షుల రూపంలో దాన్ని స్వీకరించడటమేమని ప్రశ్నిస్తాం. అలా ప్రశ్నించటంలో తప్పులేదు. తైత్తిరీయ సంహితకు వ్యాఖ్యానం చేసిన పండితులు భట్టు భాస్కరులవారి ఉపోద్ఘాతంలో దీన్ని ప్రస్తావించి వైశంపాయనుల శిష్యులలోనో, ప్రశిష్యులలోనో 'తిత్తిరి' అనువారొకరుండిరి. ఈ తిత్తిరి రుషి వేద, వేదాంగ పారంగుడని ప్రసిద్ధి చెందారు. సంప్రదాయ కర్తలవటం వలన బహుశ వారి పేరుతోనే కృష్ణయజుర్వేదం 'తైత్తిరీయం' నామధేయం పొంది ఉండవచ్చు' అని రాశారు. సనాతన ధర్మగ్రంథాలను అధ్యయనం చేసేవారు వివేకాన్ని వినియోగించి వివిధ వ్యాఖ్యానాలను పరిశీలించి సరైన దాన్ని స్వీకరించాలి గానీ తృణీకరించి విసర్జించరాదు.

**- రాచమడుగు శ్రీనివాసులు**

# పనిమీద శ్రద్ధ

మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్. చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజిటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి వీటన్నింటినీ జయించాలంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. మనతో మనం సమయం గడపగలిగీ, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం. ◆

# కళగా ఉండే కనకాంబరాలు

కనకాంబరం వాసన లేకపోయినా కంటికింపైన రంగుల్లో ఆకట్టుకుంటటాయివి. తేలిగ్గా ఉండి, మూడు నాలుగు రోజుల పాటు తాజాగా కనిపిస్తాయి. బతుకమ్మ పండక్కి ఈ పూలు దండల్లే ఆరి..పడచుల మనసుల్ని మురిపిస్తాయి. అయితే, సాధారణంగా కనకాంబరాలు అనగానే నారింజ, పసుపు రంగుల్లో ఉన్నవే ఎక్కువగా కనిపిస్తుంటాయి. కానీ, నేరేడు, ఎరుపు లేత గులాబీ.. వంటి మరెన్నో వర్ణాల్లోన ఇవి దొరుకుతాయి. దాంతో ఒక్క బతుకమ్మ వేడుకలోనేకాదు..పెళ్లి, పేరంటం.. ఏదైనా సరే మూరైనా కనకాంబరాల మాల తలలో పెట్టుకోవాల్సిందే అనుకుంటారు ఒకప్పటితరం. ఇలా వీటని కేశాలంకరణకే కాదు, ఇతర అలంకరణలు, దేవుడి పటాలకు దండలుగానూ వాడుతుంటారు. అంతేనా, ఈ కనకాంబరం మొక్కల్లో ఔషధ గుణాలు ఎక్కువట. ఆయుర్వేద వైద్యంలో దగ్గు, అల్సర్ నివారణా మందుల్లో వాడతారట. పుణెలోని మోడరన్ కాలేజీ నిర్వహించిన బయోటెక్నాలజీ పరిశోధనల్లో కనకాంబరాలకు సెల్‌ఫోన్‌పై పేరుకునే బ్యాక్టీరియాను తొలగించే శక్తి ఉందనీ తేలింది. ◆



# ఆస్తుల బదలాయింపు వివాదం కారణంగా కర్ణాటక మాజీ డిజిపి ఓం ప్రకాష్ హత్య

## భార్య, కూతురు చంపినట్లు నిర్ధారణ - కళ్లలో కారం చల్లి, కత్తి, బాటిల్‌తో పొడిచి అంతమొందించినట్లు పోలీసులకు ఆధారాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** కర్నాటకలో సంచలనం రేపిన మాజీ డిజిపి ఓం ప్రకాష్ దారుణ హత్యలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ హ త్యలో ఆయన భార్య పల్లవి, కూతురు కృతి నిందితులుగా తేలారు. ఆస్తుల బదలాయింపుకు సంబంధించిన వివాదంలో ఓం ప్రకాష్‌ను భార్య పల్లవి కూతురు కృతి పథకం ప్రకారం కళ్లలో కారం చల్లి తాడుతో బంధించి అనంతరం కత్తి, పగిలిన బాటిల్‌తో కడపులో, ఒంటిపై ఇతర చోట్ల విచక్షణారహితంగా పొడిచి హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. ఈ కేసులో ఓం ప్రకాష్ కుమారుడు కార్తికేష్ తన తల్లి, సోదరి నేరం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వీరిద్దరిని పోలీసులు అరెస్టు చేసి హత్యకు వాడిన కత్తిని, బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరులో నగరంలో వివిఐపిలు వుండే హెచ్‌ఆర్‌ఎస్ లే అవుట్‌లో మూడంతస్తుల బంగళాలలో వుంటున్న ఓం ప్రకాష్ కొన్ని రోజుల క్రితం తనకు చెందిన ఓ ఆస్తిని బెంగళూరులోనే వుంటున్న తన సోదరికి బదలాయించారు. ఈ విషయంలో భార్య పల్లవి, కుమార్తె కృతితో ఓం ప్రకాష్‌కు గొడవలు చెలరేగాయి. ఇది కాస్త ముదిరి ఓం ప్రకాష్ భార్య పల్లవి ఆవేశంతో తన భర్తను కత్తితో పొడిచి చంపుతానని బెదిరించే వరకు వెళ్లింది. దీంతో ఓం ప్రకాష్ పది రోజుల క్రితం తన సోదరి ఇంటికి వెళ్లారు. అయితే కుమార్తె కృతి తండ్రి వద్దకు వెళ్లి బలవంతం చేసి తిరిగి శనివారం నాడు ఇంటికి తీసుకు వచ్చింది. శనివారం రాత్రి తిరిగి ఓం ప్రకాష్‌తో భార్య పల్లవి, కుమార్తె కృతి గొడవ పడ్డారు. ఆ రోజు రాత్రి వివాదం సద్దుమణిగినా ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు మళ్లీ గొడవ జరిగింది. ఓం ప్రకాష్ తన భా ర్య పల్లవి, కుమార్తె కృతిని సముదాయించేందుకు ప్రయత్నించినా వారు వినలేదు. ఆస్తిని మరొకరికి బదలాయించడంతో సహనం కోల్పోయిన పల్లవి ఒక్కసారిగా వం టింట్లో నుంచి కారం పొడిని తెచ్చి భర్త కళ్లలో చల్లింది. దీంతో ఆయన షాక్‌కు గురై కిందపడగా ఇదే అదనుగా పల్లవితో పాటు కృతి ఇద్దరు కలిసి ఓం ప్రకాష్‌ను తాడు తో చేతులు, కాళ్లు కట్టివేశారు. అనంతరం పల్లవి తన వద్ద వున్న కత్తితో పొట్టలో పలుమార్లు పొడిచింది. దీంతో పాటు ఇంట్లో పగిలిపోయిన బాటిల్‌తోనూ పలుచోట్ల పొడిచింది. ఈ సందర్భంగా పల్లవికి కూతురు కృతి సహకరించింది. భర్తను హత్య చేసిన తరువాత పల్లవి తనకు పరిచయం వున్న మాజీ ఐపిఎస్ అధికారి సతీమణికి ఫోన్ చేసి తాను తన భర్తను చంపేశానని, ఐ కిల్డ్ ద మాన్‌స్టర్ అని చెప్పి మెసేజ్ చేసింది. ఈ మెసేజ్‌ను సదరు మాజీ ఐపిఎస్ అధికారి సతీమణి చూసి, దీనిపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీని తరువాత ఆదివారం ఉదయం ఆరు గంటల సమయంలో ఓం ప్రకాష్ ఇంటికి పోలీసులు రాగా అప్పటికే ఆయన రక్తపు మడు గులో పడివున్నారు. ఆయన జీవించి వుంటాడని భావించిన పోలీసులు వెంటనే ఆసుపత్రికి తరలించినా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. కాగా తన తం డ్రి హత్యపై ఓం ప్రకాష్ తనయుడు కార్తికేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన తండ్రి ఓం ప్రకాష్‌ను తల్లి పల్లవి, సోదరి కృతిలు హత్య చేసినట్లు ఆయన ఫిర్యాదులో తెలిపారు. ఆస్తి బదలాయింపు విషయంలో తన తల్లి పల్లవి, తండ్రి ఓం ప్రకాష్‌తో కొంతకాలంగా గొడవ పడుతుందని, ఈ విషయంలో సోదరి కృతి కూడా తల్లికి మ ద్దతు ఇచ్చిందని అతను తెలిపారు.

దీంతో కొన్ని రోజుల క్రితం తన తండ్రి ఓం ప్రకాష్ మేనత్త ఇంటికి వెళ్లారని, అయితే శనివారం నాడు సోదరి కృతి బలవంతం చేసి ఇంటికి తెచ్చిందని ఆయన తెలిపాడు. తన తండ్రిని తల్లి పల్లవితో పాటు సోదరి పక్కా పథకంతో కళ్లలో కారం చల్లి కత్తితో, బాటిల్‌తో పొడిచి చంపారని కార్తికేష్ తెలిపాడు. తండ్రిని చంపాక తన తల్లి పల్లవి ఈ విషయాన్ని విశ్రాంత ఐపిఎస్ అధికారి సతీమణికి ఫోన్ చేసి చెప్పడంతో పాటు మెసేజ్ చేసిందని కార్తికేష్ తెలిపాడు. తన తల్లి ఒకరకమైన మానసిక వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతుందని, ఇది కూడా హత్య చేయడానికి కారణమై వుండవచ్చని ఆయన తెలిపాడు.

# ప్రయాణికుల భద్రతే ప్రధానం - ఎంప్లాయ్ ఆఫ్‌ది మంథ్ అవార్డుల ప్రదానోత్సవంలో రైల్వే జిఎం జైన్



రైల్వే జీఎంచే ఎంప్లాయ్ ఆఫ్ ది మంథ్ అవార్డు అందుకుంటున్న సిబ్బంది

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 21,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి కాలంలో రైలు ప్రయాణికుల భద్రతకు,రక్షణకై చిత్తశుద్ధితో పనిచేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఉద్ఘాటించారు. సోమవారం రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయం రైల్ నిలయంలో జరిగిన భద్రతా,సమయపాలన సమీక్షా సమావేశంలో అదనపు జీఎం నీరజ్ అగర్వాల్,డిప్యూటీ జీఎం మల్లాది శ్రీనివాస్‌తో కలిసి జోన్‌లో జరుగుతున్న రైల్వే పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతా నిమిత్తం అన్ని ప్రధాన రైల్వేస్టేషన్లలో మార్గదర్శకాలు అందించేందుకు మరికొంతమంది సిబ్బందిని నియమించుకోవాలని ఆయన సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ ఏడాది మార్చి మాసంలో జోన్‌పరిధిలో వివిధ ప్రాంతాలలో భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేసిన సికింద్రాబాద్ డివిజన్‌లో ఇద్దరికి,విజయవాడ డివిజన్‌లో పనిచేస్తున్న ముగ్గురికి,గుంటూరు డివిజన్‌లో పనిచేస్తున్న ఒకరితో కలిపి జోన్‌వ్యాప్తంగా మొత్తం ఆరుగురు సిబ్బందికి రైల్వే జీఎం జైన్ ఎంప్లాయ్ ఆఫ్‌ది మంథ్ అవార్డులను ప్రధానం చేశారు. విపత్కర పరిస్థితులను నివారించడంలో విధి నిర్వహణ పట్ల అప్రమత్తత, అంకితభావంతో పనిచేసిన వారికి ఈ అవార్డులను అందచేశారు. సమావేశంలో ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ కె వెంకట రమణారెడ్డి, జోన్‌కు చెందిన ఆయా కీలక విభాగాలకు చెందిన ప్రధాన అధికారులతో పాటు హైదరాబాద్,సికింద్రాబాద్,విజయవాడ,గుంతకల్లు ,గుంటూరు,నాందేడ్ డివిజన్‌లకు చెందిన డిఆర్‌ఎంలు,డివిజన్‌లకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,సీనియర్ సబార్డినేట్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్రం మీదుగా దక్షిణాది నుంచి బీహార్‌కు వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 21,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా దక్షిణాది నుంచి నుంచి బీహార్‌కు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తమిళనాడులోని పోదనూరు నుంచి బీహార్‌లోని బరౌని వెళ్లే నెంబర్ 06056ప్రత్యేక రైలు ఈ నెల 26నుంచి మే 24వరకు ప్రతి శనివారం ఉదయం 11.50గంటలకు పోదనూరు నుంచి బయలుదేరి, సోమవారం మధ్యాహ్నం 2.30గంటలకు బరౌని చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరౌని నుంచి పోదనూరు వెళ్లే నెంబర్ 06057ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29నుంచి మే 27వరకు ప్రతి మంగళవారం రాత్రి 11.45గంటలకు బరౌని నుంచి బయలుదేరి శుక్రవారం తెల్లవారుజామున 3.45గంటలకు పోదనూరు చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు రాష్ట్రంలోని గూడూరు, నెల్లూరు,ఒంగోలు, విజయవాడ,ఏలూరు,తాడేపల్లి గూడెం, రాజమండ్రి,దువ్వాడ,సింహాచలం నార్త్, విజయనగరం, బొబ్బిలి,పార్వతీపురం స్టేషన్లతో పాటు తమిళనాడు,ఒడిశా,ఝార్ఖండ్,పశ్చిమ బెంగాల్,బీహార్ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# 15రోజుల్లో తిరుమలలోని మఠం ఖాళీచేయాలని నోటీసులు

## -విశాఖ శారదాపీఠం మఠం భవనం టిటిడి ఆధీనంలోకి

**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి ఇష్టానురీతిలో విశాఖశారదాపీఠానికి స్థలం కేటాయిస్తూ ఆమోదించడం, అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేయడంతో హైకోర్టు ధర్మాసనం తీవ్రస్థాయిలో ఆగ్రహించింది. మఠం అక్రమభవననిర్మాణమంటూ ఇప్పటికే తిరుమలలో పలు హిందూ సంఘాల స్వామీజీలు, జనసేనపార్టీ నేతలు, ధర్మపరిరక్షణ సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి. దీనిపై సమగ్ర విచారణ చేసిన రాష్ట్రహైకోర్టు ధర్మాసనం టిటిడికి అనుకూలంగా తీర్పు వెలువడించింది. ఈ నేపధ్యంలో తిరుమలలోని విశాఖ శారదాపీఠం మఠం ఖాళీ చేయాలంటూ సోమవారం టిటిడి అధికారులు నోటీసులు ఇచ్చారు. తిరుమల హిందువుల పుణ్యక్షేత్రం కావడంతో ఇక్కడ కొలువైన కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు,స్వాములు, హిందూ సంఘాల సభ్యులు వస్తుంటారు. అంతేగాక మధ్యతరగతి,సామాన్యవర్గాల ప్రజలు యువతీయువకుల కళ్యాణాలను మఠాలలో జరిపిస్తుంటారు. తిరుమలలో పాపవినాశనం మార్గంలోని గోగర్భమ్‌డ్యామ్ ప్రాంతంలో నలభైకిపైగా పలు మఠాలు భవనాలను నిర్మించుకుని వ్యాపారాలు చేస్తున్నాయనేది హిందూ సంఘాల ఆరోపణలు. ఇదే విషయంగా తిరుమలలోని విశాఖ శారదాపీఠం మఠానికి గత ఐదేళ్ళ టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు కొండపై 20వేల చదరపు అడుగులు స్థలాన్ని లీజుకు కేటాయించారు. ఈ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా రెండేళ్ళ నుండి మఠం నిర్వాహకులు భవననిర్మాణం చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలోనే భవనం నిర్మాణం జరిగింది. తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా ఈ అక్రమనిర్మాణమంటూ విమర్శలు వ్యక్తమయ్యాయి. తాజాగా ఈ విషయంపై విచారణ చేసిన హైకోర్టు టిటిడికి అనుకూలంగా తీర్పును వెల్లడించింది. శారదాపీఠం భవనాన్ని టిటిడి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటోంది. అక్రమనిర్మాణాలకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ నిర్మాణాలను కూల్చివేయాలనిహైకోర్టు న్యాయస్థానం పేర్కొంది. ఈ ఆదేశాలతో విశాఖ శారదాపీఠం నిర్మించిన మరో మఠానికి టిటిడి సోమవారం నోటీసులు జారీచేసింది. నిబంధనల ప్రకారం లీజును రద్దుచేస్తూ పదిహేనురోజుల్లోపు మఠం ఖాళీచేయాలని తమకు అప్పగించాలని టిటిడి రెవెన్యూ ఎస్టేట్ అధికారి నోటీసుల్లో పేర్కొన్నారు.



# వైద్య కళాశాల విద్యార్థుల మాల్ ప్రాక్టీసుపై నివేదిక

## 12మందిపై చర్యలకు సిఫార్సు

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ సిద్దార్థ వైద్య కళాశాలల్లో సప్లమెంటరీ ఎగ్జామ్స్‌లో ఐదుగురు ఎంబీఎస్ఎస్ విద్యార్థులు మాల్ ప్రాక్టీసుకి పాల్పడుతూ పట్టుబడిన అంశంపై స్పందించిన ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఇందుకోసం ప్రత్యే విచారణ కమిటీని ఏర్పాటు చేసింది.మాల్ ప్రాక్టీసులో వైద్య కళాశాలలో కీలక విభాగం నిర్లక్ష్యం ఉన్నట్టు నిర్ధారణ విచారణ కమిటీ నివేదికలో స్పష్టంగా తెలిపింది.ఈ ఘటనలో . 12 మందిపై చర్యలు తీసుకోవాలని.. కళాశాల సూపరెండెంట్ ఎగ్జామినర్, డిప్యూటీ సూపరింటెండెంట్, 8 మంది ఇన్విజలేటర్లు, ఇద్దరు క్లర్క్‌లపై చర్యలకు సిఫార్సు చేసినట్లు సమాచారం. ఉద్యోగులపైబదిలీలేనిపక్షంలోకోడ్‌ఆఫ్ కండక్ట్ కింద చర్యలుతీసుకునే అవకాశం ఉంది.

# తిరుమల ఘాట్‌లో అగ్నికి ఆహుతైన కారు

**తిరుపతి,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** వాతావరణంలో మార్పులతో వేసవిలో సూర్యుని తీవ్రతకు ఉష్ణోగ్రతలు 41డిగ్రీలు నమోదవుతున్నాయి, ఈ వేడికి వాహనాలు కూడా పలు కారణాలతో ఇంజిన్ వేడిగా మారి మంటలు వ్యాపించి వాహనాలు దగ్గమైపోతున్నాయి. తిరుమల ఘాట్‌లో, తిరుమలలో రెండురోజుల్లో రెండు కార్లు మంటలకు ఆహుతయ్యాయి. ఈ నేపధ్యంలో రానున్న రెండునెలలు వేసవిలో యాత్రికులు తమ వాహనాలను జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాల నుండి కాపాడుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సూచించారు. సుదూర ప్రాంతాల నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు తమ యాత్రకు ముందు వాహనాలను సర్వీసింగ్ చేయించాలని, ఇంజిన్ ఆయిల్, కూలెంట్ , బ్రేక్ ఆయిల్, ఏసి ఆయిల్ తనిఖీ చేయాలని సూచించారు. రేడియేర్ లీకేజీ లేకుండా చూసుకోవాలి. ఫ్యాన్‌బెల్ట్ సరిచూసుకోవాలి. ప్రయాణంలో వాహనాల డ్రైవర్లు ప్రతి రెండుగంటలకోసారి వాహనం ఆపి ఐదు నిమిషాలు పాటు నడక చేయడం, స్వల్ప వ్యాయామం చేయడం, మంచినీరు తాగడం చేయాలి. తిరుమల ఘాట్‌లో ప్రయాణించే ముందు కనీసం 30నిమిషాలు వాహనాన్ని ఆపి విశ్రాంతి నివ్వాలని, ఘాట్‌లో కొండకు వచ్చేముందు ఏసి ఆఫ్‌చేయాలని,బండి దిగే సమయంలో ఎక్కువగా బ్రేక్ వాడకుండా, ఇంజిన్ బ్రేకింగ్ వాడటం మంచిదని సూచించారు.



22-4-25 TERA PAGE 8.qxd:22-4-25 TERA PAGE 8.qxd 1/1/02 8:05 AM Page 1



# 'థగ్ లైఫ్' ఫస్ట్ సింగిల్ రిలీజ్

కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ నుంచి మొదటి సింగిల్ జింగుచా ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. లెజెండరీ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కమల్‌హాసన్, శింబు, త్రిష వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ లాంచ్ కోసం నిర్వహించిన ఈవెంట్‌తో దేశం మొత్తం థగ్ లైఫ్ వైపు చూసింది. ఈ వేడుకల్లో కమల్ హాసన్, మణిరత్నం, పోయేలా జింగుచా అనే ఫస్ట్ సింగిల్‌ను కాసేపటి క్రితమే రిలీజ్ చేశారు. ఈ పాటకు కమల్ హాసన్ సాహిత్యాన్ని అందించారు. ఇక రెహమాన్ బాణీ ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసభరితంగా ఉంది. థగ్ లైఫ్ చిత్రాన్ని తమిళనాడులో రెడ్ జెయింట్ మూవీస్, ఓవర్సీస్‌లో హోమ్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో, ఎపి ఇంటర్నేషనల్ సంయుక్తంగా రిలీజ్ చేస్తున్నాయి. ఇక నార్త్ ఇండియాలో పెన్ మరుధర్ సినీ ఎంటర్‌టైన్‌మెంట్, తెలుగులో శ్రేష్ఠ్ మూవీస్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాయి. కర్ణాటకలో ఫైవ్ స్టార్ సెంథిల్ భారీ ఎత్తున విడుదల చేస్తోంది. థగ్ లైఫ్ ఆడియో హక్కులను సారెగామా భారీ రేటుకి సొంతం చేసుకుంది. ఈ చిత్ర డిజిటల్ హక్కుల్ని నెట్‌ఫ్లిక్స్ చేజిక్కించుకుంది. జూన్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా థగ్ లైఫ్ థియేటర్లలో విడుదలకు సిద్ధం అవుతోంది. జస్ట్ గ్రో ప్రొడక్షన్స్ సహకారంతో



ఎ.ఆర్. రెహమాన్ సందడి చేశారు. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, ఆర్. మహేంద్రన్, మద్రాస్ టాకీస్, శివ అనంత్ నిర్మించిన థగ్ లైఫ్ ప్రస్తుతం అందరి అంచనాలను అమాంతం పెంచేసింది. పెళ్లి వేడుకల్లో మార్మోగి థగ్ లైఫ్ ఫెస్టివల్‌ను కూడా టీం ప్రకటించింది. ఇది మే 23వ తేదీన శుక్రవారం నాడు ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఈ ఈవెంట్ జరగనుంది. ఆ మ్యూజికల్ ఈవెంట్‌లో ఏఆర్ రెహమాన్ కూడా ప్రదర్శన ఇవ్వనున్నారు. థగ్ లైఫ్‌లో కమల్ హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్‌గా నటించారు. శింబు, త్రిష కృష్ణన్, ఐశ్వర్య లక్ష్మి, అశోక్ సెల్వన్, అభిరామి, జోజు జార్జ్, నాసర్, అలీ ఫజల్, సన్యా మల్హోత్రా వంటి అనేక మంది ప్రశంసలు పొందిన నటీనటులు ముఖ్య పాత్రలను పోషించారు.

# 'షష్టిపూర్తి' నుంచి టీజర్

రూపేష్, ఆకాంక్షా సింగ్ హీరో, హీరోయిన్లుగా, లేడీస్ టైలర్ఫ్ కపుల్ రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ చౌదరి నిర్మిస్తున్న చిత్రం షష్టిపూర్తి. ఈ సినిమాకి వున్న మరో ప్రత్యేకత ఏమిటంటే, ఈ చిత్రానికి విశ్వవిఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతాన్ని అందించారు. ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రం టీజర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లోని ఆర్.కె. సినీ మాక్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా సినిమాటోగ్రాఫర్ రామ్ మాట్లాడుతూ, ఇలాంటి లెజండరీస్‌తో వర్క్ చేయడం చాలా గొప్ప అవకాశంగా నేను అదృష్టవంతుడిని అన్నారు. కథానాయిక ఆకాంక్షాసింగ్ మాట్లాడుతూ, నాకు ఈసినిమా చాలా గొప్ప అనుభవం. ఇంత గొప్పవారితో వేదిక పంచుకోవడం, వారు సినిమాకి పని చేయడం నా అదృష్టం. నవరసభరితమైన ఈ సినిమా మాకు గర్వ కారణంగా నిలుస్తుంది అన్నారు. కళా దర్శకుడు తోట తరణి మాట్లాడుతూ, యూనిట్ బాగా పని చేశారు. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. ఈ సినిమాకి పనిచేయడం నాకు చాలా నచ్చిందని అన్నారు. కథానాయకుడు, నిర్మాత రూపేష్ మాట్లాడుతూ, ఇంత పెద్ద దిగ్గజాలతో పనిచేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. అందరికీ కృతజ్ఞతలు అన్నారు. కీరవాణి మాట్లాడుతూ, ఈ సినిమాలో రాజా సార్ ట్యూన్‌కి నేను రాసిన పల్లవి ఏదో ఏ జన్మలోదో ఈ పరిచయం.. నీదో, మాట్లాడుతూ, ఇంత గొప్ప వారు నా సినిమాకి పని చేయడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది.



భావిస్తున్నాను అన్నారు. గీత రచయిత చైతన్య ప్రసాద్ మాట్లాడుతూ, ఈ షష్టిపూర్తి సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే, కీరవాణికి చాలాపాటలు రాశాను. నాకు మిగిలిపోయిన ఆశ ఇళయరాజాకి ఒక్క పాటైనా రాయాలని. నాకు మూడు పాటలు రాసే అవకాశం నాకు ఈ సినిమా ఇచ్చారు. ఈ సినిమా రూపొందించడంలో పవన్ ప్రభ, రూపేష్ అద్భుతమైన కృషి చేశారు. ఈ సినిమాకి కీరవాణి పాట రాశారు. అది ఒక అద్భుతంలా జరిగింది. మేం చెప్పిన 20 నిమి షాల్లోనే అద్భుతమైన పాట రాశారు అన్నారు. దర్శకుడు పవన్ ప్రభ నీవల్ల నాదో ఈ పరవశం. రాగం నీదై, పల్లవి నాదై చరణం, చరణం కలిసిన వేళ పయనాలు ఏ హిమాలయాలకో అనే పాట రాశాను. ఈ సినిమాలో నేను రాసిన పాట ఈ సినిమాలోని సందర్భంతో పాటు, నా జీవితానికి కూడా సంబంధించింది. నేను కేవీ మహదేవన్ వీరాభిమానిని. ఆయన పాటలంటే చాలా ఇష్టం. ఆయన చేసిన పాటలన్నీ నాకు తెలుసు. ఇళయరాజా సంగీతానికి అభిమానిగా మారాను. ఆ తర్వాత చాలా సంవత్సరాల తర్వాత నేను మద్రాసు వెళ్ళినప్పుడు, ఇళయరాజా ఇల్లుని ఆరాధనా భావంతో చూసేవాడిని. అన్వేషణ సినిమాలో కీరవాణి అంటూ సాగే పాట వుంది.

# 'ఎన్టీఆర్-నీల్'లో 22 నుంచి తారక్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్.. ప్రపంచ వ్యాప్తంగా ఈయనకున్న మాస్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈయన కెజియఫ్, సలార్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్స్ చిత్రాలను రూపొందించిన బ్లాక్ బస్టర్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో ఓ యాక్షన్ ఎపిక్ మూవీ కోసం చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఇటీవల ఎన్టీఆర్ నీల్ అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా ప్రారంభమైంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచే సినిమాపై అభిమానులు, ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. రీసెంట్‌గా ఈ హై ఓల్టేజ్ యాక్షన్ మూవీ చిత్రీకరణ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభమైంది. ఈ క్రేజీ మూవీ సెట్స్‌లోకి ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు అడుగు పెడతాడా అని అభిమానులు సహా అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ సమయం వచ్చేసింది. ఏప్రిల్ 22 నుంచి షూటింగ్‌లో మ్యాన్ ఆఫ్ మాసెస్ పాల్గొంటున్నారు. దీని కోసం ఆయన హైదరాబాద్ నుంచి కర్ణాటకకు వెళుతున్నారు. రోజు రోజుకీ ఈ కాంబోపై ఎక్స్‌పెక్టేషన్స్ పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ఎన్టీఆర్ చిత్రీకరణలో పాల్గొన బోతుండటంతో అందరిలో ఆసక్తి రెట్టింపు అయ్యింది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కలయిక వెండితెరపై ఎలాంటి మ్యాజిక్‌ను క్రియేట్ చేస్తుందోనని అందరూ ఆతృతగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పుడుసెట్స్‌లోకి ఎన్టీఆర్ అడుగు పెట్టబోతున్నారనే వార్త ఆయన అభిమానులు, ప్రేక్షకులకు సరికొత్త ఉత్సాహాన్నిస్తుంది. బ్లాక్‌బస్టర్ హిట్స్‌నుతెరకెక్కించిన ప్రశాంత్‌నీల్ యూనిక్ మాస్ విజన్‌తో ఎన్టీఆర్‌ను సరికొత్త మాస్ అవతార్‌లో చూపించబోతున్నారు. ఇది సినీ ఇండస్ట్రీలో సరికొత్త మైలురాయిని క్రియేట్ చేయనుంది.



# 'వీర చంద్రహాస' తెలుగు రైట్స్ ఎమ్‌వి రాధాకృష్ణకే

కేజీయఫ్, సలార్ లాంటి యాక్షన్ చిత్రాలకు సంగీతం అందించి మ్యూజిక్ డైరెక్టర్‌గా ఒక సంచలనం సృష్టించిన రవి బస్రూర్.. ఇప్పుడు దర్శకుడిగా కూడా సత్తా చాటుతున్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన కన్నడ చిత్రం వీరచంద్రహాస. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించగా, శిథిల్ శెట్టి, నాగశ్రీ జీఎస్, ప్రసన్న శెట్టిగార్ మందార్తి, ఉదయ్ కడబాల్, రవీంద్ర దేవాడిగ, నాగరాజ్ సర్వేగర్, గుణశ్రీ ఎం నాయక్, శ్రీధర్ కాసర్కోడు, శ్వేత అరెహోల్, ప్రజ్వల్ కిన్నాల్ ప్రధాన పాత్రలు పోషించారు. కన్నడ అగ్ర నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఓంకార్ మూవీస్ బ్యానర్‌పై ఎన్ ఎస్ రాజ్‌కుమార్ నిర్మించారు. ఏప్రిల్ 18న కన్నడలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. తెలుగులోనూ ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఎమ్‌వీ రాధాకృష్ణ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయబోతున్నారు. మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్‌గా రాధా కృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద్ధ, ప్రజ్వల్ దేవరాజ్ నటించిన రాక్షస్థ చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన.. తాజాగా వీర చంద్రహాస తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. అతి త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎమ్‌వీ రాధాకృష్ణ మాట్లాడుతూ, రీసెంట్‌గా కన్నడలో విడుదలైన వీర చంద్రహాస్థ చిత్రానికి హిట్ టాక్‌తో పాటు మంచి వసూళ్లను రాబడుతోంది. ఈ మూవీ తెలుగు రైట్స్ దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రానికి తెలుగు ఆడియెన్స్‌ను కూడా బ్రహ్మరథం పడతారని ఆశిస్తున్నా. సినిమా సక్సెస్ గ్యారెంటీ అని నమ్ముతున్నా. తనదైన సంగీతంతో అందర్నీ అలరించిన రవి బస్రూర్ ఇప్పుడు దర్శకుడిగానూ సత్తా చాటడం సంతోషంగా ఉంది అని అన్నారు. వీర చంద్రహాస అనేది మహాభారతంలోని అశ్వమేధిక పర్వంలోని కథ. ఇది ఒక అనాథ కుర్రాడి యొక్క గొప్ప కథను చెబుతుంది. పరాక్రమ వంతుడు, సద్గుణవంతుడు వీర చంద్రహాసుడు అవుతాడు. సినిమా చరిత్రలో మొట్టమొదటి సారిగా యక్షగానం వెండి తెరపై పూర్తి వైభవంతో రావడం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీయెన్స్ ఇచ్చేలా ఉంటుంది.



# 'కుబేర' నుంచి 'పోయిరా మామా'!

పాన్-ఇండియా విజువల్ ఫీస్ట్ కుబేర ఫస్ట్ సింగిల్ పోయిరా మామా రిలీజ్ అయింది. ఇది సౌండ్ సునామీ, మూడు జాతీయ అవార్డ్ విజేతలు ధనుష్, దర్శకుడు శేఖర్ కమ్ముల, రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కలయికలో మ్యూజిక్ బ్లాస్ట్. రాక్‌స్టార్ డిఎస్‌పి అందించిన ఈ పాట ఎక్స్‌ప్లోసివ్ ఎనర్జీతో ఉంది. ఫుట్ టాపింగ్ బీట్స్‌తో ప్రేక్షకులు హృదయాలను వెంటనే గెలుచుకుంటాయి. ధనుష్ స్వయంగా పాడిన వాయిస్ ఈ పాటకి మరింత ఫీల్ తీసుకొచ్చింది – అతని గాత్రంలో ఉన్న మాగ్నెటిక్ ఫోర్స్ పాటను మరో స్థాయికి తీసుకెళ్లింది. భాస్కరభట్ల రాసిన సాహిత్యం అందరినీ అలరిస్తూ, మాస్ టచ్‌కి తగిన రిథమిక్ మ్యాజిక్ ను అందించింది. శేఖర్ వి.జె అందించిన కొరియోగ్రఫీ పాటను ఒక విజువల్ ట్రీట్ గా మలిచింది – ధనుష్ డాన్స్‌లో చూపిన స్పిరిట్, ఎనర్జీ, ఒరిజినాలిటీ ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుంది. ఈ పాటలో విజువల్స్, వాయిస్, సాహిత్యం, కొరియోగ్రఫీ అన్నీ కలసి ఒక అద్భుత అనుభూతిని అందిస్తున్నాయి. పోయిరా మామాతో కుబేరా మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్‌కి చేరుకుంది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందిన కుబేర భావోద్వేగాలు, డ్రామా, గ్రాండ్ విజువల్స్ కలిగిన మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్. జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రంలో ధనుష్, నాగార్జున, రష్మికమందన్నా మరియు జిమ్ సార్బ్ వంటి స్టార్ తారాగణం ఉంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకాలపై సునీల్ నారంగ్ ,పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తమిళం, తెలుగు భాషల్లో ఏకకాలంలో రూపొందించబడింది హిందీ, కన్నడ, మలయాళం భాషలలో విడుదల కానుంది – ఇది ట్రూ పాన్ ఇండియన్ మూవీ.



# 'ఎఎల్‌సిసి' టిక్కెట్ లాంచ్

యెల్ ఆర్ ఫిల్మ్‌సర్క్యూట్స్ బ్యానర్‌పై లేలీధర్ రావు కోలా దర్శకత్వంలో రూపొందిన చిత్రం ఏ ఎల్ సి సి (ఓ యూనివర్సల్ బ్యాచిలర్). రీసెంట్‌గా ఈ సినిమా ట్రైయిలర్ విడుదలై ఎంతగానో ఆకట్టుకుంది. తాజాగా ఈ సినిమా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో జెపి నవీన్ మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన పెద్దలకు, మీడియా మిత్రులకు అందరికి కృతజ్ఞతలు. ఒక యంగ్ స్టర్ ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా సినిమా హీరోగా ఎంట్రీ అవ్వడం అంటే చాలా కష్టం. అది మీ మీడియా వారికి బాగా తెలుసు. నాలాంటి వ్యక్తికి ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన దర్శకుడు లేలీధర్ రావుకి కృతజ్ఞతలు.. ఈ సినిమా సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ చాలా బాగా కుదిరాయి. మాలాంటి కొత్తవాళ్ళని దయచేసి సపోర్ట్ చెయ్యండి అని అన్నారు. హీరోయిన్ శ్రావణి శెట్టి మాట్లాడుతూ, ముందుగా స్టేజి మీద ఉన్న పెద్దలందరికి నా నమస్కారాలు. నాకు ఈ అవకాశం ఇచ్చిన లేలీధర్ రావుకి కృతజ్ఞతలు.. ఈ సినిమా సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ చాలా బాగా కుదిరాయి. లేలీధర్ రావు ఒక టీచర్.. అలాంటిది ఆయన ఒక ప్యాషన్‌తో డైరెక్టర్‌గా మారి ఈ సినిమా చేశారు. తప్పకుండా ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. అందరికి నచ్చుతుంది అని అన్నారు. డైరెక్టర్ నగేష్ మాట్లాడుతూ, ముందుగా ఇక్కడికి విచ్చేసిన వారందరికీ నమస్కారాలు. చిన్న సినిమా, పెద్ద సినిమా అనే విషయం పక్కనపెడితే.. వైవిధ్యమైన సినిమాలను తప్పకుండా ప్రోత్సహించండి. ఈ సినిమా చిన్న సినిమా అయినా, ఒక వైవిధ్యమైన సినిమా. డైరెక్టర్ లేలీధర్ రావు కోలా చాలా బాగా తీశారు. నష్టాలు వస్తున్నాయని రైతు వ్యవసాయం ఆపడు. మేము కూడా అంతే. సినిమాలు ఫ్లాప్ అవుతున్నాయని సినిమాలు చెయ్యడం మానము. ఇంకా కొత్త కొత్త సినిమాలు చెయ్యడానికి ప్రయత్నిస్తాం." అని అన్నారు. డైరెక్టర్ సముద్ర మాట్లాడుతూ, లేలీధర్ రావు కోలా ఒక మంచి టీచర్. పిల్లల భవిష్యత్తు కోసం గొప్ప గొప్ప పాఠాలు చెప్పారు. అలాంటి గొప్ప టీచర్ నేడు డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా మారి ఈ సినిమా చేశారు. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఇక ఈ సినిమా డైరెక్టర్ లేలీధర్ రావు కోలా మాట్లాడుతూ, మా సినిమాని ఎంకరేజ్ చెయ్యడానికి వచ్చిన పెద్దలకు మీడియా మిత్రులకు నా నమస్కారాలు. ఈ సినిమాని ఎంతో ఇష్టంగా తీశాను. కచ్చితంగా ప్రేక్షక దేవుళ్ళకు నచ్చుతుందని భావిస్తున్నాను. ఈ సినిమా కోసం నా టీం చాలా కష్టపడింది. వారందరికీ పేరు పేరున నా ధన్యవాదాలు. ఈ సినిమాని సపోర్ట్ చెయ్యడానికి వచ్చిన నగేష్ కి, సముద్రాలకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.







# మే 23న 'ఎసిఇ'

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటించిన మోస్ట్ ఎవైటెడ్ మూవీ ఎసిఇ మే 23, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. అఫీషియల్ అనౌన్స్ మెంట్‌తో పాటు స్పెషల్ పోస్టర్ కూడా విడదల చేశారు. సినిమా ఇప్పటికే సంచలనం సృష్టించడం ప్రారంభించింది. అరుముగకుమార్ దర్శకత్వం వహించిన ఎసిఇలో విజయ్ సేతుపతి, రుక్మిణి వసంత్, యోగి బాబు, బి.ఎస్. అవినాష్, దివ్య పిళ్లై, బబ్లూ, రాజ్‌కుమార్ వంటి స్టార్ తారాగణం ఉన్నారు. ఈ చిత్రాన్ని 7సిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అరుముగకుమార్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇది కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని కరణ్ బహదూర్ రావత్ నిర్వహి స్తున్నారు, జస్టిన్ ప్రభాకరన్ పాటలు కంపోజ్ చేస్తున్నారు. సామ్ సి.ఎస్. నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఎడిటింగ్‌ను ఫెన్నీ ఆలివర్ నిర్వహి స్తున్నా. ఆర్ట్ డైరెక్షన్‌ను ఎ.కె. ముత్తు పర్యవేక్షి స్తున్నారు. పూర్తిగా మలేషియాలో చిత్రీకరించబడిన ఎసిఇ చిత్రం టైటిల్ టీజర్, గ్లింప్స్, పాటల ద్వారా ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది, హైఆక్టేన్ యాక్షన్, గ్రిప్పింగ్ నెరేటివ్ బ్లెండ్‌తో వస్తున్న ఈ చిత్ర కోసం విజయ్ సేతుపతి అభిమానులు, సినిమా ప్రేమికులు, ట్రేడ్ వర్గాల్లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# 'ఓదెల 2' డివైన్ సక్సెస్ మీట్

మిల్కీ బ్యూటీతమన్నా భాటియా తన రూటు మార్చి తొలిసారి నాగసాధువుగా నటించిన చిత్రం ఓదెల్గ. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్‌గా సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై హిట్ టాక్‌తో దూసుకెళ్తోంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్యమైన పాత్రలు పోషించిన ఈ సినిమా థియేటర్ల లో ప్రేక్షకులకు పరమశివుడి దర్శనం కల్పించింది. సినిమా చూసిని ప్రతి ప్రేక్షకుడూ డివైన్ ఫీల్‌తో బయటకు వచ్చి ఎంతో గొప్పగా మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ డివైన్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నిర్మాత మధు మాట్లాడుతూ, ఓదెల2లో యాక్ట్ చేసిన నటీనటులందరికీ ధన్యవాదాలు. సంపతి నంది, నేను కలిసి ఒక మంచి సినిమా చేయాలని అనుకున్నాం. అనుకున్నట్లుగానే మంచిభక్తిభావం ఉన్న సినిమాను తీశాం. ఈ సినిమా ద్వారా కాశీని చూశాం. మహాకుంభమేళాలో టీజర్ లాంచ్ చేశాం. ఈ సినిమా ద్వారా నా లైఫ్‌లో ఎన్నో మిరాకిల్స్ జరిగాయి. ఈ సినిమా గురించి కొన్ని రివ్యూస్ చూసి నా చాలా ఆశ్చర్యపోయా. ప్రేక్షకులంతా సినిమా బాగుందని అంటుంటే.. రివ్యూయర్స్ కొంతమంది మాత్రం నెగిటివ్‌గా రాశారు. అది మంచి పద్ధతి కాదు. ఈ రివ్యూస్ ఏంటో.. ఈ సినిమా ప్రపంచం ఏంటో నాకు కొత్తగా అనిపిస్తోంది. రివ్యూయర్స్ కంటే ప్రేక్షకుల ఫీలింగ్ మాకు ముఖ్యం. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ చాలా బాగుందని చెప్తున్నారు. అందుకే అందరూ థియేటర్‌కు వచ్చి డివైన్ ఫీల్‌ను ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ అశోక్ మాట్లాడుతూ, సినిమా బాగుంటేనే కలెక్షన్స్ పెరుగుతాయి. సినిమా బాగుంటేనే మౌత్ టాక్ స్ప్రెడ్ అవుతుంది. అది మా ఓదెల2కి జరుగుతోంది. రివ్యూస్ అనేది ఒకరి అభిప్రాయం. కానీ మేము సినిమా తీసింది అందరికోసం. కచ్చితంగా చూడండి. అందరికీ నచ్చుతుంది అని చెప్పారు. నటుడు వశిష్ట ఎన్ సింహా మాట్లాడుతూ, ఇక్కడున్న ఓదెల2 ఫ్యామిలీ చాలా మంచి ఫ్యామిలీ. అందరికీ మంచి జరగాలిఅని కోరుకునే సభ్యులున్న ఫ్యామిలీ ఇది. సంపత్ నంది లేకపోతే ఈ జర్నీ ఇలా ఉండేది కాదు. మనం ఇక్కడ ఎంత మాట్లాడినా.. మన సినిమా థియేటర్‌లో మాట్లాడుతోంది. మన సినిమాలో ఉన్నట్లు దేవుడి శక్తి తెలియాలంటే దుష్టశక్తి గురించి కూడా తెలియాలి. ఈ రివ్యూస్ లాంటి నెగిటివిటీ కూడా అలాంటిదే. వీళ్లైతే మంచిని పంచాలని కానీ.. చెడును స్ప్రెడ్ చేయకూడదు. క్లైమాక్స్‌లో శివుడి దర్శనం జరిగేటప్పుడు ఆడియన్స్ దేవుడికి దండం పెడుతున్నారు. సినిమా వాళ్లకు నచ్చకపోతే అలాచేయరు. నిజంగా ఇది గొప్ప సినిమా. అందుకే రోజురోజుకూ కలెక్షన్స్ పెరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడులో కూడా మంచి కలెక్షన్స్ వస్తున్నాయి.



# కోట్లతో కొన్నా రిజల్ట్ సున్నా



రిషబ్ పంత్



గ్లెన్ మాక్స్‌వెల్



వెంకటేష్ అయ్యర్



మార్కస్ స్టొయినిస్

## ఖరీదైన ఆటగాళ్లు ఫెయిల్యూర్ లిస్ట్‌లో రిషబ్, మాక్స్‌వెల్, వెంకటేష్, స్టొయినిస్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, సీజను 18 రసతవత్తరంగా సాగుతోంది. రోజురోజుకూ అభిమానుల్లో ఉత్సాహం పెరుగుతూ వస్తోంది. ఈ సీజన్లో చాలా మంది ఆటగాళ్లు తమ ప్రదర్శనతో అభిమానుల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు. కానీ మంచి ప్రదర్శన ఇస్తారని భావించిన కొంత మంది ఆటగాళ్లు మాత్రం నిరాశ పరుస్తున్నారు. వీళ్లను భారీ మొత్తంలో డబ్బులు వెచ్చించికొన్నా వీరి ప్రదర్శన ఇప్పటివరకు పేలవంగా ఉంది. ఫ్రాంచైజీలు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన ఇలాంటి ఆటగాళ్ల గురించి తెలుసుకుంటే ఈ సీజన్ రిషబ్ పంత్ చాలా దారుణంగా ఆడుతున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌ను రూ.27 కోట్లకు కొనుగోలు చేశారు. ఐపిఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా పంత్ రికార్డు సృష్టించాడు. కానీ 7 మ్యాచ్‌ల్లో కేవలం 17.17 సగటు, 100 స్ట్రైక్ రేట్‌తో 103 పరుగులు చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై 63 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. అయినా ఆ మ్యాచ్‌ల్లోన జట్టు ఓడిపోయింది. ఆ తర్వాత దారణమైన ప్రదర్శన సాగించాడు. పంత్ కెప్టెన్సీ కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఇక గ్లెన్ మాక్స్‌వెల్ ఐపిఎల్లో స్టార్‌గా నిలిచేవాడు. అందుకే జట్లు అతన్ని తమ తోనే ఉంచుకోవడానికి ప్రయత్నిస్తాయి. పంజాబ్ కింగ్స్ జట్టు మాక్స్‌వెల్ రూ.4.2 కోట్లకు నిలుపుకుంది. కానీ ఇప్పటివరకుఆడిన 6మ్యాచ్‌ల్లో మాక్స్‌వెల్ కేవలం 41రన్స్ మాత్రమే సాధించాడు. లాంగ్ ఫోర్లు, సిక్సర్లు కొట్టడంలో ప్రసిద్ధిచెందిన మాక్స్‌వెల్ ఈ సీజన్లో కేవలం 4 ఫోర్లు, ఒక సిక్సర్ మాత్రమే కొట్టాడు. అలాగే కోల్‌కతా నైట్ రైడర్స్ వెంకటేష్ అయ్యర్‌ను రూ.23.75కోట్ల భారీ మొత్తానికికొంది. కానీ అయ్యర్‌మాత్రం ఇప్పటి వరకు ఆడిన 7 మ్యాచ్‌ల్లో 24.5 సగటు, 155. 05 స్ట్రైక్ రేట్‌తో 121పరుగులు మాత్రమేచేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 29 బంతుల్లో 60పరుగులుచేసి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. తర్వాత చతికలపడ్డాడు. మార్కస్ స్టోయినిస్‌ను పంజాబ్‌కింగ్స్ రూ.11 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్ 6మ్యాచ్‌లు ఆడిన స్టోయి నిస్ 66పరుగులు మాత్రమేచేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఆడిన ఇన్నింగ్స్‌లో 11 బంతుల్లోనే 34 పరుగులు చేశాడు. ఇదే అత్యధిక స్కోరు. మరోవైపు బౌలింగ్‌లోసైతంఫలితంశూన్యం. ఇప్పటి వరకు ఆడిన 6మ్యాచ్‌ల్లో ఒక్క వికెట్‌కూడా పడగొట్టలేదు.



కోనేరు హంపి ద్రోణవల్లి హారిక దివ్య దేశ్‌ముఖ్

## మహిళల గ్రాండ్‌ప్రిలో..

# హంపి మూడో విజయం

## హారిక-దివ్య మధ్య డ్రా

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో భారత్ స్టార్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి మూడో విజయం నమోదు చేసింది. మంగోలియాకు చెందిన అంతర్జాతీయ మాస్టర్ బత్కుయాగ్ మున్‌గున్‌తో జరిగిన ఆరో రౌండ్ గేమ్‌లో నల్ల పావులతో ఆడిన హంపి 33 ఎత్తుల్లో గెలుపొందింది. దీంతో హంపికిది మూడో విజయం కావడం విశేషం. మరో మూడు గేమ్‌లను డ్రా చేసుకన్న హంపి 4.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఇక భారత్‌కే చెందిన మరో స్టార్ గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక, ప్రపంచ జూనియర్ ఛాంపియన్ దివ్య దేశ్‌ముఖ్‌ల మధ్య జరిగిన ఆరో రౌండ్ గేమ్ డ్రాగా ముగిసింది. 27 ఎత్తులయ్యాక గేమ్‌లో ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇద్దరూ డ్రాకు అంగీకరించారు. భారత్‌కే చెందిన మరో గ్రాండ్ మాస్టర్ వైశాలి రెండో పరాజయాన్ని చవి చూసింది. చైనాకు చెందిన జు జినెర్‌తో జరిగిన ఆరో రౌండ్ గేమ్‌లో వైశాలి 41 ఎత్తుల్లో ఓడిపోయింది. కాగా జార్జియాకు చెందిన మేలియా సలోమితో జరిగిన మరో గేమ్‌లో రష్యాకు చెందిన పోలీనా షువలోవా 45 ఎత్తుల్లో గెలిచింది. బల్గేరియాకు చెందిన నుర్గుల్ సలీమోవా, పోలాండ్‌కు చెందిన అలీనా కష్లిన్‌స్కాయా మధ్య జరిగిన మరో గేమ్ 67 ఎత్తుల్లో డ్రా గా ముగిసింది. పది మంది అగ్రశ్రేణి క్రీడాకారిణుల మధ్య తొమ్మిది రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగుతోంది. ఆరో రౌండ్ తర్వాత జినెర్ 5 పాయింట్లతో అగ్రస్థానంలోను, 4 పాయింట్లతో దివ్య దేశ్‌ముఖ్ మూడో స్థానంలో, హారిక 3 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్నారు.

## బిసిసిఐ కాంట్రాక్టు జాబితాలో..

# టాప్ గ్రేడ్‌లో రోహిత్, విరాట్



**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టు జాబితాను విడుదలైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు టాప్ కేటగిరీని రిటేన్ చేసుకున్నారు. 34 మందితో కూడిన కాంట్రాక్టు ఆటగాళ్ల జాబితాను సోమ వారం బిసిసిఐ విడుదల చేసింది. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషణ్ కూడా కాంట్రాక్టు జాబితాలో చోటు దక్కింది. ఎ+ గ్రేడ్ క్యాటగిరీలో మొత్తం నలుగురు క్రికెట్లు ఉన్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా ఆ లిస్టులో ఉన్నారు. ఎ+ గ్రేడ్ ఆటగాళ్లకు రిటేన్ ఫీజు 7 కోట్లు చెల్లించనున్నారు. ఇక ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలో హీరోగా నిలిచిన శ్రేయాస్ అయ్యర్ మళ్లీ కాంట్రాక్టు జాబితాలో చోటు సంపాదించాడు. అయితే అతనికి గ్రూపు బీలో స్థానం కల్పించారు. ఆ గ్రూపు ఆటగాళ్లకు మూడు కోట్ల రూపాయలు చెల్లించనున్నారు. గత ఏడాది అయ్యర్‌ను కాంట్రాక్టు లిస్టును తొలగించారు. ఐపిఎల్ కోసం స్వదేశీ క్రికెట్‌ను ఆడకపోవడం వల్ల గత ఏడాది అయ్యర్‌ను ఆ జాబితా నుంచి తప్పించారు. ముంబై బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా గత ఏడాది ఇదే సమస్యను ఎదుర్కొన్నాడు. అయితే ఈ సారి అతనికి గ్రూపు సి కేటగిరీలో చోటు కల్పించారు. గ్రూపు సి క్యాటగిరీలో ఆటగాళ్ల కాంట్రాక్టు కింద కోటి ఇవ్వనున్నారు. గత ఏడాది గ్రూపు ఏ లో ఉన్న రిషబ్ పంత్ ఈసారి గ్రూపు ఏ కేటగిరీలో చోటు దక్కించుకున్నాడు. రిటైర్ అయిన అశ్విన్ స్థానంలో పంత్‌కు అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది.

## బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్.. తొలి ఇన్నింగ్స్‌లో

# 273 రన్స్‌కు జింబాబ్వే ఆలౌట్



**న్యూఢిల్లీ:** రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా బాంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో పర్యాటక జింబాబ్వే కీలకమైన 82 పరుగల తొలి ఇన్నింగ్స్ లీడ్ సాధించింది. ఓవర్‌నైట్ స్కోర్ 67/1 వద్ద సోమవారం రెండో రోజు ఆటను ప్రారంభించిన జింబాబ్వే మరో 206 పరుగులు జోడించి 273 పరుగులకు ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ (57), సీన్ విలియమ్స్ (59) అర్థ సెంచరీలతో రాణించగా, వికెట్ కీపర్ న్యాషా మయవో (35), వెస్లీ మెదెవెరె (24), రిచర్ట్ నగరవ (28 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. మిగిలిన బ్యాటర్లలో బెన్ కర్రన్ 18, నిక్ వెల్చ్ 2, కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ 8, వెల్లింగ్టన్ మసకద్జ 6, ముజరబానీ 17, న్యాయుచి 7 పరుగులకు ఔటయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో మెహిది హసన్ మిరాజ్ 5 వికెట్లుతో చెలరేగగా, నహీద్ రాణా 3 వికెట్లు, హసన్ మహమూద్, ఖలీద్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు. అంతకు ముందు జింబాబ్వే బౌలర్లు రెచ్చిపోవడంతో బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 191 పరుగులకే కుప్పకూలింది. ముజరబానీ, వెల్లింగ్టన్ మసకద తలో 3 వికెట్లు, న్యాయుచి, మదెవెరె చెరో 2 వికెట్లు తీసి బాంగ్లాదేశ్ సొంతగడ్డపై భారీ దెబ్బకొట్టారు. బంగ్లాదేశ్‌కు సొంత గడ్డపై ఇది నాలుగో అత్యల్ప స్కోర్ కావడం విశేషం. బంగ్లా ఇన్నింగ్స్‌లో మొమినుల్ హక్ (56) అర్థ సెంచరీతో రాణించగా, కెప్టెన్ నజ్ముల్ హసన్ షాంటో (40), జాకీర్ అలీ (28), మహ్మదుల్ హసన్‌రాయ్ (14), షద్మాన్ ఇస్లాం (12), హసన్ మహమూద్ (19) రెండంకెల స్కోర్లు చేశారు. స్టార్ ప్లేయర్ ముష్ఫికర్ రహీం 4, మెహిది హసన్ మిరాజ్ 1, తైజుల్ ఇస్లాం 3, నహీద్ రాణా డకౌటయ్యారు. ఖలీద్ అహ్మద్ 4 పరుగులతో అజేయంగా నిలిచాడు.

## వరల్డ్ కప్ షూటింగ్‌లో..

# భారత్‌కు రెండు రజతాలు




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య రెండో ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ షూటర్లు అద్భుత ప్రదర్శనను కనపరుస్తున్నారు. పెరూలో భారతీయ కాలమాన ప్రకారం సోమవారం జరిగిన టోర్నీలో భారత్ షూటర్లు రెండు రజత పతకాలను సొంతం చేసుకున్నారు. దీంతో ఇప్పటి వరకూ భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు, మూడు రజతాలు, ఒక కాంస్యంతో కలిపి 6 పతకాలతో మూడో స్థానంలో ఉంది. ఇక పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో అర్జున్ బాబుటా, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రుద్రాంక్ష్ పాటిల్-ఆర్య బోర్సె రజత పతకాలు సాధించారు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో అర్జున్ బాబూటా 252.3 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానంలో నిలిచాడు. ఈ టోర్నీలో 253.4 పాయింట్లతో చైనా షూటర్ షెంగ్ లీహావో స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. హంగేరీకి చెందిన పెనీ మార్టన్ 229.8 పాయింట్లతో కాంస్య పతకాన్ని సాధించాడు. ఇక ఫైనల్‌కు చేరిన మరో భారత్ షూటర్ రుద్రాంక్ష్ పాటిల్ 104.8 పాయింట్లతో చివరిదైన ఎనిమిదో స్థానంలో నిలిచాడు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ ఫైనల్లో పాటిల్- ఆర్య ద్వయం 11-17తో నార్వేకు చెందిన జంట జెనెట్ హెగ్-జాన్ హెర్మన్ హెగ్ చేతిలో ఓడిపోయింది.

# వాణిజ్యం

# సెన్సెక్స్, నిఫ్టీలకు ఎఫ్‌ఐఐల ఊతం

**ముంబై, ఏప్రిల్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదో ట్రేడింగ్ సెషన్‌లోనూ లాభాలు ఆర్జించాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ మన మార్కెట్లు మాత్రం పరుగులు పెడుతున్నాయి. అమెరికా టారిఫ్‌ల ఆందోళనల ప్రభావం తగ్గుముఖం పట్టడం, సానుకూల త్రైమాసిక ఫలితాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు తిరిగి రావడం సానుకూల సెంటిమెంట్‌కు కారణమైంది. దీంతో సెన్సెక్స్ మళ్లీ 79వేల మార్కు దాటగా, నిఫ్టీ 24వేల ఎగువన ముగిసింది. బ్యాంకింగ్ రంగ షేర్లు రాణిస్తుండటంతో బ్యాంక్ నిఫ్టీ 55 వేల మార్కు దాటింది. 55,304 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని నమోదు చేసింది. సెన్సెక్స్ ఉదయం 78,903.09 పాయింట్ల తో లాభాల్లో ప్రారంభమైంది.



రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రా డే 79,635.05 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి చివరకు 855 పాయింట్ల లాభంతో 79,408.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 273.90 పాయింట్ల లాభంతో 24,125.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.13గా ఉంది. టెక్‌మహీంద్రా, ఇండస్‌ఇండ్‌బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రాఅండ్‌మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు రికార్డు స్థాయిలో 3397 డాలర్ల వద్ద కొనసాగుతోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ సానుకూల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో బ్యాంకింగ్ రంగ స్టాక్స్ రాణించాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు పెరిగాయి. గత వారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు రూ.8,472 కోట్ల పెట్టుబడులు పెట్టారు. భారత్, అమెరికా మధ్య త్వరలోనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు వస్తున్న కథనాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపర్చాయి. ఏప్రిల్ 23 నుంచి ఇరు దేశాల మధ్య దీనిపై చర్చలు జరగనున్నా యి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలపడుతోంది. నేటి ట్రేడింగ్‌లో రూపాయి 25 పైసలు బలపడి 85.05గా కొనసాగుతోంది. అటు చమురు ధరలు క్షీణించడం కూడా మార్కెట్ ర్యాలీకి ఓ కారణమైంది.

## నకిలీ రూ.500 నోట్లతో జాగ్రత్త: హోంశాఖ హెచ్చరికలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారు చేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డిఆర్ఐ, ఎఫ్ఐయు, సిబిఐ, ఎన్ఐఎ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలా వరకు అసలు నోట్లు లాగే ఉన్నట్లు వెల్లడించింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడించింది. కాకపోతే ఈ నోట్లలో ఒక చిన్న స్పెల్లింగ్ తప్పు ఉందని, దీనిని గుర్తించడంలో అదే కీలకమని పేర్కొంది. రిజర్వ్ పదంలో 'ఇ' బదులు 'ఎ' పడినట్లు వెల్లడించింది. ఈచిన్న తప్పును గుర్తించాలంటే ఆ నోటును క్షుణ్ణంగా పరీక్షించాల్సి ఉంటుంది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇవి మార్కెట్లో



ఉన్నాయని హెచ్చరించారు. మార్కెట్లో మొత్తం ఎన్ని ఉన్నాయో గుర్తించడం కష్టమని ఉగ్ర ఫైనాన్స్‌పై దర్యాప్తు చేస్తున్న ఓ అధికారి చెప్పారు. ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.



# లక్షకు చేరువలో బంగారం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** అంతర్జాతీయంగా నెలకొన్న డిమాండ్ కారణంగా బంగారం ధరకు మళ్లీ రెక్కలు వస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య వాణిజ్య పోరు, డాలర్ బలహీన పడడం వంటి కారణాలతో ఇన్వెస్టర్లు బంగారం వైపు మొగ్గ చూపుతుండడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర పెరుగుతూనే ఉంది. దీన్ని అనుసరించి దేశీయంగానూ పసిడి ధర పరుగులు పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో 10గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.99,600 పైనే పలుకుతోంది. రూ.లక్షకు కాస్త దూరంలో నిలిచింది. అటు వెండి సైతం కిలోరూ.98 వేలుగా ఉంది. అటు మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి తొలిసారి రూ.96వేల మార్కు దాటింది. జూన్‌నెల డెలివరీ కాంట్రాక్ట్స్‌లో 10గ్రాముల పసిడి ఒక్క రోజులోనే రూ.1493 మేర పెరిగి ఇంట్రాడేలో 96,747 రూపాయల వద్ద గరిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు 3,393 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా చైనాల మధ్య వాణిజ్యం విషయంలో సయోధ్య కుదిరేంత వరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని అనలిస్టులు చెబుతున్నారు.

# కొత్తగా 84 లక్షల డీమ్యాట్ అకౌంట్లు

**ముంబై, ఏప్రిల్ 21:** గత ఆర్థిక సంవత్స రంలో దేశీయ కేపిటల్ మార్కెట్లు జోరు చూపడం పలువురు ఇన్వెస్టర్లకు జోష్‌నిచ్చింది. దీంతో స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం ఎన్ఎస్ఇలో నికరంగా 84 లక్షల డీమ్యాట్ ఖాతాలు కొత్తగా జమయ్యాయి. వెరసి మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 4.92 కోట్లకు చేరింది. ఇందుకు ప్రధానంగా మార్కెట్లు జోరందుకోవడానికి తోడు డిజిటల్ బ్రోకరేజీ సంస్థలు దోహదం చేశాయి. కొత్తగా జత కలిసిన ఖాతాలలో గ్రో, ఏంజెల్‌వన్ నుంచే 57శాతం నమోదయ్యాయి. 34 లక్షల డీమ్యాట్ ఖాతాలు గ్రో నుంచి ఓపెన్ కాగా, ఏంజెల్ వన్ నుంచి 14.6 లక్షల ఖాతాలు జమయ్యాయి. అంటే 84 లక్షల కొత్త ఖాతాలలో ఈ రెండు సంస్థల నుంచే




48.6 లక్షల ఖాతాలు జత కలిశాయి. ఈ బాటలో ఇన్వె స్టర్లు మరో బ్రోకింగ్ సంస్థ జిరోధా నుంచి 5.4 లక్షల ఖాతాలు తెరిచినట్లు ఎన్ఎస్ఇ గణాంకాలు వెల్లడించాయి. మొబైల్ ఆధా రిత సరళీకృత లావాదేవీల కారణంగా ఇన్వెస్టర్లు డిజిటల్ బ్రోకరేజీలను ఆశ్రయిస్తున్నట్లు మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోద్వితీయ,తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల నుంచి ఇన్వెస్టర్లు డిజిటల్ ప్లాట్ ఫామ్స్ ద్వారా లావాదేవీలకు ఆసక్తి చూపుతున్నట్లు వివరించారు.

# షాంఘై షాపింగ్ మాల్‌లో గోల్డ్ ఎటిఎం

**ముంబై, ఏప్రిల్ 21:** భారతదేశంలో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. చైనా ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశం కూడా ఆవిష్కరణ పరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సాధారణంగా జ్యుయెలరీ షాపుల్లో, ఇతర రుణ సంస్థలలో బంగారం ఇచ్చి డబ్బులు తీసుకోవడం వంటివి చూసే ఉంటారు. కానీ మీరు ఎప్పుడైనా బంగారు ఎటిఎం గురించి విన్నారా లేదా చూశారా? చైనాలోని అతిపెద్ద నగరమైన షాంఘైలోని ఒక పెద్ద షాపింగ్ మాల్‌లో ఇలాంటిదే కనిపించింది. ఇది షాంఘైలో మొట్టమొదటి బంగారు ఏటీఎం. ఈ ఎటీఎం ప్రజలకు ఆకర్షణ కేంద్రంగా మారింది. ఈ ఎటిఎం 1,200 డిగ్రీల సెల్సియస్ వద్ద బంగారాన్ని కరిగించి, బంగారం స్వచ్ఛతను దాని ప్రత్యక్ష ధరతో పాటు చూపిస్తుంది. దీని తరువాత రేటు ప్రకారం తిగిలీ నుండి నగదు బయటకు వస్తుంది. దీని ద్వారా మీరు బ్యాంకు నుండి డబ్బును కూడా బదిలీ చేయవచ్చు. ఈ ఏటీఎంను వినియోగదారులు ఎంతగానో ఇష్టపడుతున్నారు. ఈ ఎటీఎం నుండి బంగారం లావాదేవీ చాలా సులభం. ముందుగా ఈ యంత్రం బంగారాన్ని తూకం వేస్తుంది. ఇది బంగారం 99.99 శాతం స్వచ్ఛమైనదా కాదా? అని తనిఖీ చేస్తుంది. కానీ దీని నుండి ఒక చిన్న సర్వీస్ ఛార్జీ కూడా కట్ అవుతుంది. భారతదేశంలో బంగారాన్ని శ్రేయస్సు, భద్రతకు చిహ్నంగా పరిగణించినట్లే, చైనాలో కూడా దీనిని అలాగే పరిగణిస్తారు. ప్రజలు బంగారాన్ని పెట్టుబడిగా కూడా ఉపయోగిస్తారు.



మీడియా నివేదికల ప్రకారం, ఈ ఏటీఎంను షెన్‌జెన్‌కు చెందిన కంపెనీ కింగ్‌హుడ్ గ్రూప్ తయారు చేసింది. ఈ ఎటిఎం చైనాలోని 100కి పైగా నగరాల్లో ఏర్పాటు చేయబడింది. ఇది మాత్రమే కాదు. షాంఘైలో కూడా మరో బంగారు ఎటీఎం ఏర్పాటు చేయబోతున్నారు. ప్రజలు దీన్ని చాలా ఇష్టపడుతున్నారని ఇది స్పష్టంగా చూపిస్తుంది. ఇప్పుడు కస్టమర్లు ఎటువంటి ఇబ్బంది లేకుండా బంగారాన్ని సులభంగా అమ్మవచ్చు. ఈ బంగారు ఎటీఎం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ వీడియోపై జనాలు ఒకరి తర్వాత ఒకరు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపై ఒక యూజర్, వావ్, త్వరలో భారతదేశంలో గోల్డ్ ఎటిఎం చూస్తామని ఆశిస్తున్నాను" అని అన్నాడు.

## ఎఐతో నిరుద్యోగ ఉపద్రవం: బిల్‌గేట్స్, ఒబామా

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** ఈ సాంకేతిక యుగంలో కృత్రిమ మేధ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. వ్యాపార నిర్వహణ, ఆరోగ్యం, విద్య, కస్టమర్ సర్వీసెస్ వంటి విభాగాల్లో ఇప్పటికే ఎఐ ఆధారిత ఆటోమేషన్ అందుబాటులోకి వచ్చింది. దీంతో వేగంగా పనులు పూర్తవుతున్నా, కొన్ని సమస్యలూ లేకపోలేదు. ముఖ్యంగా ఎఐ రాకతో ఉద్యోగ భద్రతపై ఆందోళన నెలకొంది. తాజాగా అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్త పర్చారు. కృత్రిమ మేధతో రాబోయే రోజుల్లో కోట్లాది మంది ఉద్యోగాలు ప్రమాదంలో పడనున్నాయని అన్నారు. ఫలితంగా నిరుద్యోగం భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇది ఏఐ యుగం.. జ్ఞానంపై



సమాజం దృక్కోణాన్ని సమూలంగా మార్చే శకం. ఇప్పటి వరకు గొప్ప గొప్ప డాక్టర్లు, టీచర్ల మేధ అద్భుతం అని కొనియాడాం. కానీ, ఎఐ రాకతో రాబోయే దశాబ్దకాలంలో వీరికి ఉండే జ్ఞానం ఉచితంగా, అందరికీ అందుబాటులోఉంటుంది. ప్రస్తుతం మన జనాభాకు సరిపడావైద్యులు, మానసిక ఆరోగ్య నిపుణుల కొరత ఉంది. దీంతో ఎఐతో లభించే మెడికల్ సలహాలు, టీచింగ్‌క్లాస్‌లు అందరికీ నచ్చుతాయి. కానీ, ఇది కాస్త భయానకమైన విషయం. ఇదంతా పక్కనబెడితే.. మరి ఉద్యోగాల సంగతేంటి? కనీసం వారానికి రెండు,మూడురోజులైనా పని చేయగలమా? అని బిల్‌గేట్స్ అన్నారు. అయితే, కొన్ని విషయాల్లో ఎఐ సమస్యలను పరిష్కరిస్తోందని టెక్ దిగ్గజం తెలిపారు. కృత్రిమ మేధతో కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయని, పనులు వేగవంతమవుతున్నాయని పేర్కొన్నారు. ఎఐ మరింత ప్రభావవంతంగా, వేగంగా అందుబాటులోకి వస్తోంది. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఆటోమేషన్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షన్. అయితే, కేవలం తయారీరంగాన్ని మాత్రమే ఆటోమేటిక్ చేయట్లేదు. రోబో చేతులను ఉపయోగించినట్లు కాదు. ఉన్నత స్థాయి మేధోపరంగానూ అనేక పనులు చేస్తోంది. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ డెవలపర్లు చేసే 70శాతం పనులను ఎఐ చేయగలదు. నిపుణులైన ఉద్యోగులు, మంచి జీతభత్యాల గురించి మాట్లాడు కునేటప్పుడు ఎఐ రాక కాస్త గందరగోళానికి గురిచేస్తుంది. కృత్రిమ మేధ వినియోగం పెరిగితే చాలాఉద్యోగాలు గల్లంతే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.